

# లబ్ధిదారులకు జూన్ 2న మంజూరి పత్రాలు

రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులు యూనిట్లు స్థాపించి ఆర్థిక పురోగతి సాధించాలి


కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

15వ పేజీలో..


నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 29, మే 2025 | 16 పేజీలు

# యాదగిరీశుడికే.. ఇంటి దొంగల శఠగోపం

- రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న పోలీసులు
- యాదాద్రిలో బట్టబయలైన భద్రతా డొల్లతనం
- దొంగతనానికి పాల్పడిన ఇంటి దొంగలు
- ప్రసాదాల తయారీ కేంద్ర ఇంచార్జ్‌కి షోకాజ్ నోటీసులు జారీ
- దొంగతనం చేసిన వారిపై ఫిర్యాదు
- కేసు నమోదు చేసిన పోలీసులు
- చోరీ ఘటనపై దుమ్మెత్తి పోస్తున్న భక్తులు



యాదాద్రి దేవస్థానంలో చింతపండు దొంగలు

ప్రభాతవార్త - భువనగిరి : దేవుడికే శఠగోపం పెట్టారు దేవస్థాన ఉద్యోగులు. ప్రసాదాల తయారీ కోసం ఉపయోగించే చింతపండు దొంగిలించి గుట్టు చప్పుడు కాకుండా కారులో వేసుకుని వెళ్తున్న సదరు దేవస్థాన ఉద్యోగులను పోలీసులు రెడ్ హాండెడ్‌గా పట్టుకున్న సంఘటన తెలంగాణ తిరుపతిగా విరాజిల్లుతున్న శ్రీశ్రీశ్రీ యాదాద్రి లక్ష్మీనర్సింహాస్వామి దేవస్థానంలో చోటు చేసుకుంది. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ప్రపంచ ప్రఖ్యాత దేవస్థానంగా రూపుదిద్దుకుంటున్న శ్రీ యాదాద్రి లక్ష్మీనర్సింహాస్వామి దేవస్థానంలో బుధవారం దొంగతనం సంఘటన వెలుగుచూసింది. భక్తులు ముక్కున వేలు వేసుకునేలా కంచే చేను మేసిందన్న చందంగా చోటు చేసుకున్న సంఘటన విస్మయపర్చింది. ప్రసాదాల తయారీలో ఉపయోగించే ముడి సరుకుల్లో ఒకటైన చింతపండును చోరీ చేస్తూ ఉద్యోగులు పోలీసులకు రెడ్ హాండెడ్‌గా పట్టుబడిన వైనం దేవస్థానంలో భద్రతా డొల్లతనం బట్టబయలైనట్లు అయ్యింది.




# నమోదు పెంపు లక్ష్యంగా.. ప్రచారం

- ఉచితంగా అందించనున్న పాఠ్యపుస్తకాలు
- హాస్టల్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు
- మధ్యాహ్న భోజనం అమలు చేయాలంటున్న విద్యార్థులు
- వృత్తి విద్యా కోర్సులకు పెరిగిన ఆదరణ
- జూన్ 2న పున ప్రారంభం కానున్న జూనియర్ కళాశాలలు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

వేసవి సెలవులు అనంతరం ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ జూనియర్ కళాశాలలు జూన్ 1 న పున ప్రారంభం కానున్నాయి. జూన్ 1 ఆదివారం కావడంతో రెండవ తేదీన ప్రారంభించనున్నారు. అదే రోజు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరపనున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో విద్యార్థుల నమోదు పెంపు లక్ష్యంగా లెక్చరర్లు ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈసారి ముందస్తుగానే ప్రచారం చేపట్టారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన



# ప్రాణాలతో.. చెలగాటం

## వేగంతో పరిహాసం

- హుజూర్‌నగర్, నేరేడుచర్ల రోడ్డు.. ప్రమాదాలకు అడ్డా..
- తగ్గని వేగంతో ఆగని ప్రమాదాలు
- రక్తసిక్తం అవుతున్న రహదారులు
- పెరుగుతున్న మరణాలు
- చోద్యం చూస్తున్న అధికారులు
- ఎవరికి వారే యమునా తీరే
- పట్టించుకునే వారేరీ?
- భయం గుప్పెట్లో వాహన చోదకులు
- ప్రమాదాల నివారణకు మార్గమే లేదా?

హుజూర్‌నగర్ (గరిడేపల్లి), ప్రభాతవార్త

నిత్యం రోడ్డు ప్రమాదాలతో హుజూర్నగర్ నేరేడుచర్ల ప్రధాన రోడ్డు రక్తసిక్తంగా మారుతుంది. రోడ్డు బాగా వేశారని సంతోష పడాలో వాహనాల వేగం పెరిగి ప్రమాదాల బారిన పడుతున్నామని బాధపడాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. వేగ నియంత్రణ మార్గాలు లేకపోవడంతో నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి..... రహదారి నిర్మించిన వారు స్పీడ్ బ్రేకర్లు వేయవద్దని నిబంధన ఉందని వారు వదిలేయడంతో వాహనాల వేగానికి అడ్డేలేక పోతుంది...... దీంతో రోజు ఎక్కడో ఒక దగ్గర ద్విచక్ర వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు.... ఇప్పటికే అనేకమంది




# పిల్లల అక్రమ రవాణా ముఠా అరెస్ట్

- 13 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- 28 మంది పిల్లలను అక్రమ రవాణా చేసినట్లు గుర్తింపు
- కేసు వివరాలు వెల్లడించిన ఎస్పీ నరసింహ

15వ పేజీలో..



2లో..

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

## ప్రాణాలతో చెలగాటం

(మొదటి పేజీ తరువాయి..)

జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు పోగొట్టుకోగా ఎంతోమంది వికలాంగులుగా మిగిలారు..... ఇంత జరుగుతున్న ఇటు ఆర్ అండ్ బి శాఖ అధికారులు కానీ, పోలీస్ శాఖ అధికారులు కానీ పట్టించుకోకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది.... ఆయా శాఖల అధికారులు ప్రమాదాలు జరుగుతున్న విషయం స్పష్టంగా తెలిసినప్పటికీ మాకెందుకులే అనే ధోరణి అవలంబించడం ఎంతవరకు న్యాయమని హుజూర్నగర్ నియోజకవర్గ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.... గతంలో స్పీడ్ బ్రేకర్లు వేయటం కారణంగా కొంతమేరకు ప్రమాదాల నివారణకు దోహదపడ్డాయి అనే విషయం తెలిసింది..... కానీ ఇప్పుడు ప్రభుత్వమే స్పీడ్ బ్రేకర్లు వేయవద్దంటూ నిబంధన పెట్టడంతో రహదారులు నిర్మించే కాంట్రాక్టర్లు ఎక్కడ కూడా స్పీడ్ బ్రేకర్లు వేయటం లేదు.... ఒకవేళ ఆయా ప్రాంత ప్రజలు తమ ప్రాణాల రక్షణ కోసం వాహనాల వేగాన్ని నియంత్రణ చేసేందుకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసుకున్నప్పటికీ వాటిని ఆర్ అండ్ బి అధికారులు లేదా సంబంధిత రహదారి కాంట్రాక్టర్ వాటిని తొలగిస్తున్నారు..... ఇదేమిటని ప్రశ్నిస్తే మాకు రహదారి నిర్మించే విషయంలో ఎలాంటి స్పీడ్ బ్రేకర్లకు అవకాశం లేకుండా ప్రభుత్వం నిబంధనలు పెట్టిందని అందుకనే స్పీడ్ బ్రేకర్లను తొలగిస్తున్నామని తేల్చి చెప్పుడడంతో, రహదారిపై వేగంగా వచ్చే వాహనాల నియంత్రణకు మార్గమే లేదా అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. అటు అధికారులు గానీ ఇటు ప్రజా ప్రతినిధులు కానీ ఎవరూ పట్టించుకోకపోతే ఎలా అని ప్రజలు నిలదీస్తున్నారు..... హుజూర్నగర్ నుంచి నేరేడుచర్ల వరకు ఈ రహదారిపై హుజూర్నగర్ నియోజకవర్గం వ్యాపించి ఉంది. ప్రధానంగా గరిడేపల్లి మండలం అధికంగా ఈ రహదారిపై ఉంది. హుజూర్నగర్ మండలం గోపాలపురం, గరిడేపల్లి మండలం రాయిని గూడెం, కీతవారిగూడెం, అప్పన్నపేట, అబ్బిరెడ్డిగూడెం క్రాస్ రోడ్, పొనుగోడు క్రాస్ రోడ్, కల్మలచెరువు క్రాస్ రోడ్, ఎల్బీనగర్ గ్రామ శివారులో, నేరేడుచర్ల మండలంలోని జూనియర్ కాలేజ్ సమీపంలో, జిన్నారెడ్డి గెస్ట్ హౌస్ సమీపంలో, నేరేడుచర్ల పట్టణంలోని ప్రధాన చౌరస్తా సమీపంలో, రామగిరి సమీపంలో చిల్లేపల్లి లోని సోమారం క్రాస్ రోడ్డు వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. వీటితోపాటు మండల కేంద్రాలలో గ్రామాల వద్ద ఏర్పాటుచేసిన యుటర్నులు మరింత ప్రమాదంగా మారాయి. ఈ యుటర్నుల వద్ద ఇటీవల అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. అవగాహన లోపం, వేగంగా వచ్చే వాహనాన్ని సరిగ్గా అంచనా వేయలేకపోవడం లాంటి కారణాలతో ద్విచక్ర వాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇటువంటి యూటర్న్లు దాటుతున్న సమయంలో జరిగిన ప్రమాదాల్లో ఇప్పటికే అనేకమంది అనేకమంది ప్రాణాలు పోగొట్టుకోగా మరికొంతమంది కాళ్లు చేతులు పోగొట్టుకొని బాధితులుగా నిలిచారు. రోడ్డు ప్రమాదం జరగగానే 108 కి ఫోన్ చేయటం అది వచ్చి గాయపడ్డ వారిని ఆసుపత్రికి తరలించడం.... ఈ లోగా సంఘటన విషయం తెలిసి పోలీసులు అక్కడికి చేరుకొని వివరాలు నమోదు చేసుకుని కేసు పెట్టి చేతులు దులుపుకోవడం ఆనవాయితీగా మారింది అనటంలో సందేహం లేదు.... కానీ ప్రమాదాలకు జరుగుతున్న కారణాలపై అధ్యయనం చేసే దిక్కే లేకుండా పోయింది. అసలు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన మార్గాలపై దృష్టి పెట్టాల్సిన పోలీస్ శాఖ, ఆర్ అండ్ బి శాఖల అధికార యంత్రాంగం పట్టి పట్టనట్టు వ్యవహరిస్తుందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రెండు నెలల క్రితం ఈ రహదారిపై జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని రవాణా శాఖ అధికారులు, స్థానిక పోలీస్ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులతో కలిసి ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించారు. ప్రమాదాలు జరిగే స్థలాల వద్ద సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, వేగ నిర్ధారణ చేసే బోర్డులు పెట్టాలని, వాహనాల వేగ నియంత్రణకు, ప్రమాదాలను అరికట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. కానీ ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదు. ప్రభుత్వం ఆదేశాల ప్రకారం తూతూ మంత్రంగా సంబంధిత అధికార యంత్రాంగం ఈ రహదారిపై పర్యటించి ప్రమాదాలు జరుగుతున్న స్థలాలను గుర్తించి నివారణ చర్యలు మాత్రం చేపట్టకుండానే గాలికి వదిలేశారు. దీంతో ఈ రహదారిపై ప్రతినిత్యం ఎక్కడో ఒక దగ్గర ఏదో ఒక ప్రమాదం చోటు చేసుకుంటుంది. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు సమన్వయంతో రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు, వాహనాల వేగాలను నియంత్రించేందుకు అవసరమైన చర్యలను యుద్ధ ప్రాతిపదికన తీసుకోవాలని హుజూర్నగర్ నియోజకవర్గంలోని ఈ రహదారిని అనుకుని ఉన్న మండలాల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు. అధికారుల తీరు ఎలా ఉన్నప్పటికీ కనీసం రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ ప్రమాదాల విషయమై ప్రత్యేక దృష్టి పెట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మండల కేంద్రాల్లోని చౌరస్తాల వద్ద యూటర్న్ ఉన్న ప్రతి చోట రహదారికి ఇరువైపులా కనీసం బారికేడ్లను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రమాదాలను నివారించడంలో, వాహనాల వేగాన్ని నియంత్రించడంలో అధికార యంత్రాంగం ఇప్పటికైనా స్పందించి ఎలాంటి నిర్ణయాలు తీసుకొని ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలుస్తుందో వేచి చూడాల్సిందే.....!

## యాదగిరీశుడికే ఇంటి దొంగల శఠగోపం

(మొదటి పేజీ తరువాయి..)

ఈ సంఘటన అధికారుల పర్యవేక్షణ లోపాన్ని కొట్టొచ్చినట్లు ఎత్తిచూపుతుంది. ప్రసాదాల విక్రయ శాలలో పనిచేస్తున్నటువంటి ఔట్ సోర్సింగ్ సిబ్బంది మధు, గణేష్ అనే ఇద్దరు పది బస్తాల చింతపండును కారులో వేసుకుని తరలిస్తుండగా ఎస్పిఎం సిబ్బంది కంట పడ్డారు. ఈ సమాచారాన్ని స్థానిక పోలీసులకు సమాచారం అందించగా హుటా హుటీగా సంఘటన స్థలికి చేరుకుని దొంగతనానికి పాల్పడిన వ్యక్తులను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా కారులో తరలిస్తున్న చింతపండు బస్తాల గుట్టు విప్పారు. ఏపి9ఎడబ్ల్యు 3254 నెంబర్ గల కారు నుంచి ఆరు బస్తాలు, కన్వేర్ బెల్టుపై 3 బస్తాలు స్వాదీనం చేసుకోవడం జరిగిందని, ఈ సంఘటనకు బాధ్యులైన ఔట్ సోర్సింగ్ సిబ్బంది సిహెచ్.గణేష్, పులిహోర మిషన్ ఆపరేటర్ పి.మధు, క్లీనింగ్ స్టాఫ్‌వారులుగా గుర్తించి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని, ఈ సంఘటనపై ప్రసాదాయాల తయారీ గుమ్మస్తాల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కన్పించిందని షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు ఉప కార్యనిర్వాహణ అధికారి ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

**అందరి చూపు ఆ అధికారిపైనే..**

యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో నాలుగు విభాగాలను పర్యవేక్షించే ఒక అధికారి అంతా తానై సిబ్బందిని ఇష్టానుసారంగా తన దందాకు వాడుకుంటున్నట్లు గుసగుసలు గుప్పుమంటున్నాయి. ఈ దొంగతనం సంఘటనలో అతడి పాత్రపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని స్వామి వారి భక్తులు డిమాండ్ చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనే ప్రసిద్ది గాంచిన యాదగిరిగుట్ట లక్ష్మీనర్సింహస్వామి దేవాలయ సన్నిదిలోనే దేవస్థాన ఉద్యోగులే దొంగతనానికి పాల్పడిన సంఘటన యాదాద్రి జిల్లాలో కలకలం సృష్టిస్తుంది.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.బుధవారం అర్వపల్లి మండల కేంద్రంలో గల మన గ్రోమోర్ సెంటర్ , సూర్యాపేట మార్కెట్ లో ఉన్న ఎరువుల దుకాణాలను ఆకస్మిక జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కల్తీ విత్తనాలు అరికట్టి నాణ్యమైన ఎరువులు, విత్తనాలు రైతులకు అందించాలని వ్యవసాయ అధికారులకి సూచించారు.,రైతులకు ఖరీఫ్ సీజన్ కి సరిపడే కాంప్లెక్స్ ఎరువులు, యూరియా, యన్ పి కె లాంటి ఎరువులు,విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.రైతులు ఏ రకం పత్తి విత్తనాలపై ఆసక్తి చూపిస్తున్నారు అనే విషయాన్ని ఆరా తీశారు.సూర్యాపేట పట్టణం మార్కెట్ లో ఉన్న ఎరువుల దుకాణాలను పరిశీలించి మాట్లాడుతూ గుర్తింపు పొందిన డీలర్లు ఈపాస్ మిషన్ ద్వారానే ఎరువులు విక్రయించాలని తెలిపారు.కల్తీ విత్తనాలు అరికట్టేందుకు జిల్లాలో వ్యవసాయ, రెవిన్యూ, పోలీస్ అధికారులతో టాస్క్ పోర్స్ ఏర్పాటు చేయటం జరిగిందని వారు జిల్లా అంతట ఆకస్మిక తనిఖీలు చేసి నకిలీ విత్తనాలు అమ్మేవారిని గుర్తించటం జరుగుతుందని అన్నారు. రైతులకి సక్రమంగా ఎరువులు,విత్తనాలు పంపిణీ చేసేలా సూచనలు చేయడం జరిగిందని గుర్తింపు పొందిన డీలర్లు ప్రభుత్వం నిర్ణయించిన కమిషన్ తీసుకొని రైతులకు నాణ్యమైన ఎరువులు విత్తనాలు విక్రయించాలని సూచించారు.రైతులు ఎక్కడపడితే అక్కడ కాకుండా గుర్తింపు పొందిన డీలర్ల నుండే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, ఆర్డీవో వేణుమాధవ్,ఎంపిడిఓ మండల వ్యవసాయ అధికారులు గణేష్,కృష్ణ సందీప్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నమోదు పెంపు లక్ష్యంగా ప్రచారం

(మొదటి పేజీ తరువాయి..)



విద్యార్థుల గృహాలకు వెళ్లి తల్లిదండ్రులను కలిసి తమ పిల్లలను ప్రభుత్వ కాలేజీల్లో చేర్పించాలని కోరుతున్నారు. గత నెల రోజులుగా ఈ తతంగం జరుగుతోంది. ఒకవైపు ప్రభుత్వ, మరోవైపు ప్రైవేటు కళాశాలల లెక్చరర్లు, యాజమాన్యాలు ప్రచారం చేస్తున్నాయి. వారి ప్రచారం ఎన్నికల ప్రచారాన్ని తలపిస్తుంది. ప్రభుత్వ కళాశాలల లెక్చరర్లు వినూత్న ప్రచారానికి శ్రీకారం చుట్టి ప్రవేశాలను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నారు. సూర్యాపేట జిల్లాలో ఏడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 32 జూనియర్ కాలేజీలు ఉన్నాయి. అంతట ప్రచారపర్వం కొనసాగుతుంది. కాలేజీల్లో పుస్తకాలను ఉచితంగా అందజేస్తున్నారు. క్వాలిఫైడ్ లెక్చరర్లతో నాణ్యమైన విద్యాబోధన చేపిస్తున్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. కాలేజీల లో విద్యార్థులు ఆడుకునేందుకు ఆట స్థలాలు ఉన్నాయి. క్రీడా సామాగ్రిని అందుబాటులో ఉంచారు. ఎంసెట్ కోచింగ్ కూడా ఇస్తున్నారు. ప్రతి సంవత్సరం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. మెరుగైన ఫలితాల సాధన పై దృష్టి సారించారు. ఫీజులు అంతగా ఉండవు. కాలేజీల్లో కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులకు లెక్చరర్లు వివరిస్తూ ప్రచారం చేస్తున్నారు. కరపత్రాలను ముద్రించి అందులో కళాశాలలకు సంబంధించిన సమాచారము, సాధించిన ఫలితాలు, అమలు చేస్తున్న కోర్సులు, ఉపాధి కల్పించనున్న వృత్తి విద్యా కోర్సులు తదితర వివరాలను విద్యార్థులకు వివరిస్తూ ప్రచార పర్వం కొనసాగిస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో ఏడు ప్రభుత్వ జూనియర్ కాలేజీలు 40 ప్రైవేటు జూనియర్ కాలేజీలు 25 జూనియర్ కాలేజీలు మొత్తం 72 జూనియర్ కాలేజీ లు ఉన్నాయి. ఆయా కాలేజీల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నారు. అదేవిధంగా వసతి గృహాల సౌకర్యాన్ని కూడా కల్పిస్తామని ప్రచారం చేస్తున్నారు. కోదాడ, సూర్యాపేట, హుజూర్నగర్ కాలేజీల్లో వసతి గృహాలు విద్యార్థులకు కల్పిస్తామని ఈ నేపథ్యంలో ప్రభుత్వ కాలేజీల్లో చేరాలని కోరుతున్నారు. కాలేజీల్లో రెగ్యులర్ కోర్సులైన ఎంపీసీ, బైపిసి , సిఇసి, హెచ్ ఇ సి, తదితర కోర్సులతోపాటు వృత్తి విద్యా కోర్సులైన క్రాప్ ప్రొడక్షన్, ఎలక్ట్రికల్, ఓ.ఎ, డైరీ, ఎం ఎల్ టి తదితర కోర్సులను నిర్వహిస్తూ నాణ్యమైన విద్యను అందిస్తున్నారు. వృత్తి విద్యా కోర్సులకు డిమాండ్ పెరుగుతుంది. ఉపాధి అవకాశాలు కల్పిస్తుండడంతో వాటిల్లో చేరుతున్నారు. రెగ్యులర్ కోర్సుల పట్ల విద్యార్థులు అంతగా ఆసక్తి చూపటం లేదు. వృత్తి విద్య కోర్సుల ప్రయోజనాన్ని వివరిస్తున్నారు. ఇప్పటికే ఎంతోమంది వృత్తి విద్య కోర్సులను పూర్తి చేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలను పొందారు. దీంతో సదరు కోర్సుల్లో చేరేందుకు విద్యార్థులు ముందుకొస్తున్నారు. అన్ని కాలేజీల్లో హాస్టల్ సౌకర్యము కల్పిస్తే విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది. మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా అమలు చేయాలంటున్నారు. ప్రభుత్వము వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెట్టి ప్రభుత్వ కాలేజీలను బలోపేతం చేసేందుకు తీసుకుంటున్న చర్యలు ఆచరణలో కార్యరూపము దాల్చాల్సి ఉంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కాలేజీల్లో విద్యార్థులు చేరేందుకు అంతగా ఆసక్తి చూపటం లేదు. పట్టణ ప్రాంతాల్లో ఉన్న కాలేజీల్లో మాత్రం సంఖ్య పెరుగుతుంది. కళాశాలలు వేసవి సెలవులు అనంతరము పున ప్రారంభం కాగానే మరోసారి ప్రచార పర్వానికి శ్రీకారం చుట్టేందుకు లెక్చరర్లు సిద్ధమవుతున్నారు. ఒకవైపు ప్రైవేటు మరోవైపు ప్రభుత్వ లెక్చరర్లు ప్రచారానికి వెళ్తున్నారు. ఇంటర్ బోర్డు అధికారులు కూడా ఈ మేరకు ఆదేశాలు జారీ చేయడంతో లెక్చరర్లు అమలు పరచక తప్పడం లేదు.

## ట్రాక్టర్ తో పాటు బావిలో పడి వ్యక్తి మృతి

*ఆత్మకూరు ఎస్.. నూతనకల్ 28 ప్రభాతవార్త.*

..మండల పరిధిలో రామన్నగూడెం శివారు గౌస్ తండా సమీపంలో బొగ్గు బట్టి మొద్దుల లోడు కోసం వెళ్లిన ట్రాక్టర్ రివర్స్ తీసే క్రమంలో ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో ట్రాక్టర్ తో పాటు వ్యక్తి పడి మృతి చెందిన సంఘటన బుధవారం జరిగింది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం బోరింగ్ తండా చెందిన గుగులోతు రమేష్ 38. నూతనకల్ మండలం గుండ్ల సింగ్నార గ్రామానికి చెందిన బొగ్గు పట్టి వ్యాపారి బండారు శ్రీను వద్ద గత కొంత కాలంగా ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేస్తున్నాడు. బొగ్గు కోసం ట్రాక్టర్లు లో ముద్దులు వేసేందుకు కూలీలు సిద్ధం కాగా ట్రాక్టర్లు రివర్స్ లో పెట్టేందుకుగాను వెనుకకు తీయగా సమీపంలో ఉన్న బొర్రోజు మల్లయ్య వ్యవసాయ బావిలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ తో పాటు రమేష్ బావిలో పడ్డారు. నీటి తో లోతుగా భావి ఉండడం కారణంగా ట్రాక్టరు పూర్తిగా మునిగిపోయింది. రమేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. క్రేన్ ఫైర్ సిబ్బంది సహకారంతో ట్రాక్టర్ను రమేష్ మృతదేహాన్ని బయటకి తీశారు. అనంతరం శవాన్ని సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టంకు తరలించారు. మృతుడు రమేష్ భార్య మాధవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ పళ్ళ జానకి రాములు తెలిపారు. మృతుడు రమేష్‌కు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.

## కుటుంబ సమస్యలు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య

*రాజాపేట మే 28 ప్రభాతవార్త*

ర్తాజాపేట గ్రామానికి చెందిన వ్యక్తి ఎక్కలదేవి వెంకటేష్ (44) కుటుంబ సమస్యలు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై అనిల్ కుమార్ చెప్పారు. మృతుని అన్న నరేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వివరించారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో వెంకటేష్ కుటుంబ ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపం చెంది మంగళవారం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. మృతుడి అన్న నరేందర్ ఫిర్యాదు మేరకు పోలీస్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టినారు.

## రోడ్డు ప్రమాదంలో విద్యుత్ ఉద్యోగి మృతి

*ప్రభాతవార్త పాలకవీడు మే 28:*



రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ విద్యుత్ శాఖ ఉద్యోగి మృతి చెందిన ఘటన పాలకవీడు మండలంలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం జానపాడు కు చెందిన షేక్ సైదులు (జాన్ సైదా )(42) మంగళవారం తన ద్వి చక్ర వాహనం పై ప్రయాణిస్తుండగా బెట్టేగూడెం సమీపంలో గేదెలు అడ్డుగా వచ్చి ఢీకొట్టింది . దీంతో సైదులు తలకు తీవ్రగాయాలు అయ్యాయి. అంబులెన్స్ లో మిరియాలగూడ ఏరియా అసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు . సైదా ఆరోగ్య పరిస్తితి విషమంగా ఉండటముతో హైదరాబాదు లోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చేర్చారు . అక్కడ చికిత్స పొందుతూ బుదవారం ఉదయం సైదులు మృతి చెందాడు . జానపాడు సబ్ స్టేషన్ లో ఆర్టిజన్ గా సుమారు 25 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్నాడు .

## శ్రీగణపతిస్వామివారికి ఘనంగా అర్చనలు, హోమములు

*మేళ్లచెరువు మే 28 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఅరకల గణపతి ఆలయంలో, సువర్ణ కాలనీలో వేంచేసియున్న శ్రీవిఘ్నేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీవిజయ గణపతి దేవాల యంలో బుధవారం సందర్భంగా అర్చనలు, అభిషేకములు, హోమములు, పారాయణములు, మంగళ హారతులు, దైవ నామస్మరణ భజనలు, కీర్తనలు, గుడి సే వలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, స్వర్ణ యాజి వెం కట నారాయణ, వామదేవ శివాచార్య, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొ న్నారు.

## పురవీధుల పరిశుభ్రత పట్ల శ్రద్ధ చూపాలి

*మేళ్లచెరువు మే 28 ప్రభాతవార్త*

మండలంలోని వెల్లటూరు గ్రామంలో బుధవారం పురవీధుల పరిశుభ్రతను, శానిటేషన్ పనులను, నర్సరీలను, గతంలో నాటిన వనమహోత్సవం , హరితహారం మొ క్కలను, పల్లె ప్రకృతి వనములను ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ పురవీధుల పరిశుభ్రత పట్ల శ్రద్ధ చూపాలని, గ్రామ పరిశుభ్రత వల్ల, మురికి కాలువల పరిశుభ్రత వల్ల దోమలను పూర్తి స్థాయిలో నివారించవచ్చని, దోమల నివారణ వల్ల ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. నర్సరీలను, మొక్కలను శ్రద్ధగా పెంచాలని కోరారు. ఈ కార్యక్రమాలలో గ్రామ పంచాయితీ కార్యదర్శి కట్టా ఉపేందర్, గ్రామ పంచాయితీ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## రాయితీని సద్విని చేసుకోవాలి

*అనంతగిరి మే 28 ప్రభాత వార్త :*



రైతులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయుతిలను సద్విని యోగం చేసుకొవాలని పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ తెలంగాణా డివిజన్ మేనేజర్ బి యాదగిరి అన్నారు. బుధవారం మండలం లోని లక్కారం గ్రామం లో సాగు అవుతున్న ఆయిల్ పామ్ తోటలను అయన సందర్శించారు . ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేసి అధిక ఆదాయం పొందాలని జిల్లా లో సుమారు ఐదు వేయుల ఎకరాల విస్తీర్ణం లో ఆయిల్ పామ్ తోటలు సాగు అవుతున్నాయని చెప్పారు. ఈ ప్రాంతంలోని ఆయిల్ పామ్ పంటకు కూలీ ఖర్చులు తక్కువ, కోతుల, దొంగల బెడదలేద ఉండదని అన్నారు. ఆయిల్ ఫామ్ పంటను ప్రభుత్వం నిర్ణయుంచిన ధరకు ప్రభుత్వం నియమించిన కంపెనీ వారే విక్రయస్తారని దళారుల ప్రమేయం ఉండదు అన్నారు. ఈ కార్యక్రమంలో పతంజలి ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ వెంకట్,, పతంజలి క్షేత్ర సహాయకులు ఎం నరేష్, రైతులు బొల్లు రామకృష్ణ, జి రోహిణి, నజర్ తదితరులు పాలుగోన్నారు

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

*కోదాడ, మే 28, ప్రభాతవార్త:*



తెలుగుజాతికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని పలువురు కాకతీయ సేవాసమితి సభ్యులు అన్నారు. బుధవారం ఎన్టీఆర్ 102 వ జయంతి సందర్భంగా పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి సేవా సమితి సభ్యులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి పేదలకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ తన పాలనలో ప్రజలకు సరికొత్త సంక్షేమ పథకాలు అమలు చేసి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని చాటి చెప్పిన మహనీయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాకతీయ సేవా సమితి అధ్యక్షులు పెదనాటి వెంకటేశ్వర్లు, సెక్రటరీ వేమూరి సురేష్, ముత్తవరపు పాండురంగారావు, రావెళ్ల సీతారామయ్య, డాక్టర్ జాస్తి సుబ్బారావు, రామారావు, గంట సత్యనారాయణ, మాధవరావు, జనపనేని కృష్ణారావు, కాకర్ల వెంకటేశ్వరరావు, ముంద్ర రవికుమార్, మేకల వెంకట్రావు, కర్రీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో మజ్జిగ పంపిణీ

*అనంతగిరి మే 28 ప్రభాత వార్త:*



అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జాతీయ విభాగం ఆద్వర్యంలో నాలుగు రాష్ట్రాల్లో మజ్జిగ పంపిణీ చేయాలనే పిలుపుమేరకు మండల కేంద్రంలోని హనుమంతుడు కొండపై వెలసిన శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులకు ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు ప్రసాద వితరణ తో పాటు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఐతనబోయిన వెంకటేశ్వర్లు, కక్కిరేణి ప్రభాకర్, గాదం శ్రీను, రవీందర్, ఎరసాని రవి, గరిడేపల్లి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు గీత కార్మికుడు మృతి

*మద్దిరాల: మే 28: ప్రభాత వార్త:*



ప్రమాదవశత్తు తాటి చెట్టు పై నుండి పడి గీతకార్మికుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పొలుమల్ల గ్రామంలో చోటుచేసుకుంది కుటుంబ సభ్యులు గ్రామస్తులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పోలుమల్ల గ్రామస్తుడు అయిన తునికి వెంకన్న 55 సం,,లు, బుధవారం ఉదయం గ్రామ శివారుణ గల ఎలిపెద్ది వెకటరెడ్డి భూమిలో గల తాటి చెట్టు ఎక్కి తాటి కళ్ళు గీస్తుండగా ప్రమాద వశాత్తు మోకు జారీ తాటి చెట్టు మీది నుండి కింద పడగ కుడి కాలు, నడుములకు పక్కటెముకలకు బలమైన గాయాలు అయ్యి అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. మృతునికి ✓ కుమారుడు ఒక కూతురు సంతానం కలరు మృతిని బార్య తునికి లక్ష్మమ్మ ఫిర్యాది మేరకు కేసు నమోదు చేసి, పోస్టుమార్టం పూర్తిచేసి మృతదేహంను అతని బంధువులకు అప్పగించనైనది ఎస్ ఐ వీరన్న తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## విజయీభవ ప్రతిభాఅవార్డ్స్ అభినందనీయం



*కోదాడ మే 28, ప్రభాతవార్త:*

విజయీభవ ట్రస్ట్ ప్రతిభగల విద్యార్థులకు ప్రతిభా అవార్డ్స్ ను ఇవ్వడం అభినందనీయమని సినీ హీరో సుమన్ పేర్కొన్నారు. కోదాడ నియోజక వర్గస్థాయి, మేళ్లచెర్వు, చింతలపాలెం మండలాల లోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి పరీక్షల్లో స్కూల్ టాప్పర్స్ 180 మంది విద్యార్థులకి బుధవారం స్థానిక గుడి గుండ్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే బడుగు బలహీన వర్గాల పేద పిల్లలకు విజయీభవ ప్రతిభా అవార్డ్స్ అందించుటం అభినందనీయమన్నారు. విద్యార్థులుఅన్నీ రంగాల్లో రాణించాలని, రైతులను, సైనికులను ఆదర్శంగా తీసుకొని దేశాసేవకి పునరంకితం కావాలని స్ఫూర్తినిచ్చారు. విద్య ద్వారా గొప్ప స్థాయికి చేరడానికి అవకాశాలుంటాయన్నారు. ఈ కార్యక్రమం లో విజయీభవ వ్యవస్థాపకులు చారుగుండ్ల రాజశేఖర్ ,అధ్యక్షురాలు చారుగుండ్ల ప్రవీణ ,ప్రధాన కార్యదర్శి వంగవేటి లోకేష్ ,కోశాధికారి ఇరుకుళ్ళ చెన్నకేశవరావు ,ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావు, కిట్స్ మహిళా కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ, మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్యభాబు ,విజయీభవ సభ్యులు రామ్మూర్తి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



*కోదాడ, మే 28, ప్రభాతవార్త:*

విత్తన విక్రయదారులు రైతులకు నకిలీ విత్తనాలను విక్రయిస్తే సదరు డీలర్ల పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డిఓ సూర్యనారాయణ హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం స్థానిక వ్యవసాయ అధికారులతో కలిసి పట్టణంలోని ఎరువులు విత్తనాల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాలలోని విత్తనాలను, స్టాక్ రిజిస్టర్ లను, బిల్లులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని నకిలీ, కల్తీ విత్తనాలను విక్రయించి రైతులను నష్టాలకు గురి చేయవద్దని సూచించారు. నకిలీ విత్తనాలను, కల్తీ విత్తనాలను విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వాజిద్, వ్యవసాయ అధికారిని రజిని, సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ముగ్గురికి జైలు

*సూర్యాపేట టౌన్, మే 28, ప్రభాతవార్త:*



మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం హెచ్చరించారు. ఎస్సై మాట్లాడుతూ పట్టణంలోని పలు ప్రాంతాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ ..తొమ్మిది మంది (09) పట్టుబడినట్లు ఎస్సై సాయిరాం తెలిపారు. పట్టుబడిన వారిని ఈరోజు బుధవారం కోర్టులో హాజరు పరచగా సూర్యాపేట ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి బి.వి.రమణ ఒక్కరికి మూడు రోజులు, మరో ఇద్దరికి ఒక్క రోజు జైలు శిక్ష , ఒక్కొక్కరికి రూ.2,000/ జరిమానా, మద్యం సేవించి వాహనాలు నడిపిన మిగతా ఆరు (06) ఆరు గురిగి కలిపి రూ.6,000/ జరిమానా.. విధిస్తూ జడ్జి తీర్పు చెప్పినట్లు ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడే వారికి చలానాలు విధించడంతో పాటు కోర్టులో హాజరుపరుస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## నూరు శాతం ఫలితాలు సాధించినందుకు అవార్డు



కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, శాసనసభ స్పీకర్ గడ్డం శివప్రసాద్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి అలుగు వర్షిని, పలువురు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, గురుకుల సొసైటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

*నడిగూడెం, మే 28, ప్రభాతవార్త:*
202425 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో, ఇంటర్మీడియట్లో వార్షిక పరీక్షల్లో నూరు శాతం ఫలితాలు సాధించినందుకు గాను నడిగూడెం సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి బుధవారము హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అవార్డును స్వీకరించారు. గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో పలువురు రాష్ట్ర మంత్రులు, గురుకుల విద్యాలయాల సంస్థ అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలలు 238 ఉండగా అందులో 14 పాఠశాలలను ఎంపిక చేశారు. అందులో నడిగూడెం గురుకుల పాఠశాల కూడా ఎంపిక కావడం విశేషం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవార్డును అందజేసి గురుకుల సొసైటీ కార్యదర్శి, ప్రిన్సిపాల్ ను అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే విధమైన ఫలితాలు వచ్చేలా కృషి చేయాలని ముఖ్యమంత్రి ఆకాంక్షి ంచారు. గురుకుల విద్యాలయాల అభివృద్ధికి కృషి చేయాలని నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. ఈ




## 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలు నిర్వహించకుంటే ఆమరణ నిరాహారదీక్ష

*మునగాల మే 28 ప్రభాతవా ర్త*
రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోబీసీలకు 42!! రిజర్వేషన్లపై జీవో జారీచేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కాదని రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ సారథ్యంలోని రేవంత్ ప్రభుత్వం ఈ అంశాన్ని కేంద్రపై నెట్టేసి తప్పించుకుంటే 1000 మంది బీసీ నేతలతో కలిసి ఆమరణ నిరాహారదీక్షకు పూనుకుంటాం అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పొనుగోటి రంగా హెచ్చరించారు. బుధవారం మండల



కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి న్యాయ నిపుణులు బీసీ సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి రిజర్వేషన్ల అమలు ప్రక్రియ పై ముందు కెళ్లాలని కోరారు. పార్టీల పరంగా 42!! రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటిస్తున్నారని అలాకాకుండా చట్టపరంగా బీసీల వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. చలో ఢిల్లీ నిర్వహించి ఈ అంశాన్ని రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్తా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ నాయకులు మొగిలిచర్ల. సత్యనారాయణ, రావులపెంట. రాజబాబు, మేకపోతుల .వెంకటేశ్వర్లు, పింగిలి .వెంకన్న, గండు. నారాయణ, రావులపెంట. పరుశురాములు, తుమ్మల. ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



*నడిగూడెం, మే 28, ప్రభాతవార్త:*
స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 200708 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు బుధవారము పూర్వ విద్యార్థుల సమ్మేళనము నిర్వహించారు. అందరూ కలుసుకొని గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వివిధ ప్రాంతాలలో ఉంటున్న వారంతా పాఠశాలకు చేరుకుని సమ్మేళనం నిర్వహించి చదువు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయుల సహకారం ప్రోత్సాహము చక్కటి విద్యా బోధనతోనే ఉన్నత స్థాయికి చేరుకున్నామని పూర్వ విద్యార్థులు అన్నారు. ఉన్నత స్థాయికి చేరుకున్న శిష్యులను చూసి ఉపాధ్యాయులు గర్వపడ్డారు. తమ పిల్లలు కూడా ఉన్నత స్థాయికి ఎదగాలని గురువులు ఆకాంక్షి ంచారు. వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు అరుణ, రమణమ్మ, చాంప్ల, నెహ్రు, కరుణాకర్ రెడ్డి, నూర్జహాన్, రాంబాబు, ఎస్ఎన్ మూర్తి, సుధాకర్, కోటయ్య, ఇంతియాజ్, ఎలక్ట్రీషియన్ శ్రీనివాసరావు లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు భవాని, శ్రావణి, లావణ్య, రేణుక, నాగమ్మ, ఎల్లమ్మ, ఝాన్సీ, స్వాతి తదితరులు పాల్గొన్నారు

## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

*చిలుకూరు మే 28 ప్రభాతవార్త*



చి లు కూ రు మండలంలోని రామాపురం గ్రామం తో పాటు వివిధ గ్రామాల వారికి ప్రభుత్వం నుండి మంజూరైన సీఎం రిలీఫ్ పండు కల్యాణ లక్షి ్మ చెక్కులను కోదాడ శాసనసభ్యులు నల్లమల ఉత్తం పద్మారెడ్డి చేతుల మీదుగా బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గీతా వెంకటేశ్వర్లు మండల ప్రధాన కార్యదర్శి హనుమంతరావు కాంగ్రెస్ నాయకులు గన్న అశోక్ వేముల వెంకటేశు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మే వ్యక్తులపై పీడీ యాక్ట్ నమోదు చేస్తాం



*మునగాల మే 28 ప్రభాతవార్త*
ప్రస్తుత విత్తనాలు కొనుగోలు సమయంలో రైతులకు నకిలీ విత్తనాలు అమ్మకం చేసినట్లయితే వారిపై పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేస్తామని మునగాల సీఐ రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పలు విత్తన దుకాణాలలోని విత్తనాలను స్థానిక ఎస్ఐ ప్రవీణ్ కుమార్ మండల వ్యవసాయ అధికారి రాజు తో కలిసి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్థానిక విత్తన దుకాణాల్లోని వరి విత్తనాలను పలు కంపెనీలకు సంబంధించిన విత్తనాల ప్యాకెట్లను, స్టాక్ రిజిస్టర్ లను, దుకాణాల అనుమతి ధ్రువపత్రాలను పరిశీలించినట్లు తెలిపారు. మండలంలో ఎరువులు విత్తనాలు ఎక్కడైనా నకిలీ విత్తనాలు అమ్మినట్లుగా ఎవరైనా గుర్తించినట్లయితే తమ దృష్టికి తీసుకుని రావాలని అట్టి వారిపైపీడీ యాక్ట్ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విత్తన దుకాణాల డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విగ్రహ ప్రతిష్ట

*నడిగూడెం, మే 28, ప్రభాతవార్త:*
నడిగూడెం మండలం వల్లాపురం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం విగ్రహ ప్రతిష్ట వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గౌడ జెట్టి పూజారి అశోక్ ఆధ్వర్యంలో అర్చక బృందం వేద మంత్రాల మధ్య శాస్త్రోక్తంగా శ్రీ సురమాంబ సహిత కంఠమహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ వేడుకలను తిలకించేందుకు భక్తులు భారీగా తరలి రావడంతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.

## తిమ్మారెడ్డి గూడెం శివాలయ ప్రధాన ద్వారం ప్రతిష్టాపన

*మునగాల మే 28 ప్రభాతవార్త*



మ్తండల పరిధిలోని తిమ్మారెడ్డి గూడెం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయం నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఆలయ ప్రధాన ద్వారం దర్వాజా ప్రతిష్టాపన పూజ కార్యక్రమాలు నిర్వహించారు, ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపనలు చేయనున్నట్లు తెలిపారు. గ్రామంలో సమిష్టిగా నిర్ణయంతో ఆలయ నిర్మాణ పనులు చేపట్టినట్లు చెప్పారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ఆలయ ప్రధాన ద్వారం దర్వాజాకు పసుపు కుంకుమలతో కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు ఆలయ కమిటీ సభ్యులు తిమ్మారెడ్డి. గోవిందరెడ్డి, రామకృష్ణారెడ్డి , గోపిరెడ్డి. లచ్చిరెడ్డి, రామచంద్ర రావు, కనికి రెడ్డి, శంబిరెడ్డి, సత్యం, వెంకటేశ్వర్లు, నాగిరెడ్డి పాల్గొన్నారు.

## ర్యాంకర్ కు ఘన సన్మానం

*నడిగూడెం, మే 28, ప్రభాతవార్త:*



మండలంలోని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో పాఠశాల స్థాయిలో 2 వ ర్యాంక్ సాధించిన ప్రసన్న లక్షి ్మ కి, మండవ పూజిత లు విజయీభవ, ట్రస్ట్ ఆధ్వర్యంలో సినీ హీరో సుమన్ చేతులు మీదుగా బుధవారం అవార్డు, ప్రశంసా పత్రం, అందుకున్నారు. సన్మానం చేసి

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి

*నడిగూడెం, మే 28, ప్రభాతవార్త:*



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102 జయంతి ని బుధవారం మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు గుండు నాగేశ్వరరావు జెండా ఆవిష్కరించి ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎస్ కె జహీర్, నాయకులు అచ్చయ్య, ఖాసిం, వెంకయ్య, పిచ్చయ్య, దుర్గారావు, సాంబశివ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు



*చిలుకూరు మే 28 ప్రభాతవార్త*
త్తెలుగు ఆత్మగౌరవం విశ్వవిఖ్యాత నట సర్వ భౌమ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలు బుధవారం చిలుకూరు రామాపురం మాలలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించి ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొల్లు నరసయ్య సాతులూరి గురవయ్య కొల్లు సత్యనారాయణ టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు గుండు వీరబాబు మరీదు శ్రీను షేకు మస్తాన్ తలారి పుల్లారావు పొందూరి నాగరాజు సిద్దెల శ్రీనివాసరావు కొల్లు నరసింహారావు అలసగాని శ్రీనివాసరావు కొండ నాగేశ్వరరావు రాంబాబు ఉన్నారు.

## ముదిరాజులకు అన్ని రంగాల్లో అన్యాయం

*బీబీనగర్, మే 28 (ప్రభాతవార్త)*

:ముదిరాజులకు ఆర్థిక ఉద్యోగ రాజకీయపరంగా అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతుందని ముదిరాజ్ నాయకురాలు కోట్ల పుష్పలత ముదిరాజ్ అన్నారు. ముదిరాజ్ జాతి, ముదిరాజ్ యువత భవిష్యత్ కోసం యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆలయం నుండి అమరవీరుల స్తూపం వరకు చేపట్టిన పాదయాత్ర బుధవారం బీబీనగర్ కొండమడుగు వద్ద గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. అనంతరం గ్రామంలోని పెద్దమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయపరంగా ముదిరాజులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, రాజకీయ పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు కావస్తున్న రాజకీయపరంగా ముదిరాజులకు రాజకీయపరంగా రిజర్వేషన్ కల్పించకపోవడం బాధాకరమని అన్నారు. కేవలం ముదిరాజులను ఓట్ల కోసమే వాడుకొని సీట్లు మాత్రమే ఇవ్వడం లేదని అన్నారు. 42 శాతం



రిజర్వేషన్లలో ముదిరాజులకు ఎంత శాతం కేటాయించినారు తెలపాలని డిమాండ్ చేశారు. ముదిరాజులు హక్కులను సాధించాలంటే ముఖ్యంగా యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు భాష బోయిన పెంటయ్య ముదిరాజ్, పొన్న మహేష్ ముదిరాజ్, అరిగె వెంకటేష్, కనకబోయిన రాజ మల్లేష్, అరుముల్ల జహంగీర్, పెంటబోయిన ఎట్టయ్య, భువనగిరి బాలయ్య, భువనగిరి బాల నరసింహ్మ, పెంటబోయిన పెంటయ్య, కనకబోయిన శ్రీరాములు, పెంటబోయిన రాము, ఆరుముళ్ళ భాస్కర్, ఆంజనేయులు, గోవిందపురం మల్లేష్, పెంటపోయిన బాలయ్య, గుండ్ల యాదగిరి, భువనగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

*భువనగిరి, మే 28 (ప్రభాతవార్త)జూన్ 2*

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బంది ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అధికారులను ఆదేశించారు. బుధవారం రోజు కలెక్టర్ ఛాంబర్ లో అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష జరిపారు. జూన్ 2న జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జరిగే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం, కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, ఓవర్సీస్ స్కాలర్షిప్ స్కీం, మహాలక్ష్మీ పథకం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల జారీ, వ్యవసాయం, వైద్యారోగ్యం తదితర శాఖ ల నివేదిక వివరాలు తెలపాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, డీఆర్డీఓ నాగిరెడ్డి, , కలెక్టరేట్ ఏ.ఓ జగన్మోహన్ ప్రసాద్, వివిధశాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు

## కల్తీ ఎరువులను విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

*భువనగిరి, మే 28 (ప్రభాతవార్త):*

జిల్లాలో కల్తీ ఎరువులు, నకిలీ విత్తనాలు అమ్మిన, అధిక ధరలకు విక్రయించిన కఠిన చర్యలు తప్పవని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అనుసంధానంతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జిల్లాలోని ఎరువుల డీలర్స్ , విత్తన డీలర్స్, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులుతో ఆయిల్ ఫామ్ సాగుపై రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... వాన కాలం సీజన్ ప్రారంభమవుతున్నందున అందుకు అనుకూలంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామనిహెచ్చరించారు. ఫర్టిలైజర్ షాపుల యాజమానులు షాపులలో లైసెన్స్, స్టాక్ రిజిస్టర్, బిల్ రిజిస్టర్, యూరియా, డి ఏ పి, తదితర పురుగుల మందులు స్టాకులను సీడ్స్ డీలర్స్ పక్కాగా మెయింటెన్ చేయాలన్నారు. లేనిపక్షంలో సంబంధిత వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధరల పట్టిక, విత్తన ప్యాకెట్ల వంటి స్టాక్ వివరాలు, షాపుల ముందు బోర్డుల పై ఉంచాలన్నారు. మండల, గ్రామస్థాయిలలో ప్రత్యేక స్పెషల్ టాస్క్ ఫోర్స్ కమిటీలు నిరంతరం నిఘా, తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై సంబంధిత మండల వ్యవసాయ అధికారికి తెలియజేసి అట్టి వారిపై పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఎవరైనా ఎరువులు ,విత్తనాలు బ్లాక్ మార్కెటింగ్ చేసే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం




జరుగుతుందన్నారు . జిల్లాలో విత్తనాలు, ఎరువుల కొరత లేదని అన్ని సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. . ఇతర రాష్ట్రాల నుండి వస్తున్న నకిలీ విత్తనాలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ చర్యలు చేపట్టాలన్నారు. విత్తనాలు ఎరువులు స్టాక్ లేదన్న మాట జిల్లాలో ఎక్కడ కూడా రాకుడదన్నారు. ప్రభుత్వంచే గుర్తించబడిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించాలని, విక్రయ సమయంలో సంబంధిత కంపెనీ పేరుతో రసీదు తప్పనిసరిగా కొనుగోలుదారుకు అందించాలని తెలిపారు. అలాగే వారికి కేటాయించిన లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ... జిల్లాలో నకిలీ విత్తనాలు తమ ఎరువులను అధిక ధరలకు ఇక్కడ కూడా విక్రయించువారు విక్రయిస్తే అట్టి వారిపై పీడి యాక్ట్ కింద కేసులు నమోదు చేసి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. డీలర్లు నకిలీ విత్తనాలు విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తదుపరి ఆయిల్ ఫామ్ సాగు అనే పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, ఉద్యాన శాఖ అధికారి సుభాషిణి, ఎ డి ఎ నీలిమ, మండల వ్యవసాయ అధికారులు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జర్నలిస్టు ఫోరం వాల్ పోస్టర్ల ఆవిష్కరణ



*ఆత్మకూరు (ఎం), మే 28 (ప్రభాతవార్త):*

తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్టు ఫోరం (టీజేఎఫ్) 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా టీజేఎఫ్ వ్యవస్థాపకుడు అల్లం నారాయణ ఆధ్వర్యంలో ఈ నెల 31వ తేదీన హైదరాబాద్ జల విహార్లో నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు ఆత్మకూర్ (ఎం) మండలం నుండి జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని టీయూడబ్ల్యూజే (హెచ్ 143) మండల అధ్యక్షుడు ఎలిమినేటి నగేశ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు రేగోటి పాండురంగం పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో తహసిల్దార్ లావణ్య, డిప్యూటీ తహసిల్దార్ సఫియుద్దీన్, ఆర్ఐ మల్లికార్జునరావు, యూనియన్ నాయకులతో కలిసి రజతోత్సవ సభ ప్రచార పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో చెరుకు మల్లేశ్, లోడి భాస్కర్, కాడిగళ్ల వెంకటేశ్, గాడిపల్లి ఉదయ్కుమార్, మామిడి ఇంద్రారెడ్డి, బబ్బూరి శివలింగం పాల్గొన్నారు.

## బోరు నీళ్లు తాగినందుకు చితకబాదిన కానిస్టేబుల్

*ఆత్మకూరు(ఎం), మే 28 (ప్రభాతవార్త):*

దాహం తీర్చుకునేందుకు బోరు నీళ్లు తాగిన బాలుడిని ఓ కానిస్టేబుల్ చితకబాదాడు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలో జరిగిన ఈ అమానుష సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండల కేంద్రానికి చెందిన మజ్జిగ ప్రవీణ్ ఈ నెల 26న సోమవారం రోజున తమ వ్యవసాయ బావి (నారాయణ బావి) వద్ద తల్లి విజయ గొర్రెలు మేపుతుండగా భోజనం తీసుకువెళ్లాడు. వీరి వ్యవసాయ బావి పక్కనే ఉన్న 18 ఎకరాల వ్యవసాయ భూమిని ఆత్మకూరు(ఎం) పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న లింగంనాయక్ కౌలుకు చేస్తున్నాడు. ప్రవీణ్కు దాహం వేయడంతో కానిస్టేబుల్ కౌలు చేస్తున్న భూమికి సంబంధించిన బోరు మోటర్ను ఆన్ చేసి నీళ్లు తాగి బాటిల్లో నీళ్లు పట్టుకున్నాడు. అక్కడే మేత మేస్తున్న గొర్రెలు కూడా నీళ్లు తాగేందుకు బీడు పొలంలోకి వచ్చాయి. దీంతో ఆగ్రహించిన కానిస్టేబుల్ లింగంనాయక్ బోర్ ఆన్ చేసి నీళ్లు పట్టుకుంటావా అంటూ ప్రవీణ్ను కర్రతో చితక బాదినట్లు, అడ్డుకునేందుకు ప్రయత్నించిన తనపై కూడా దాడి చేసినట్లు తల్లి విజయ తెలిపింది. దాడి జరిగిన రోజే లింగంనాయక్పై చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని బాధితులు ఆ రోపించారు. బుధవారం విలేకరుల సమావేశంలో కుర్మ సంఘం నాయకులు మాట్లాడుతూ బాలుడిని అకారణంగా చితకబాదిన కానిస్టేబుల్ లింగంనాయక్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు



## గుండ్లబావికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరికలు

*చౌటుప్పల్, మే 28 (ప్రభాతవార్త)*



మునుగోడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్రెడ్డి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులౌతున్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి అన్నారు. మండలంలోని రెడ్డిబావి గ్రామానికి చెందిన బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన బీమిడి శ్రీధర్రెడ్డి, గుండ్లపల్లి రాంప్రసాద్, పిసాటి జనార్దన్రెడ్డిలు ఆయా పార్టీలకు రాజీనామా చేసి ఇంద్రసేనారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి

*ఆత్మకూరు(ఎం), మే 28 (ప్రభాతవార్త):*

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం, దివంగత ఎన్టీఆర్ 102 వ జయంతి వేడుకలను ఆలేరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వేగు బాల నరసయ్య ఘనంగా నిర్వహించారు. బుధవారం మండల కేంద్రంలో టిడిపి మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు బొబ్బల పద్మా రెడ్డి, సామ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మెయిన్ రోడ్ చౌరస్తాలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిఖ్యాత నట సార్వభౌమ తెలుగు వారి ఆత్మ గౌరవం ప్రతీక స్వర్గీయ నందమూరి తారకరామారావు స్ఫూర్తిదాయకమని, పేదల పాలిట పెన్నిధి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ హుడా కమిటీ సభ్యులు తుర్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు గుండ భాస్కర్, యాదగిరిగుట్ట మండలపాట అధ్యక్షుడు మచ్చ నరసింహా గౌడ్, యాదగిరిగుట్ట పట్టణ శాఖ కార్యదర్శి ముక్కార్ల శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.






# తిరంగా ర్యాలీని విజయవంతం చేయండి



**చండూరు,28మే.ప్రభాతవార్త:** ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా భారత సైన్యం వీరవిహారం చేసి పాకిస్తాన్ ఉగ్రమూకల స్థావరాలను ధ్వంసం చేయడంలో విజయాన్ని హర్షిస్తూ భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన తిరంగా యాత్ర ర్యాలీని విజయవంతం చేయాలని మున్సిపాలిటీ బిజెపిపార్టీ అధ్యక్షులు పందుల సత్యంగౌడ్ పిలుపునిచ్చారు.స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 30న శుక్రవారం సాయంత్రం 3గంటలకు చండూరు మున్సిపల్ కేంద్రంలోని హైస్కూల్ మైదానంనుండి ర్యాలీ ప్రారంభం అవుతుందని,పార్టీలకు అతీతంగా యువజన సంఘాలు,జాతీయవాదులు ఈ ర్యాలీలో పాల్గొనాలని కోరారు.ఈ ర్యాలీలో ముఖ్య అతిథులుగా బిజెపి ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి,మాజీ పార్లమెంట్ సభ్యుడు బూర నర్సయ్యగౌడ్,జిల్లా పార్టీ అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి,పిల్లి రామరాజుయాదవ్ పాల్గొంటారని తెలిపారు.జాతీయ జెండాలతో ప్రధాన వీధులగుండా సాగే ర్యాలీ మెయిన్ సెంటర్‌లో ముగుస్తుందన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం,జిల్లా నాయకులు సముద్రాల వెంకన్న,భూతరాజు శ్రీహరి,బోడ ఆంజనేయులు,అన్నెపర్తి యాదగిరి,ఇరిగి ఆంజనేయులు,పార్టీ ప్రధాన కార్యదర్శులు సోమ శంకర్,భూతరాజు స్వామి,ఉపాధ్యక్షులు చెనగాని శేఖర్,అధికార ప్రతినిధి కారింగు విజయ్, వీరమల్ల రాంశెట్టి,బూత్ అధ్యక్షులు సామ వెంకట్‌రెడ్డి,తోకల రవీందర్,చెరిపల్లి కృష్ణ,పున్న అరుణోదయ,బోయపల్లి కిరణ్,గన్నవరం నాగరాజు,కార్యవర్గ సభ్యులు కారింగు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ



**చింతపల్లి,28మే.ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పేదవాడికి సొంత ఇంటికలను నిజం చేయాలనే సంల్పంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎంపికైన తీదేడు గ్రామ లబ్దిదారులకు బుధవారం ఆ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కాయితి జితేందర్‌రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించడమే ధ్యేయంగా స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ కృషి చేస్తున్నట్లు తెలిపారు.కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వంలో మాత్రమే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు.అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు,రేషన్‌కార్డులు,జీరో విద్యుత్ బిల్లులు,500రూపాయలకే గ్యాస్ సిలిండర్ సన్నబియ్యంపంపిణీ,2లక్షల రూపాయలమేర రుణమాఫీ,గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లనిర్మాణం, తదితర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలుచేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు.గత ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డుకూడా పంపిణి చేయలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇండ్లను మంజూరు చేస్తుందని,పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి అశోక్,దాసరి మరయ్య,మాల్ మార్కెట్ డైరెక్టర్ రామవత్ హనుమ,దేనియతాండా అధ్యక్షులు రామవత్ శ్రీనివాస్‌నాయక్, రమవత్ భగ్గు,రామవత్ నగేష్,బద్య,తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ ఎన్‌టిరామారావు జయంతి వేడుకలు



**మర్రిగూడ,28మే.ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు జన్మదినోత్సవ వేడుకలను మర్రిగూడ మండల టిడిపి నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు దోమల వెంకన్నయాదవ్,పార్టీ మండల ఎస్సీసెల్ అధ్యక్షులు పోలే మల్లయ్య,మండల ప్రధాన కార్యదర్శి పుప్పాల యాదయ్యలు మండలంలోగల ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేశారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామంనుండి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమని దోమల వెంకన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు.పార్టీ స్థాపించిన నాటినుండి నేటివరకు కార్యకర్తలు పార్టీ వెంటే ఉన్నారన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ 60 సీట్లు గెలిచి తెలంగాణలో ముఖ్యమంత్రి పదవి కొనసాగించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దోమల వెంకన్నయాదవ్,కార్యదర్శి పుప్పాల యాదయ్య,ఎస్సీసెల్ అధ్యక్షులు పోలె మల్లయ్య,ఉపాధ్యక్షులు గొల్లపూడి చిన్న,వీరమల్ల మల్లేష్;వరికుప్పల శ్రీనివాస్,గుణగంటి శ్రీరాములు,దేవరకొండ సత్తయ్య,మునగాల శ్రీనివాస్,కాస యాదయ్య,విద్యాకమిటీ మాజీ చైర్మన్ పగడాల యాదయ్య,వివిద గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు,అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల జాబితాను అధికారులు బహిర్గతం చేయాలి



**మర్రిగూడ,28మే.ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇండ్ల జాబితాను అధికారులు బహిర్గతం చేయాలని మర్రిగూడ మాజీ సర్పంచ్ నల్ల యాదయ్యగౌడ్ అన్నారు.బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెబుతూనే లేనిపోని షరతులుపెడుతున్నారని, గ్రామంలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల జాబితాను తక్షణమే ప్రభుత్వ అధికారులు గ్రామపంచాయతీలో అతికించాలన్నారు.60 గజాలలో ఇంటి నిర్మాణం సాధ్యం కాదని,120 గజాలతో మర్రిగూడ మండలం కేంద్రంలో కనీసం 100 ఇండ్లు మంజూరుచేయాలని ఆయన డిమాండ్ చేశారు.60గజాలు అనేది తొలగించాలన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ పార్టీలకు అతీతంగా మంజూరు చేయాలన్నారు.అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా ఇల్లులేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందేలా అధికారులు చూడాలని కోరారు.

## ఆత్మహత్యకు పాల్పడ్డ వలస కార్మికుడు

**మిర్యాలగూడ. మే 28 ప్రభాతవార్త** దామరచర్ల మండలంలోని వీర్లపాలెం గ్రామంలో యాదాద్రి పవర్ ప్లాంట్ లో పనిచేస్తున్న వలస కార్మికుడు తొరంతి మోజేష్ (35) బుధవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు.వాడపల్లి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం... విశాఖపట్నం గాజువాక కు చెందిన మోజేష్ వైటిపిఎస్ లో పెయింటర్ గా పనిచేస్తున్నాడు. మూడు రోజుల క్రితం బైక్ పై నుండి కింద పడి దెబ్బలు తగలడంతో పనికి వెళ్లకుండా అద్దె ఇంట్లోనే ఉంటున్నడు. బుధవారం గదిలో ఉరి వేసుకొని ఉండటంతో గమనించిన యజమాని పోలీసు లకు సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

## మానసిక ప్రశాంతతకు యోగా దోహదం

**కట్టంగూర్, మే 28, ప్రభాతవార్త** ప్రతి ఒక్కరిలో మానసిక ప్రశాంతత పెంచేందుకు యోగా దోహద పడుతుందని ఆయుష్ డిస్పెన్సరీ వైద్యాధికారి ఊర్మిళ అన్నారు. బుధవారం అయిటిపాముల ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో యోగా ఫర్ వన్ ఎర్త్ వన్ హెల్త్ కార్యక్రమాన్ని ప్రారంభించి, పల్లె దవాఖాన ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్టు ఉమారాణి, సైదులు, యోగా ఇన్ స్ట్రక్చర్స్, గరత్, నిర్మాల మరియు ఆశావర్కర్లు పిల్లలు, పాల్గొన్నారు.

## రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలి




**గట్టుప్పల్,28మే.ప్రభాతవార్త:** రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి అన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీ కోసం రైతులు గట్టుప్పల్ మండలంలోని రైతు వేదికవద్దకు భూమి పాస్‌బుక్,ఆధార్‌కార్డులతోపాటు ఆధార్‌కు లింక్ అయిన ఫోన్‌నెంబర్‌తో గురువారం ఉదయం10 గంటలకు వచ్చి ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని ఏఈవో బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## చిరు పేద వ్యాపారులకు ఉచితంగా గొడుగుల అందజేత

**హుజూర్ నగర్ టౌన్, మే 28, ప్రభాతవార్త :** హుజూర్ నగర్ పట్టణంలో ప్రధాన రహదారులపై ఎండకి వానలకి ఇబ్బందులు పడుతున్న పేద చిరు వ్యాపారులకు వాటి నుంచి రక్షణగా ఉండే గొడుగు లను బుధవారం పట్టణానికి చెందిన స్వచ్ఛంద సంస్థ ఓపెన్ ఐస్ సొసైటీ నిర్వాహకులు వారికి అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ ప్రధాన కార్యదర్శి సులువ శ్రీను మాట్లాడుతూ హుజూర్ నగర్!!!లోని పాత బస్టాండ్ ఏరియాలో చిన్న చిన్న వ్యాపారాలను నిర్వహిస్తూ బతికీడుస్తున్న పేద వ్యాపారాల వారి కోసం తమ సంస్థ ద్వారా పెద్ద సైజు గొడుగు లు తెచ్చి అందజేయడం జరిగిందన్నా రు.ఈ కార్యక్రమం లో సొసైటీ సభ్యులు వల్లపు దాసు కృష్ణ, కొడిమెల లక్ష్మణ్ పిల్లి శివ శంకర్, కలాం, సంపత్ కుమార్, దగ్గుపా టి రమేష్, కల్లూరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు: ఎస్ఐ



**చింతపల్లి,28మే.ప్రభాతవార్త:** మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి అన్నారు.బుధవారం మండల పరిధిలోని విటినగర్ చెక్‌పోస్టువద్ద వాహనాల తనిఖీలు,డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్రవాహన దారులు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు.కారు నడిపేవారు సీట్‌బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు.నిబంధనలు అతిక్రమించినవారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.వాహనాల తనిఖీలు(స్పెషల్ డ్రైవ్)లో 10 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడిపినా,మైనర్లకు వాహనాలను అప్పగించినా మోటార్ వెహికిల్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని అన్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి



**మర్రిగూడ,28మే.ప్రభాతవార్త:** మర్రిగూడ మండలం తుమ్మడపల్లి గ్రామానికి చెందిన అయిలి పాండుగౌడ్ (45)బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో నిద్రలోనే కాలం చేశారు.ఈయనకు భార్య గీత,ఇద్దరు అమ్మాయిలు వర్శిత,సుప్రియ,అబ్బాయి సిద్ధార్థ ఉన్నారు.

# ఉపాధి హామీ పథక రక్షణకు రేపు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు  ధర్నా..

ప్రభాతవార్త కేతేపల్లి మే 28

పోరాటాల ఫలితంగా వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక రక్షణ కోసం ఈ నెల 30న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాకు, వందలాదిగా కార్మికులు తరలి రావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బుజ్జోచ్చిన వెంకులు పిలుపునిచ్చారు, బుధవారం రోజున కేతపల్లిమండల కేంద్రంలో కరపత్రం విడుదల చేశారుఈ సందర్భంగాఆయన.మాట్లాడుతూ పేదలు కష్టజీవులు తమ జీవనోపాధి కోసం, చట్టాల కోసం, పని కోసం, భూమికోసం, భువ్వ కోసం పోరాడి హక్కులు, చట్టాలు సాధించుకుంటే కేంద్రంలోని ఈ మోడీ ప్రభుత్వం ఆహక్కులను, చట్టాలను ఒక్కొక్కటిగా రద్దు చేస్తున్నారని విమర్శించారు,దేశానికి గ్రామ సీమలే పట్టుకొమ్మలు గ్రామాలలో ఉన్న ప్రజలు ఆర్థికంగా బలపడితేనే ఈ దేశం ముందుకు పోతుందనే ఉద్దేశంతో ఆనాటి ప్రభుత్వము వందరోజుల పనిని



తెస్తే ఈనాడు ఈ మోడీ ప్రభుత్వం దానిని ఎత్తివేయడానికి అనేక కుట్రలు చేస్తూ కొత్త జీవోలు తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు,ఇప్పటికైనా కార్మికులందరూ ఐక్యంగా సంవత్సరానికి 200 రోజుల పని దినాలకోసం, రోజు కూలీ 600 రూపాయల కోసం, పెండింగ్ లో ఉన్న వేతనాల కోసం,నూతన జాబ్ కార్డుల కోసంభార్య భర్తలకు గడ్డపార, తట్ట,పారా,కొడవలి, గొడ్డలి లాంటి పనిముట్లు కోసం, పనిచేసే దగ్గర త్రాగడానికి నీరు,నీడ కోసం టెంటు, ప్రమాదం జరిగినప్పుడు మెడికల్ కిట్టు కోసం,సమ్మర్ అలవెన్స్ ల కోసం, నాలుగు కిలోమీటర్ల దూరం దాటితే లోకల్ ఆటో చార్జీల కోసం, ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాల కోసం, ఫీల్డ్ అసిస్టెంట్లను పర్మినెంట్ చేసి వారి యొక్క వేతనాలు పెంచుట కోసం,వాచర్లను, సీనియర్ మేట్లను ప్రత్యేకంగా గుర్తించి సంవత్సరం మొత్తం పనులు కల్పించడం కోసం, అర్హత కలిగిన వారికి ఫీల్డ్ అసిస్టెంట్లుగా ప్రమోషన్ కోసం, ప్రమాదాలు జరిగితే ఉచిత వైద్యంతో పాటు, పని చేయని రోజులలో నష్టపరిహారం చెల్లింపు కోసం, ప్రమాదంలో మరణిస్తే కనీసం 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా కోసం, దరఖాస్తు పెట్టుకొని పని చూపని వారికి చట్ట ప్రకారం నిరుద్యోగ భృతి కోసం ఈ నెల 30న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలనికోరారు ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య, మండల నాయకులు వంగూరి వెంకన్న,ఆదిమల్ల నాగయ్య, తూముల డానియలు ,బొప్పని ప్రవర్ధన్, జయమ్మ ,దితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన మండల అధ్యక్షుడు



నార్కెట్పల్లి ప్రభాతవార్త మే 28

చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గానికి సభ్యులకు నార్కెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. బుధవారం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం సందర్భంగా నార్కెట్పల్లి నుండి ఎన్నికైన వైస్ చైర్మన రాజు యాదయ్య, డైరెక్టర్లు ధార యాదయ్య, నీరుడు రామిరెడ్డి,తోడుసు వీరయ్య, బింగి కొండయ్య తదితర కార్యవర్గ సభ్యులను ఆయన శాలువాలతో సన్మానించి అభినందించారు. నూతన కార్యవర్గం రైతుల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, నాయకులు బండ సాగర్ రెడ్డి, నేతగాని కృష్ణ,వడ్డే భూపాల్ రెడ్డి, రేగట్టె నవీన్ రెడ్డి,పాశం శ్రీనివాస్ రెడ్డి, గడుసు శశిధర్ రెడ్డి,వారాల రమేష్, సట్టు సత్తయ్య తదితర నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. నూతన కార్యవర్గ సభ్యులకు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## రైతులకు అందుబాటులో పచ్చి రొట్ట ఎరువులు విత్తనాలు



నార్కట్పల్లి ప్రభాతవార్త మే 28

ప్రస్తుత వానాకాల సీజన్ కి సంబంధించి పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలు రాయితీపై స్థానిక శితిదిళీ, నార్కెట్ పల్లి (వ్యవసాయ కార్యాలయం ఎదురుగా )వద్ద సరఫరా చేయబడునుకావున కావలసిన రైతులు ఈ సదఅవకాశాన్ని వినియోగించుకొని తమ యొక్క పంట పొలాల సారాన్ని పెంచుకోవాలని కోరారు నార్కెట్పల్లి మండల వ్యవసాయ అధికారి గౌతమ్. రాయితీపై పచ్చి రొట్టె ఎరువులు విత్తనాలు పొందాలనుకునే రైతులు ఆధార్ కార్డు, పట్టా దారు పాస్ పుస్తకం జిరాక్స్ తో రావలసిందిగా కోరారు.ప్రస్తుతం జీలుగ (ౢ) 79 క్వింటలు అందుబాటులో ఉన్నదని ఆయన తెలిపారు. మండలంలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని ఆయన కోరారు.

## యల్లారెడ్డిగూడెంలో ఏటీఎం ఏర్పాటుకు వినతి

నార్కట్పల్లి ప్రభాతవార్త మే 28

నార్కట్పల్లి మండల పరిధిలోని చెరువుగట్టు యల్లారెడ్డిగూడెం గ్రామంలో బ్యాంకు ఏటీఎం సెంటర్ ఏర్పాటు చేయాలని కోరుతూ, గ్రామానికి చెందిన యువకుడు వాడపల్లి నవీన్ నార్కట్పల్లి పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ కమల్ క్రాంత్ కువినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువుగట్టులో ఉన్న ప్రముఖ దేవాలయానికి రోజూ అధిక సంఖ్యలో భక్తులు విచ్చేస్తున్నా, ఆ ప్రాంతంలో ఏటీఎం సౌకర్యం లేకపోవడం వల్ల భక్తులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,నగదు లావాదేవీలలో తీవ్ర అసౌకర్యాలను ఎదుర్కొంటున్నారని వినతి పత్రంలో పేర్కొన్నామని అన్నారు.ఈ విషయాన్ని మేనేజర్ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే, కమల్ క్రాంత్ స్పందిస్తూ, ఈ వినతిని తమ ఉన్నతాధికారులకు ఫార్వర్డ్ చేస్తామని, సాధ్యమైనంత త్వరలో గ్రామంలో ఏటీఎం సెంటర్ ను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఆయన వెంట గ్రామానికి చెందిన దండు పెద్దులు తదితరులు ఉన్నారు.

## బైకును ఢీకొట్టిన లారీ :ఇద్దరు మృతి

దేవరకొండ, మే 28, ప్రభాతవార్త:



పట్టణంలో బుధవారం ఉదయం మనోజ్ థియేటర్ ఎదురుగా ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండలం డిండి చింతపల్లి గ్రామానికి చెందిన ఇడమోని శ్రీశైలం (44) నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం రాచలపల్లి గ్రామానికి చెందిన ఈరటు బుచ్చయ్య (40) లు ఇద్దరు బైకుపై తమ పనుల నిమిత్తం వెళ్లి కొండ మల్లేపల్లి వైపు నుండి దేవరకొండ కు వస్తున్నారు. ఈ క్రమంలో బైకును వెనుక నుండి లారీ అతి వేగంగా కొట్టింది. దీంతో శ్రీశైలం అక్కడికక్కడే మృతి చెందగా. బుచ్చయ్యకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న పోలీసులు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుచ్చయ్య కూడా మృతి చెందాడు. లారీ దూసుకువెళ్లడంతో వారి బాడీలు నుజ్జునుజ్జయ్యాయి. జరిగిన ప్రమాద తీరును చూసిన ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఈ సంఘటనతో ఇరువురి మృతుల కుటుంబాలలో తీవ్ర విషాదం అలుముకుంది.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరసింహులు వెల్లడించారు.

## గీతకార్మిక సంఘం నాయకులు తోటయ్య మృతి

చండూరు,28మే.ప్రభాతవార్త:



చండూరు మున్సిపాలిటీలోగల 8వ వార్డుకు చెందిన గీతకార్మిక సంఘం సీనియర్ నాయకులు,ముదిరాజ్ సంఘం నాయకులు బొమ్మరగోని తోటయ్య బుధవారం గుండెపోటుతో అకాల మరణంచెందారు.ఆయన మృతిపట్ల చండూరు మండల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.ముదిరాజ్ సంఘంలో సమస్యల పరిష్కారంలో ముందుంటూ సమస్యలను పరిష్కరించేవారని,ఆయన మృతిపట్ల చండూరు మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం నాయకులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.




## యోగ మాసోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి తుమ్మల



చిట్యాల, మే 28, ప్రభాతవార్త

యోగ మాసోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి తుమ్మల శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి 11వ అంతర్జాతీయ యోగ మాస ఉత్సవాల సందర్భంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆయుష్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్ను బుధవారం చిట్యాల లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించారు. యోగ మాస ఉత్సవాలలో ప్రతి ఒక్కరు పాలుపంచుకొని విజయవంతం చేయాలని మంత్రి తుమ్మల పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్, డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఆయుష్ హోమియో డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ త య్యబా కౌసర్, పి.హెచ్.సి డాక్టర్ ఈసం వెంకటేశ్వర్లు, సిహెచ్ఓ నరసింహారావు, ఫార్మసిస్ట్ సరిత, మాజీ మున్సిపల్ చైర్మన్ చిన వెంకటరెడ్డి,ఆశా వర్కర్లు జయమ్మ సైదమ్మ శైలజ గీత రజిత కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్ట రక్షణకు ధర్నా



చిట్యాల, మే 28, ప్రభాతవార్త

ఉపాధి హామీ చట్టరక్షణకై కూలీల సమస్యల సాధనకై ఈ నెల 30న జరిగే కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఇక్కడ ఆ సంఘ సమావేశంలో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం అమలులో ఉన్నటువంటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ప్రభుత్వం వెంటనే ఈ సమస్యల పరిష్కారం కోసం దిగి వచ్చే విధంగా ఈనెల 30 న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని తమ డిమాండ్ల సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు, కత్తుల లింగస్వామి, కల్లూరు కుమారస్వామి, గుడిసె లక్ష్మీ ్మనారాయణ, మెట్టు పరమేశ, కోనేటి రాములు, నరసింహ చారి, నకిరేకంటి రాములు, రెడపాక మల్లయ్య, అరూరి నరసింహ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దయ్య మరణం తీరని లోటు

గట్టుప్పల్,28మే.ప్రభాతవార్త:

సిపిఐ గట్టుప్పల్శాఖ సీనియర్ నాయకులు వరికుప్పల ఇద్దయ్య అనారోగ్యంతో మృతి చెందారు.ఆయన మరణం పార్టీకి తీరని లోటని మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్ అన్నారు.ఇద్దయ్య పార్థీవదేహంపై పార్టీ పతాకాన్ని ఉంచి,సిపిఐ నాయకులు నివాళులర్పించారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఇద్దయ్య ఎన్నో ప్రజా పోరాటాల్లో తన పాత్రను నిరూపించారన్నారు.ఆయన ఆశయాలను సాధించేందుకు ప్రతి

## నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*నల్గొండ. ప్రతినిధి .ప్రభాతవార్త. మే 28*

బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి టాస్క్ఫోర్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ..నల్గొండ జిల్లాలో వరి, పత్తి తో పాటు ,ఇతర ఉద్యాన పంటలు, వాణిజ్య పంటలు పండించేందుకు ఎక్కువగా అవకాశం ఉందని ,ఈ సంవత్సరం ముందుగానే వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున రైతులు పంటలు వేసుకునేందుకు ముందే చర్యలు తీసుకుంటారని, దీన్ని దృష్టిలో ఉంచుకుని విత్తనాలు అమ్మే వారు రైతులకు కల్తీ విత్తనాలు అమ్మి మోసం చేసే అవకాశం ఉందని, అందువల్ల నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రత్యేకించి మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, సహాయ సంచాలకులు ,సబ్ ఇన్స్పెక్టర్లు వారివారి పరిధిలో నకిలీ విత్తనాల సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. రైతులు నకిలీ విత్తనాల బారిపడకుండా ముందుగానే అవసరమైన అవగాహన కల్పించాలని ఆమె ఆదేశించారు . అనుమతి ఉన్న డీలర్ల వద్దనే రైతులు విత్తనాలు కొనాలని, లూజ్ విత్తనాలను ఎట్టి పరిస్థితులలో కొనవద్దని చెప్పారు. జిల్లాలో 140 మంది గజిటెడ్ అధికారులు వ్యవసాయ శాఖలో పని చేస్తుండగా ,జిల్లా యంత్రాంగం విజ్ఞప్తి మేరకు మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి 97 మందిని అదనంగా జిల్లాకు నియమించేందుకు అంగీకరించడం పట్ల ఆమె కృతజ్ఞత తెలిపారు. ప్రస్తుతం ఉన్న సిబ్బందికి అదనంగా వీరు తోడవుతారని, అందువల్ల నకిలీ విత్తనాల పై గట్టి చర్యలు



చేపట్టాలని అన్నారు. ప్రత్యేకించి ఖమ్మం ఇతర ఆంధ్ర ప్రాంతం నుండి నకిలీ విత్తనాలు రావడానికి అవకాశం ఉందని,వీటిపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని, అంతేకాక పత్తి,ఉద్యాన విత్తనాలపై దృష్టి పెట్టాలని కోరారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ ఎక్కడైనా నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్లు వ్యవసాయాధికారుల దృష్టికి వచ్చినట్లయితే పోలీస్ సహకారం తీసుకుని వారిని కట్టడి చేయాలని చెప్పారు.రాత్రి సమయాలలో కల్తీ విత్తనాలు అమ్మే వారు బృందాలుగా ఏర్పడి తిరుగుతారని, దీనిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, సరైన సమాచారం పోలీస్ కు అందజేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, నకిలీ విత్తనాల పట్ల కఠినంగా వ్యవహరించాలని కోరారు. నకిలీ విత్తనాలమ్మే వారిపై పి డి యాక్ట్ నమోదు చేస్తామన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ ఈ. వ్యవసాయ సీజన్ లో అందుబాటులో ఉన్న విత్తనాలు, తదితర వివరాలను వెల్లడించారు.ఈ సమావేశంలో వ్యవసాయ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, తదితరులు, హాజరయ్యారు.




## భవిత కేంద్రాలలో యాక్టివిటీ రూమ్ కు ప్రాధాన్యత ఇవ్వాలి

*దేవరకొండ, మే 28, ప్రభాతవార్త:*



భవిత కేంద్రాలలో యాక్టివిటీ రూంకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న భవిత కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భవిత కేంద్రాల్లో కల్పించాల్సిన కనీస మౌలిక వసతులను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ర్యాంపు, టాయిలెట్స్, రూమ్ ల తో పాటు, పరికరాలను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ అన్ని కేంద్రాలలో యాక్టివిటీ రూమ్ కు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. సాధ్యమైనంత త్వరగా యాక్టివిటీ రూము తోపాటు, భవిత కేంద్రాలలో చేపట్టిన నిర్మాణాలను పూర్తిచేయాలని అన్నారు. విభిన్న సామర్థ్యాలు కలిగిన విద్యార్థులు భవిత కేంద్రాలకు వస్తున్నందున వారు సులభంగా కేంద్రంలోకి వచ్చే విధంగా ఎలాంటి అడ్డంకి లేకుండా చూడాల్సిన బాధ్యత ఉందని, ప్రత్యేకించి ఈ అంశంపై ఇంజనీరింగ్ అధికారులు దృష్టి సారించాలన్నారు. జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీఓ రమణారెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, ఏ ఈ లష్కర్, తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి ,ఎంఈఓ మాత్ృ నాయక్, తదితరులు ఉన్నారు.

## జాతీయ కీటక జనిత వ్యాధులు నియంత్రణ కార్యక్రమం

*నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త. మే 28*

బుధవారం రోజు జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో. కీటక. జనిత వ్యాధుల .నివారణ కొరకు సంబంధిత .అధికారులతో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశమునకు .అధ్యక్షత వహించిన .జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ .పి. శ్రీనివాస్ మాట్లాడుతూ వచ్చే జూన్ జూలై నెలలను మలేరియా డెంగ్యూ వ్యతిరేక మాసములుగా నిర్వహించాలని .వర్షాకాలం మొదలైనందున డెంగ్యూ చికెన్ గున్యా మలేరియా బోదకాలు మరియు మెదడు వాపు వంటి వ్యాధులు వస్తాయని అందువలన దోమలు పుట్టకుండా వాటి ద్వారా వచ్చు వ్యాధులను అరికట్టడానికి. సంబంధిత శాఖల అధికారుల. సమన్వయంతో పనిచేసే మన జిల్లాలో కేసుల.వ్యాప్తి అరికట్టడానికి కృషి చేయాలని తెలిపారుఈ కార్యక్రమంలో జిల్లా. మలేరియా. అధికారి. డాక్టర్. కే. కళ్యాణ చక్రవర్తి .డాక్టర్ .కె. రవి. డాక్టర్ .కె. వి. ఎస్.



ఎన్. కృష్ణకుమారి .డాక్టర్ .అరుంధతి .డి.పి.ఓ. విష్ణు. జిల్లా. ఫిషరీస్. ఆర్డబ్ల్యూ.ఎస్. కే.డి.ఎస్. డి.ఆర్డి.ఏ .డి.ఇ.ఓ. మరియు అన్ని మున్సిపాలిటీ అధికారులు పాల్గొన్నారు

## పంటల సాగులో శాస్త్రవేత్తల సలహాలు పాటించండి

*నిడమనూరు ప్రభాతవార్త మే28*

నిడమనూరు మండలం వల్లభాపురం గ్రామంలో త్రిపురారం మండలంలోని కంప సాగర్ లో ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు" రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాసరావు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు పంటల సాగులో శాస్త్రవేత్తల సలహాలు సూచనలు పాటించాలని కోరారు విత్తె వరి సాగు వలన కలిగే లాభాలను వివరించారు. శాస్త్రవేత్తలు చంద్రశేఖర్ రాములమ్మ మాట్లాడుతూ యూరియా



వాడకం రసాయన మందుల పిచికారి, పంట అవసరాల కొనుగోలు రసీదులను భద్రపరచుట, తాగునీటి సద్వినియోగం పర్యావరణ పరిరక్షణ ఒంటి అంశాలపై రైతులకు ఆహ్వాన కల్పించారు. తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ, రీజనల్ మేనేజర్ వినయ్, అధికారి రాంబాబు జనము జీలుగు విత్తనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తనూజ, రిషిత, వెంకట్ రెడ్డి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ గురుకులం కొరకు స్థల పరిశీలన చేసిన జాయింట్ కలెక్టర్

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త మే 28*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యమిస్తూ నాగార్జునసాగర్ నియోజకవర్గంలో నిర్మించి తలపెట్టిన ఇంటిగ్రేటెడ్ గురుకుల నిర్మాణానికి కావలసిన స్థలాన్ని జాయింట్ కలెక్టర్ అమిత్ నారాయణ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు బీసీ గురుకుల పాఠశాల వెనుక రోడ్డులోని స్థలాన్ని , నాట్కో గృహ నిర్మాణ సముదాయం పక్కనే ఉన్న స్థలాన్ని కూడా పరిశీలించారు. వీరి వెంట డ్యామ్ ఈ.ఈ. మల్లికార్జునరావు, ఫారెస్ట్ రేంజర్ రాఘవేంద్రరావు, ఆర్.ఐ. శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

## అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తాం

*దేవరకొండ, మే 28, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గుడిసెలో నివసిస్తున్న పేద, బడుగు, బలహీన వర్గాల వారికి ఇందిరమ్మ ఇళ్లను కట్టించి ఇస్తున్నదని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. బుధవారం పట్టణంలో సాయి శివ గార్డెన్ లో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పట్టాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో 10 ఏళ్ల లో ఒక్కరికి కూడా ఇండ్లు ఇవ్వలేదని, అలాంటిది తాము ఇచ్చిన వాగ్దానం ప్రకారం లబ్ధిదారులందరికీ ,ముఖ్యంగా అత్యంత పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, ఇందులో భాగంగా ప్రతి నియోజకవర్గానికి మూడు వేల ఐదు వందలు చొప్పున ఇండ్లు కట్టించి ఇస్తున్నామని, పేదల్లో అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని, రానివారు అధైర్య పడాల్సిన అవసరం లేదని తెలిపారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రం పొందిన లబ్ధిదారులు 30 రోజులలో గృహాల నిర్మాణాన్ని ప్రారంభించాలని, లేనట్లయితే మంజూరు రద్దవుతాయని తెలిపారు. బేస్మెంట్ వరకు వచ్చిన తక్షణమే లక్ష రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో వేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఇల్లు పూర్తయ్యేలోపు దశలవారీగా 5 లక్షల రూపాయలను లబ్ధిదారుల ఖాతాలో వేయడం జరుగుతుందని ,లబ్ధిదారులు ఆర్భాటాలకు వెళ్లకుండా ప్రభుత్వం నిర్దేశించిన 400 నుండి 600 చదరపు అడుగుల లో ఇల్లు నిర్మించుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మండల స్థాయిలో ఇసుక కమిటీ వేయడం జరుగుతుందని ,లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో అర్హతలు లేని వారు ఉండరాదని, ఒకవేళ అలాంటి వారు ఉంటే చర్యలు తీసుకుంటామని, ఇండ్లు రాకుండా మిగిలిపోయిన వారు నిరాశ పడాల్సిన అవసరం లేదని, దశలవారీగా వీరికి కూడా ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు .గతంలో దేవరకొండ పట్టణంలో ఇల్లు నిర్మించుకుని రెగ్యులరైజేషన్ కాని వారికి రెగ్యులరైజ్ చేయాలని ,గ్రామ కంఠం,వక్ఫ్ భూములలో ఇల్లు నిర్మించుకున్న వారందరికీ హక్కు పత్రాలు కల్పించాలని ఆయన జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. మధ్యలో మిగిలిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను సైతం చేపట్టి పూర్తి చేస్తామని శాసన ఎమ్మెల్యే తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల జాబితాను పారదర్శకంగా, శాస్త్రీయపద్ధతిలో ,నియమ నిబంధనలకు అనుగుణంగా రూపొందించడం జరిగిందని తెలిపారు . మొదటి విడతన ఇల్లు రాని వారు కంగారు పడాల్సిన అవసరం లేదని మొదటి విడతలో ఇల్లు కట్టుకునేందుకు జాగా ఉన్న వారికి మాత్రమే మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. లబ్ధిదారులు మంజూరు పత్రం పొందిన 30 రోజుల్లో ఇంటి నిర్మించుకోవాలని, లేనట్లయితే రద్దు చేయవలసి వస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు ఇసుకను ఉచితంగా ప్రభుత్వమే ఇస్తుందని, ఇందుకు ఆర్ డి ఓ, తహసిల్దార్ ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాపీని చూపించవలసి ఉంటుందని ,ఇసుక కొరత ఉత్పన్నం కాకుండా ఇసుకను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. దీంతోపాటు ప్రతి మండలంలో ధరల నియంత్రణ కమిటీని ఏర్పాటు చేస్తామని, స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు, తాహసిల్దార్ ,ఇంజనీరింగ్ అధికారులు కమిటీలో సభ్యులుగా ఉంటారని, ఈ కమిటీ ఇందిరమ్మ ఇండ్లకు వాడే సామాగ్రి ధరలు నియంత్రిస్తుందని తెలిపారు. దేవరకొండ నియోజకవర్గం లో 2346 మంజూరు ఉత్తర్వులను బుధవారం ఇస్తున్నట్లు ఆమె వెల్లడించారు. అంతకుముందు జిల్లా గృహనిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, విధివిధానాలు, తదితర అంశాలను వెల్లడించారు. ఆర్డిఓ రమణారెడ్డి , తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ప్రజా ప్రతినిధులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు . ఈ సందర్భంగా శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులను పంపిణీ చేశారు.

# త్వరలోనే రైతు ఖాతాలోకి రైతు భరోసా నిధులు : మంత్రి తుమ్మల

## నార్కెట్పల్లి సబ్ మార్కెట్ నిర్మాణం చేపట్టాలి : ఎమ్మెల్యే వేముల వీరేశం

*చిట్యాల, మే 28, ప్రభాతవార్త*

వరి నాట్లకు ముందే రైతుల ఖాతాలోకి రైతు భరోసా డబ్బులు జమ కానున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం చిట్యాల వ్యవసాయం మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు మంచి రోజులు వస్తున్నాయని, దేశంలోనే ఎక్కువ వరి ధ్యాన్య సేకరించిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా వరి దిగుమతి అయినది నల్గొండ జిల్లాలోని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 6 లక్షల టన్నుల ధాన్యం సేకరించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రైతులను కాపాడాలని ముఖ్య ఉద్దేశంతో అహర్నిశలు కష్టపడుతున్నట్లు ఆయన తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం 21 వేల కోట్లు ఒకేసారి రుణమాఫీ చేసిందని తెలిపారు. సన్న రకం దాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇవ్వడంతో సన్నరకం



దాన్యం అధిక దిగుబడి వచ్చిందని, తద్వారా నిరుపేదలకు సన్న బియ్యం అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు రైతులు మొగ్గ చూపుతున్నారని, త్వరలోనే ఆయిల్ ఫామ్ కంపెనీ నిర్మాణం చేపదుతున్నట్లు ఆయన తెలిపారు. రైతులు తక్కువ నీటితో పండే పంటలను ఎంచుకోవాలని, నూతన ఆవిష్కరణలు చేపట్టాలని ఆయన సూచించారు. ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ నార్కట్పల్లి సబ్ మార్కెట్ నిర్మాణం చేపట్టాలని, చిట్యాల మండలంలోని ఎనిమిది గ్రామాలు చౌటుప్పల్ మార్కెట్ పరిధిలో ఉండగా వాటిని కూడా చిట్యాల మార్కెట్లో విలీనం చేయాలని కోరారు. మంత్రి స్పందిస్తూ సబ్ మార్కెట్, గ్రామాల విలీనం చేస్తామని హామీ ఇచ్చారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ చిట్యాల వ్యవసాయ మార్కెట్ కు ఎంతో చరిత్ర ఉన్నదని దానిని ప్రస్తుత పాలకులు కాపాడాలని సూచించారు. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చిట్యాల మండల కేంద్రంలో జాతీయ రహదారిపై జరుగుతున్న ఫ్లైఓవర్ నిర్మాణం సమయంలో స్థానిక జడ్పీ హైస్కూల్, బస్టాండ్ దగ్గర అండర్ పాస్ లు నిర్మాణం అయ్యేలా సంబంధిత అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. అంతకుముందు చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గా నర్ర వినోద మోహన్ రెడ్డి మరియు పాలకవర్గం చే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్, వ్యవసాయశాఖ జైంట్ డైరెక్టర్ శ్రీనివాస్, సుంకర మల్లేష్ గౌడ్, పూజర్ల శంబయ్య, కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, పోకల దేవదాస్, మరగొని అంజనేయులు గౌడ్, వనమా వెంకటేశ్వర్లు, తెరటుపల్లి హనుమంతు, పందిరి శ్రీనివాసులు జడల చిన్న మల్లయ్య యాదవ్, ఏర్పుల పరమేష్, ఎద్దులపూరి కృష్ణ, కుక్కల మోహన్ తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ సాయిబాబా ఆశిస్సులు పొందాలి



*చింతపల్లి,28మే.ప్రభాతవార్త:*

ప్రతి ఒక్కరూ సాయిబాబా ఆశిస్సులు పొందాలని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.బుధవారం చింతపల్లి సాయిబాబా దేవాలయ వార్షికోత్సవ వేడుకల్లో రవీంద్రకుమార్ పాల్గొని,ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు.ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని అన్నారు.అనంతరం ఆలయకమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, దేవరకొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు టివిఎన్ రెడ్డి,పిఏపల్లి మండలపార్టీ అధ్యక్షులు వల్లపురెడ్డి,బిఆర్ఎస్ పార్టీనాయకులు ఉజ్జిని విద్యాసాగర్‌రావు,ఎల్లంకి అశోక్, బాదేపల్లి నిరంజన్,వందనపు ఆంజనేయులు,యండి ఖాలేద్,వందనపు ఆంజనేయులు,ఔసిమర్ల శ్రీనుయాదవ్,నల్ల శంకర్,ఎర్ర వెంకటయ్య,జక్కుల వెంకటయ్య,తంగేళ్ల శ్రీనివాస్, వెంకట్‌రాములు,ధన్‌రాజ్,ఆలయ కమిటీ చైర్మన్ ధనుంజయ,తడకమల్ల శ్రీనివాస్,తదితరులు ఉన్నారు.

# కార్యదర్శులు బాధ్యతాయుతంగా పని చేయాలి: ఎమ్మెల్యే బాలు నాయక్

*కొండమల్లేపల్లి,28మే.ప్రభాతవార్త:*

పంచాయతీ కార్యదర్శులు బాధ్యతాయుతంగా పని చేయాలని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని రైతువేదికలో దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని మండలాల్లో పనిచేస్తున్న ఎంపిడివోలు,పంచాయతీ కార్యదర్శులు,మల్టీపర్పస్ వర్కర్లకు పారిశుధ్యం,తడి,పొడిచెత్త సేకరణ,వర్మికంపోస్ట్ తయారీ తదితర అంశాలపై నిర్వహించిన ఒక్కరోజు అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. తడి పొడి చెత్త వేరుచేసే విధానం,వర్మికంపోస్టు తయారీ గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వానికి ప్రజలకు మద్య వారధిగా ఉండి గ్రామాలను అభివృద్ధి చేయాలన్నారు.ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రథమ బాధ్యత పంచాయతీ కార్యదర్శులదే అన్నారు.జీతం కోసం పనిచేయకుండా తమ



సొంతగ్రామంగా భావించి కార్యదర్శులు ప్రతి గ్రామాన్ని పారిశుధ్యం,పర్యావరణపరంగా అభివృద్ధి చేయాలని సూచించారు.అందరి ఆరోగ్యం పరిశుభ్రత కార్యదర్శులపై ఉంటుందని,రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామాలన్నింటినీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.అనంతరం నియోజకవర్గ పరిధిలో పనిచేస్తున్న ఉత్తమ పారిశుధ్య కార్మికులను సన్మానించారు. 743మంది పంచాయతీ కార్మికులకు పోస్టల్ ఇన్సూరెన్స్ మూడు సంవత్సరాలపాటు తన సొంత ఖర్చులతో చేయించి,ప్రతి కార్మికునికి రూ.1లక్ష ప్రమాదబీమా కల్పిస్తామని హామీ ఇచ్చారు.మండల అభివృద్ధి ప్రధాత శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకోసం అవసరమైన గౌజ్‌లు,యూనిఫారం,శానిటరీ వస్తువులను తనవంతుగా మరోసారి అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎల్‌పివో శంకర్‌నాయక్,పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఏ సిరాజ్‌ఖాన్,మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ డా.వేణుధర్‌రెడ్డి,నాయిని మాధవరెడ్డి,మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేభశ్వర్లు,మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి,జెడ్పీటిసి సలహాదారుడు యుగేందర్‌రెడ్డి,

మాజీ ఎంపిటిసి జగన్,కిన్నర హరికృష్ణ,కొర్ర రాంసింగ్,అబ్బనబోయిన శ్రీను,ఎంపిడివో బాలరాజురెడ్డి,పంచాయతీ కార్యదర్శులు డాకునాయక్,జైహింద్‌రెడ్డి,రాంచంద్రం,గిరిజ,ధరణి,మల్టీపర్పస్ వర్కర్లు,పంచాయతీ కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తిరంగా యాత్ర



*రాజాపేట మే 28 ప్రభాతవా ర్త*

భారత సైనికుల పోరాటాన్ని కీర్తిస్తూ వీర సైనికులకు నివాళులర్పిస్తూ రాజపేటలో బుధవారం రాత్రి తిరంగా యాత్ర ఘనంగా సాగింది. స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి, రిటైర్డ్ ఎంఈఓ బల్ల దామోదర్ బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ లు జాతీయ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. బిజెపి జిల్లా మహిళా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి చంద్ర, మాజీ ఎంపీటీసీ దాచేపల్లి రాజు, మైనారిటీ సంఘం అధ్యక్షులు తయ్యాబలి, మేకల రమేష్ , మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రధాన వీధుల గుండా జాతీయ జెండాలు పట్టుకొని ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, పద్మశాలి కులస్తులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, వర్తక వ్యాపారులు, అన్ని పార్టీల నాయకులు, దేశ అభిమానులు, యువకులు, గ్రామీణ వైద్యులు, మహిళలు స్వచ్ఛంద కార్యకర్తలు, ముస్లిం మైనారిటీలు వివిధ ఆలయాల నిర్వాహకులు అర్చకులు వివిధ పార్టీల అనుబంధ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ప్రాణాలర్పించిన వీర సైనికులను ప్రాణ త్యాగాన్ని కొనియాడుతూ పోరాటం చేసిన భారత సైనికులకు జేజేలు పలుకుతూ జాతీయ ఐక్యతను చాటి చెబుతూ నినాదాలు చేశారు. సుభాష్ చంద్రబోస్ మహాత్మా గాంధీ అంబేద్కర్ నెహ్రూ ఇందిరాగాంధీ విగ్రహాల కూడల మీదుగా కొనసాగింది.

# ఇందిరమ్మ ఇండ్ల పైలెట్ ప్రాజెక్టు నిర్మాణాలు ప్రారంభం

*చండూరు రూరల్,28మే.ప్రభాతవార్త:*

చండూరు మండలంలోగల ఉడతలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల పైలెట్ ప్రాజెక్ట నిర్మాణాలు ప్రారంభమయ్యాయని ఎంపిడివో బండారు యాదగిరి తెలిపారు.బుధవారం ఆయన స్థానికంగామాట్లాడుతూ గ్రామానికి మొత్తం 65ఇండ్లు మంజూరు అయ్యాయని,వాటిలో 18ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయని తెలిపారు.వీటిలో 12 ఇళ్లు బేస్మెంట్ స్థాయిలో ఉన్నాయని,ప్రతి ఇంటికి లక్ష రూపాయలు మంజూరు అయ్యాయని అన్నారు.మిగిలిన 47ఇండ్ల నిర్మాణాలు త్వరలో



ప్రారంభమవుతాయన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకంకింద రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఇంటికీ 5లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తుందని,ఆ నిథులు దశలవారిగా విడుదల అవుతాయన్నారు.బేస్మెంట్ దశలో లక్ష, లెంటల్ స్థాయికి ఒక లక్ష,స్లాబ్ దశకు రెండు లక్షల రూపాయలు,ఇంటి నిర్మాణం పూర్తయ్యాక ఒక లక్ష రూపాయలను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.ఇంటి నిర్మాణం విస్తీర్ణం 400 నుండి600 చదరపు అడుగులమద్య ఉండాలని ప్రభుత్వం సూచిస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతంచేయడానికి ప్రభుత్వం మలేషియా టెక్నాలజీని ఉపయోగించి 15రోజుల్లో ఇళ్లను నిర్మించే ప్రయత్నాలు చేస్తుందని అన్నారు.ఈ టెక్నాలజీ నిర్మాణ ఖర్చులను తగ్గించడంలో సహాయ పడుతుందని,ఈ గ్రామంలో ఇంద్ర మహిళ పథకం అమలు ప్రారంభమై పేదల సొంతింటికలను నెరవేర్చడంలో ముందడుగు వేసిందని ఎంపిడివో బండారు యాదగిరి తెలిపారు.

## యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

*గట్టుప్పల్,28మే.ప్రభాతవార్త:*

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని గట్టుప్పల్ ఎస్ఐ గుత్త వెంకట్‌రెడ్డి సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మంచి చెడు తెలియజేసే వయస్సులో యువత నిజమైన మార్గాన్ని ఎంచుకుంటే,వారు నిర్ధేశించిన లక్ష్యాలను సాధించి, గొప్పస్థానాలకు చేరగలుగుతారని అన్నారు.చెడు అలవాట్ల అలవర్చుకోవద్దని,ముఖ్యంగా మత్తుపదార్థాలవాడకంపై ఆయన తీవ్ర ఆవేధన వ్యక్తం చేశారు.యువత చెడు అలవాట్లవైపు ఆకర్షితులైతే ఆ ప్రభావం కేవలం వ్యక్తికి మాత్రమేకాదు,తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులందరికీ బాధను కలిగిస్తుందన్నారు.డ్రగ్స్ వాడకంవల్ల ఆరోగ్యంపై,కుటుంబంపై భవిష్యత్‌పై ఏర్పడే తీవ్ర పరిణామాల గురించి యువతకు అవగాహన కల్పించాలన్నారు.నేటి టెక్నాలజీ ప్రభావంతో చిన్నవయసులోనే సెల్‌ఫోన్‌ల వాడకం పెరిగిందని,దీనివల్ల ఆలోచనాశైలి మారిపోతుందని తెలిపారు.పిల్లలకు సెల్‌ఫోన్ వాడకాన్ని పరిమితి వరకు నియంత్రించడం, తల్లిదండ్రుల పర్యవేక్షణ ఎంతో అవసరమని ఎస్ఐ స్పష్టం చేశారు.ఇలాంటి సందేశాలు యువతలో చైతన్యం కలిగించి,సమాజాన్ని మంచి మార్గంలో నడిపించగలవని ఎస్ఐ వెంకట్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# మండల మహాసభను విజయవంతం చేయాలి

*కొండమల్లేపల్లి,28మే.ప్రభాతవార్త:*

మండల పరిధిలోని చెన్నమనేనిపల్లిలో నేడు జరిగే మండల మహాసభను విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు.కేంద్రం ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్పోరేట్ సంస్థలకు కొమ్ముకాస్తుందని,ప్రభుత్వం రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. పార్టీ 100 సంవత్సరాలనుండి పేద బడుగు,బలహీన వర్గాల అభివృద్ధికోసం పోరాడుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలతోపాటు అన్ని హామీలను అమలు చేయాలని ఇందిరమ్మ ఇండ్లతోపాటు రాజీవ్ వికాసంలో నిరుపేదలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన ప్రకటలో కోరారు.

## వరంగల్ సన్మాన సభకు భారీగా తరలిరండి

మిర్యాలగూడ. మే 28 ప్రభాతవార్త

. మాదిగరిజర్వేషన్ పోరాట సమి తి ( ఎమ్మార్పీఎస్ ) వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సన్మాన కార్యక్రమం విజయవంతంచేయాలని ఎంఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి మచ్చ ఏడుకొండలు అన్నారు. బుధవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ దళిత జాతి ముఖ్యంగా మాదిగల, మాదిగ ఉపకులాల సంక్షేమం, ఎస్సీ వర్గీకరణ కొరకు గత మూడు దశాబ్దాలుగా అవిశ్రాంత పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగ కు కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన పద్మశ్రీ అవార్డు అందుకున్న అనంతరం మొదటిసారిగా వరంగల్ పట్టణానికి ఈ నెల 31న విచ్చేస్తున్నందున, ఎమ్మార్పీఎస్, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,



ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు చెందిన నాయకులం దరూ ఈ కార్యక్రమానికి భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఆయన వెంట జిల్లా అధికార ప్రతినిధి మడుపు శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్చార్జి సంద్ర నాగరాజు, చింత మధు, గంధం సల్మాన్, చైతన్య, సురేష్, సుధాకర్, సూరయ్య తదితరులున్నారు.

## బస్టాండ్ ఆధునికికరించాలి

మిర్యాలగూడ. మే 28 ప్రభాతవార్త



మిర్యాలగూడ బస్టాండ్ ఆధునికీకరించాలని బీసీ జేఏసీ కో కన్వీనర్ మురళి యాదవ్ అన్నారు. ఈ మేరకు బుధవారం డిప్యూటీ సూపరింటెండెంట్ యాదగిరి, భారతి లను కలిసి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. బస్టాండ్ లో తాగనీరు ఫ్యాన్ లు లేవన్నారు. స్లాబ్ పెచ్చులూడి ప్రయానికులు గాయాల పాలయ్యారని. వర్షం నీరు నిలిచి రాకపోకలకు అసౌకర్యం కలుగుతుందని ఆరోపించారు. తక్షణమే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పూర్తి స్థాయి మరమ్మతులు చేసి మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ మహిళా సంక్షేమ కార్యదర్శి బంటు కవిత, సురేష్ యాదవ్, కిరణ్. ప్రవీణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్టీ లకు 25శాతం రిజర్వేషన్ అమలు చెయ్యాలి

మిర్యాలగూడ. మే 28 ప్రభాతవార్త



ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 25శాతం సీట్లు కేటాయించాలని టి.ఆర్.జి.ఎస్ వ్యవస్థాపకులు ధీరావత్ రవి నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకుబుధవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసి మాట్లాడారు. జూన్ 12 నుంచి ప్రారంభమయ్యే 202526 విద్యా సంవత్సరంలో విద్య హక్కు చట్టం 2009 అమలు చేసేలా ప్రభుత్వం విద్యాశాఖ ఉన్నతాధికారులకు ఆదేశాలను జారీ చేసి అమలు పరిచే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా కార్యదర్శి ధీరావత్ శ్రీను నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనావత్ శ్రీను నాయక్, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ధీరావత్ శీను నాయక్, ఉపాధ్యక్షులు నాగు నాయక్, కార్యదర్శి నరేష్ నాయక్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పనితీరు బాగలేకపోతే చర్యలు తప్పవు



మిర్యాలగూడ. మే 28 ప్రభాతవార్త మున్సిపాలిటిలో పనిచేసే అధికారులు , సిబ్బంది పనితీరు బాగలేకపోతే చర్యలు తప్పవని ప్రత్యేక అధికారి అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు .అధికారుల పనితీరు , సిబ్బంది విధి నిర్వహణ లపై కమీషనర్ యూసుఫ్ ను అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీలో విధులకు సక్రమంగా రాని టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సోమయ్యను రాష్ట్ర టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ కు సరెండర్ చేసినట్టు తెలిపారు. పూర్తి స్థాయిలో పని చేసే టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ను నియమించాలని డైరెక్టర్ ను కోరినట్టు తెలిపారు. అదేవిధంగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు సుబ్రహ్మణ్యం, నరేందర్, వెంకట్ లకు షో కాస్ నోటీస్ ఇచ్చినట్టు పేర్కొన్నారు . కార్యాలయంలో పని చేసే ముగ్గురికి సెక్షన్ లు మార్చినట్టు, మెమో ఇచ్చినట్టు తెలిపారు. సక్రమంగా విధులు నిర్వహించనీ వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మున్సిపల్ ప్రత్యేక అధికారిగా పదవి బాధ్యతలు చేపట్టడంతో ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో కమిషనర్ ఎండీ.యూసుఫ్, డిఇఇ వెంకన్న, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి, టిపిఎస్ అంజయ్య సత్కరించారు.

## ఎన్టీఆర్ స్ఫూర్తితో యువత పనిచేయాలి

త్రిపురారం. ప్రభాతవార్త:




తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలు బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి పేదలకు మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు సబ్బు బలరాంరెడ్డి మాట్లాడుతూ పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా అనేక సంస్కరణలు చేపట్టి పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఎన్టీఆర్ కి దక్కిందన్నారు. తెలుగు ప్రజల ఆత్మ ప్రతీకకు నిదర్శనమైన ఆయన జీవితం పలువురికి స్ఫూర్తిదాయకమన్నారు. పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యంతో పాటు పటేల్, పట్వారి వ్యవస్థను రద్దుచేసి అనేక మార్పులతో "సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు" అనే సిద్ధాంతంతో పనిచేసి అందరి మన్ననలు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో కంటిపూడి రామారావు, తుమురుగో టి వెంకన్న, గోగుల వెంకన్న తదితరులున్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు.

పినపాక ప్రభాత వార్త,మే 28.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు,విశ్వవిఖ్యాత నందమూరి తారకరామారావు 102వ జయంతి వేడుకలు మండల వ్యాప్తంగా టిడిపి శ్రేణులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని జానంపేట గ్రామంలో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద అయన జయంతిని సందడిగా జరుపుకున్నారు. అనంతరం టిడిపి మండల మాజీ కార్యదర్శి ధర్మరాజుల శంకర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ ఇప్పటికీ తెలుగు ప్రజల హృదయాల్లో సజీవంగా ఉన్నారన్నారు.అన్ని దేవతా రూపాల్లోనైనా ఆయనే ఉన్నారన్నారు. రాజకీయ నాయకుడుగా పేదల పెన్నిధిగా నిలిచారని అనేక సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలలో చిరస్థాయిగా నిలిచిపోయారని ఆయన సేవలను కొనియాడారు.



# మిర్యాలగూడ వార్త

## వరంగల్ సన్మాన సభకు భారీగా తరలిరండి

మిర్యాలగూడ. ప్రభాతవార్త.

మాదిగరిజర్వేషన్ పోరాట సమి తి ( ఎమ్మార్పీఎస్ ) వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సన్మాన కార్యక్రమం విజయవంతంచేయాలని ఎంఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి మచ్చ ఏడుకొండలు అన్నారు. బుధవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ దళిత జాతి ముఖ్యంగా మాదిగల, మాదిగ ఉపకులాల సంక్షేమం, ఎస్సీ వర్గీకరణ కొరకు గత మూడు దశాబ్దాలుగా అవిశ్రాంత పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగ కు కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన పద్మశ్రీ అవార్డు అందుకున్న అనంతరం మొదటిసారిగా వరంగల్ పట్టణానికి ఈ నెల 31న విచ్చేస్తున్నందున, ఎమ్మార్పీఎస్, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు చెందిన నాయకులం దరూ ఈ కార్యక్రమానికి భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఆయన వెంట జిల్లా అధికార ప్రతినిధి మడుపు శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్చార్జి సంద్ర నాగరాజు, చింత మధు, గంధం సల్మాన్, చైతన్య, సురేష్, సుధాకర్, సూరయ్య తదితరులున్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



. మిర్యాలగూడ. మే 28 ప్రభాతవార్త:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు102 వ జయంతి వేడుకలను బుధవారం మిర్యాలగూడ పట్టణ పార్టీ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ "సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు" అనేస్ఫూర్తితో ప్రజారంజకమైన ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల గుండెల్లో కొలువైన మహానుభావుడు ఎన్టీఆర్ అన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యంతో పాటు పటేల్, పట్వారి వ్యవస్థ రద్దు తదితర విప్లవాత్మకమైన మార్పులతో అవినీతి రహిత పాలన ను అందించి ఎందరికో స్ఫూర్తిదాయకమైన ఆయన సేవలను అందరూ స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకుడు నసీరుద్దీన్ బాబా, చావల వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర నాయకులు ఉప్పలపాటి గోపాలకృష్ణ, రాష్ట్ర వాణిజ్యసెల్ నాయకులు ఏచూరి అనంతరాములు, దళిత విభాగం రాష్ట్ర నాయకులు నూకవంగ కాశయ్య, రాష్ట్ర తెలుగు రైతు నాయకులు బొంగరాల మట్టయ్య, రాష్ట్ర విద్యార్థి విభాగపు నాయకులు మచ్చ సైదులు, రావిరాల నాగేందర్, అనుముల సైదులు, పొ నుగోటి వెంకటేశ్వర్ రావు, కస్తూరి సత్యనారాయణ, మాధవరెడ్డి రమేష్ నాయక్,కాంతా చారి గణేష్ తదితరులున్నారు.

# సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం తప్పదు



**హుజూర్‌నగర్ టౌన్,మే28,ప్రభాతవార్త:** రాష్ట్రంలో పెన్షనర్ల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుంటే ప్రభుత్వంపై ఉద్యమం కు సిద్ధమని జిల్లా పెన్షనర్ల సంఘం అధ్యక్షులు నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం పట్టణంలో రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో పెన్షనర్ల సామూహిక జన్మదిన వేడుకలు నిర్వహించారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల ఐదు డిఏలు పెండింగ్ లో ఉంచటం సిగ్గుచేటు అన్నారు.ప్రభుత్వ ఉద్యోగులు బేసిక్ లో ఒక శాతం సొమ్ము చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నా ప్రభుత్వం వారికి హెల్త్ కార్డులు ఇవ్వడానికి ఎందుకు వెనుకడుగు వేస్తుందో చెప్పాలని కోరారు. ప్రతి నెల పెన్షనర్ల జన్మదిన వేడుకలు హుజూర్‌నగర్ పట్టణంలో నిర్వహించటం చాలా గొప్ప విషయం అన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు, పెన్షనర్లు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని ఒంటరితనాన్ని వీడనాడాలన్నారు. పెన్షనర్ల సంఘం గౌరవ అధ్యక్షుడు అంకటి అప్పయ్య మాట్లాడుతూ వచ్చేనెల పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో రైతుల సమస్యలపై రైతుసదస్సు నిర్వహించాలని కోరారు. పెన్షనర్లకు సొంత భవనం ఉండటం వల్ల అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న పెన్షనర్లు ఎం.బి.దేవదానం, పోలిశెట్టి మోహన్ రావు ఉషా, రవికుమార్, కే రాజారత్నం, పురుషోత్తం, ఆర్.నరసయ్య, కే ధనములను పూలమాలలు శాలువాల, మెమొంటో లతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షులు చెన్న సోమయ్య అధ్యక్షత వహించగా పెన్షనర్ల సంఘం నాయకులు కొప్పుల వీరారెడ్డి, ఎం ఎస్ ఎన్ రాజు, మొయినుద్దీన్, లక్ష్మారెడ్డి, ధర్మోరి వెంకటేశ్వర్లు, తాటి ప్రభాకర్ రెడ్డి, ఉసాపురుషోత్తం, లలిత, రామలక్ష్మి,థెరిసా, కోట య్య, జక్కుల వెంకటేశ్వర్లు, వేముల వెంక టేశ్వర్లు, లక్ష్మయ్య, పి ఎల్ ఎన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త

## ఘనంగా ఎన్‌టిఆర్ జయంతి ఉత్సవాలు



**నేరేడుచర్ల, మే 28 ,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు దివంగత ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102 జయంతి ఉత్సవాలను నేరేడుచర్లలో కాకతీయ కమ్మసంఘం, ఎన్‌టిఆర్ అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, బాణసంచాకాల్చి కేక్ కట్ చేసి అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్,ఎన్‌టిఆర్ అభిమానులు చావా వీరభద్రరావు కొణతం ఆదిరెడ్డి,తాటికొండ శ్రీరామ్‌రెడ్డి,కొదమగుండ్ల నగేష్ ,నిమ్మగడ్డ సుబ్బారావు, కుంకుమోహన్‌రావు,చెరుకుమల్లి కిషోర్,కట్టవెంకటరెడ్డి,నాగండ్ల వెంకటేశ్వర రావు, అల్లు నాగభూషణం,అరిబండి కిరణ్,యారావ సురేష్, కుంకు చిన్నయ్య, మాశెట్టి సైదయ్య ,చెరుకుపల్లి రవి, కుంకు రాజేష్ కుమార్, రావులపల్లి రోశయ్య, మన్నెంబాలకృష్ణ, నరేందర్ రెడ్డి, ఆకుల జగతయ్య, కోవి సుబ్బారావు, ఇనుపాల పిచ్చిరెడ్డి, బోళ్ల అంకయ్య, నాగే శ్వరరావు, వెంకటేశ్వరరావు, గుమ్మడపు నాగేశ్వరరావు, దీప్లా నాయక్ పాల్గొన్నారు.

## వృద్ధురాలి సమస్యను పరిష్కరించిన ఎస్సై



**గరిడేపల్లి, మే 28, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని గరిడేపల్లి కి చెందిన పిన్నపురెడ్డి రంగమ్మ అనే వృద్ధురాలు సమస్యను ఎస్ఐ చలికంటి నరేష్ వెంటనే పరిష్కరించారు. గరిడేపల్లి గ్రామానికి చెందిన పిన్నపురెడ్డి రంగమ్మ తన మనవళ్లు తనకు చెందిన ఇంటిస్థలంలో ఇల్లు కట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఈ వయసులో తాను ఆపే ప్రయత్నం చేయలేకపోతున్నానని తన సమస్యను పరిష్కరించాలంటూ తోపుడు బండిపై పోలీస్‌స్టేషన్ కు ఫిర్యాదు చేసేందుకు వచ్చింది. నడవలేని స్థితిలో ఉన్న రంగమ్మ తోపుడు బండిపై పోలీస్ స్టేషన్ కి వచ్చిన విషయాన్ని గమనించిన ఎస్సై నరేష్ ఆమె దగ్గరికి వెళ్లి సమస్యను తెలుసుకుని లిఖితపూర్వక ఫిర్యాదును తీసుకుని ఇంటి స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నం చేస్తున్న వారిని పిలిచి సమస్యను పరిష్కరించారు. ఈ వయసులో ఆమెను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయవద్దని ఆమె మనవళ్లకు, బంధువులకు ఎస్ఐ సూచించారు. మళ్లీ ఏదైనా సమస్య తలెత్తితే తనకు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని నేను స్వయంగా వచ్చి సమస్యను పరిష్కరిస్తానని ఆమెకు హామీ ఇచ్చారు. వృద్ధురాలు సమస్యను తెలుసుకొని ఆమె వద్దకు వచ్చి ఫిర్యాదు తీసుకొని సమస్యను పరిష్కరించిన ఎస్సై అనుసరించిన తీరును స్థానికులు అభినందించారు.

## ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని రాణించాలి



**హుజూర్‌నగర్ టౌన్, మే 28,ప్రభాతవార్త:** విద్యార్థులు,నిరుద్యోగ యువత జీవితంలో స్థిరపడడానికి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు కృషి చేయాలని హుజూర్‌నగర్ సిఐ జీ. చరమందరాజు, కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావులు అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలో ఉద్యోగ అవకాశాలు కోసం యువతి యువకులు ప్రిపరేషన్ కోసం ప్రత్యేక వసతులు తో హైటెక్ యాజమాన్యం ఏర్పాటు చేసిన ఏసీ,నాన్ ఏసి, ఇంటర్నెట్ సౌకర్యం, ఉన్న స్టడీ సెంటర్ ను వారు ప్రారంభించి మాట్లాడుతూ నిర్వాహకులు ఎంతో దూరదృష్టితో ఆలోచించి ప్రభుత్వం ఇచ్చే ఉద్యోగ పోటీ పరీక్షల ప్రిపరేషన్ కోసం నిరుద్యోగ యువతి, యువకులకు అన్నీ వసతులతో స్టడీ సెంటర్లను ఏర్పాటు చేయటం చాలా అభినందనీయమని అన్నారు.ప్రభుత్వం నుంచి పోలీస్, ఎస్సై ఉద్యోగాల కోసం నోటిఫికేషన్ రాగానే త్వరలో ఉచిత శిక్షణ అందించేందుకు కృషి చేస్తానని సిఐ జి చరమందరాజు విద్యార్థులకు, యువతకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్సై జి ముత్తయ్య,జక్కుల మల్లమ్మ పి. లింగస్వామి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్‌టిఆర్ జయంతి



**మేళ్లచెరువు,మే28,ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్ టి ఆర్ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు, ఎన్.టి.ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కందుల సురేష్‌చౌదరి, బండారుపల్లి రామకృష్ణ, గజ్జల వెంకటేశ్వర్‌రెడ్డి, వక్కవరపువీరభద్రరావు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి




**మేళ్లచెరువు మే 31 ప్రభాతవార్త** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మేళ్లచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సీతామహాలక్ష్మి, యోగ గురువు నరసింహారెడ్డిలు అన్నారు. బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యోగ ఉత్సవాల్లో భాగంగా మొక్కలు నాటిన సందర్భంగా మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ తోనే వాతావరణ సమతుల్యత ఏర్పడి ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ దుకాణాలలోనే విత్తనాలు కొనుగోలు చేయాలి



**నేరేడుచర్ల,మే28,ప్రభాతవార్త:** లైసెన్స్ పొందిన దుకాణాలలోనే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలని నేరేడుచర్ల తహసిల్దార్ సురగి సైదులు, ఎస్ ఐ రవీందర్, వ్యవసాయ అధికారి జావేదులు అన్నారు, బుధవారం స్థానిక జయలక్ష్మి ఫర్టిలైజర్ షాప్ ను తరికి చేసిన సందర్భంగా మాట్లాడుతూప్రస్తుతం దుకాణంలో ఎటువంటి విత్తన నిల్వలు లేవని , విత్తనాలకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్ల ను తనిఖీ చేసినట్లు తెలిపారు, నకిలీ విత్తనాలు ఎవరైనా నమ్మితే సమాచారం ఇవ్వాలని సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లు గుర్తించినట్లయితే వారి మీద చట్టపరంగా చర్యలు తీసుకొని పీడీ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## అయ్యప్ప దీక్ష ప్రచార సమితి మజ్జిగ పంపిణీ



**నేరేడుచర్ల,మే 28, ప్రభాతవార్త:** అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో బుధవారం నేరేడుచర్ల లో అయ్యప్ప స్వామి గురు స్వాములమజ్జిగ పంపిణీని ఎస్ఐ రవీందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి రాష్ట్ర సభ్యులు చిన్నపల్లి శ్రీను గురుస్వామి మాట్లాడుతూ నాలుగు రాష్ట్రాల అయ్యప్ప గురు స్వాములు భక్తులు అందరూ కూడా 100 మాటలు మాట్లాడే దానికంటే ఒక ఆచరణ ముఖ్యమని అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వ్యవస్థాప అధ్యక్షులు రాజేష్ పాండే గురుస్వామి పిలుపు మేరకు నేడు ఏకకాలంలో మధ్యాహ్నం 12 గంటలకు మజ్జిగ పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రతి నెల అయ్యప్పస్వామి జన్మ నక్షత్రం ఉత్తర నక్షత్రం సందర్భంగా సూర్యాపేట జిల్లాలో ఉన్నటువంటి గురు స్వాములు అందరూ ఒక సేవ కార్యక్రమం మజ్జిగ అన్నదానం పడిపూజ తదితర కార్యక్రమాలు చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ ధర్మకర్త కొణతం కృష్ణారెడ్డి , చిట్యాల శీను, గాసుగు బండ వెంకటేశ్వర్లు ,తురక వెంకటేశ్వర్లు,యడవల్లి సత్యనారాయణ రెడ్డి , అవి రెండ్ల కృష్ణ ,జొన్నలగడ్డ సైదులు, యడవల్లి వెంకటరెడ్డి, యారావ సురేష్, కుంకు మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని డీజే వాహనం సీజ్

**నేరేడుచర్ల, మే 28, ప్రభాతవార్త:** నేరేడుచర్లలో మంగళవారం రాత్రి స్థానిక రామాపురం రోడ్ లో ఎటువంటి అనుమతి లేకుండా అధిక సౌండ్ తో డీజే పెట్టి శబ్ద కాలుష్యానికి పాల్పడిన ఏపీ 20 వై 8173 నెంబర్ గల డీజే వాహనాన్ని సీజ్ చేసి డ్రైవరు యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రవీందర్ బుధవారం తెలిపారు.అనుమతులు లేకుండా డీజే కార్యక్రమాలను నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయాలి





**తుర్కపల్లి, మే 28 ప్రభాతవార్త**

జూన్ 6వ తేదీన తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పరిధిలో నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డిఓ కృష్ణారెడ్డి లతో కలిసి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో రాష్ట్రం వెనుకబడిందని, యాదగిరిగుట్ట అభివృద్ధి, ఆలేరు నియోజకవర్గ పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్లు హాజరవుతున్నారని తెలిపారు .తెలంగాణ అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతుందని, మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని సోనియాగాంధీ అందిస్తే గత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదాయం గల రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని అన్నారు. నియోజకవర్గం ఎలాంటి అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేయలేదని అన్నారు. గంధ మల్ల ప్రాజెక్టు గత ప్రభుత్వంలో 9.8 టీఎంసీలు అనంతరం 4.8 టీఎంసీలు అని చెప్పి మాటలతోటే కాలం గడిపారని, కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వము అని నిరూపించుకోవడానికి గంధ మల్ల రిజర్వాయర్ను 1.4 టిఎంసీలతో ఆరు నుండి 700 కోట్ల వ్యయంతో నిర్మించే ప్రాజెక్టుతో 12 మండలాలను సస్యశ్యామలం చేయడం కోసం ఆరు తారీఖున ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తున్నట్లు తెలిపారు. తుర్కపల్లి మండలం తో పాటు చుట్టుపక్కల మండలాల్లో ఎస్సీ, ఎస్టీలు అధికంగా ఉంటారని అందుకోసం 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవనానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. యాదగిరిగుట్టలో 25 కోట్ల రూపాయలతో వేద పాఠశాలను, కొత్తగా ఏర్పడిన మోటకొండూరు మండలంలో మూడు ప్రభుత్వ భవనాలకు ఎమ్మార్వో ,ఎంపీడీవో, పోలీస్ స్టేషన్ భవనాలకు 15 కోట్లతో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. కొలనుపాక బ్రిడ్జ్ నిర్మాణానికి 7.5 కోట్లతో, కాల్వపల్లి బ్రిడ్జికి 7.5 కోట్లతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వం మెడికల్ కాలేజ్ అని చెప్పి ఐదేళ్లు గడిచిన ఇంతవరకు స్థలాన్ని చూడలేదని, నిధులు కేటాయించలేదని కాంగ్రెస్ ప్రభుత్వంలో యాదగిరిగుట్ట ప్రాంతంలో 20 ఎకరాల్లో 170 కోట్లతో మెడికల్ కాలేజ్ ఏర్పాటుకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. 10 కోట్ల రూపాయలతో గోదాముల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు, నియోజకవర్గంలో సుమారు 1500 కోట్ల రూపాయలతో పలు పనులకు శంకుస్థాపన చేయనున్నట్టు తెలిపారు. ఆలేరు అన్ని విధాలుగా అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి సభకు 50 వేల మందితో సభను విజయవంతం చేయాలని అన్నారు .అందుకోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి ,నాయకులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సాగు ఖర్చులు తగ్గించుకోవ డంపై అవగాహన సదస్సులు

**మోటకొండూర్ మే 28 ప్రభాతవార్త**

తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసేందుకు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఖరీఫ్ సీజన్ సమీపిస్తోన్న తరుణంలో తొలిసారిగా రైతుల వద్దకే శాస్త్రవేత్తలను పంపిస్తోంది. ఖిరైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు కార్యక్రమం పేరుతో పంటల సాగులో మెళకువులు, సహా అనేక సూచనలు సలహాలు ఇస్తున్నారు అందులో భాగంగా మండల కేంద్రంలోని బుధవారం బస్టాండ్ ఆవరణలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ అధికారులు యాదగిరిగుట్ట డివిజన్ వ్యవసాయ సహాయ సంచారకురాలు శాంతి నిర్మల, ఏవో రమాదేవి, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు, డి ఏ టి టి సెంటర్ సైంటిస్ట్ డా. అనిల్ కుమార్,బి రాజు, మధు శేఖర్ విద్యార్థినులతో కలిసి రైతు సదస్సులు నిర్వహించారు ఈ సందర్భంగా శాంతి నిర్మల మాట్లాడుతూ వర్షాకాలం ఈ సారి ముందుగానే మొదలైంది. ప్రతిసారి మాదిరిగానే రైతులు తమ పొలాలను చదును చేస్తున్నారని అందులో భాగంగా. నకిలీ విత్తనాలు, మోతాదుకు మించి ఎరువులు వాడకుండా రైతులకు ఆదాయం పెంచే మార్గాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమాన్ని మే 5న ప్రారంభించారు జూన్ 13 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ప్రధానంగా ఐదు అంశాలపై రైతులకు సూచనలు ఇచ్చారు అనంతరం ఇందులో భాగంగా సుస్థిర వ్యవసాయ పద్ధతులు, పంటల మార్పిడి, ఎరువులు, పురుగు మందులు తగ్గించడం, సాగునీటి ఆదా, పర్యావరణ పరిరక్షణ, ఇతర సామాజిక అంశాలపై రైతులను చైతన్య పరిచారు సాగు ఖర్చులు తగ్గించుకోవడం, నాణ్యమైన విత్తనాల ఎంపిక, రసాయ ఎరువులు, క్రిమిసంహారక మందుల వినియోగం రైతులకు శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు సలహాలు సూచనలు ఇచ్చారు అనంతరం ఏ డి ఏ శాంతి నిర్మల ను శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధన, విస్తరణ సంఘం సభ్యులు మంతపురి యాదగిరి, పశు వైద్యాధికారి సంతోష్ కుమార్, ఏ ఈ ఓ లు, సురేష్ ,వెంకటేష్, శివాని, రైతులు ఐలయ్య, మల్లయ్య, సిద్ధారెడ్డి, రామకృష్ణ, రైతులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు

### రాజీవ్ యువ వికాసంలో గిరిజనులకు ప్రాధాన్యత కల్పించాలి

**రాజాపేట మే 28 ప్రభాతవార్త**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుద్యోగ యువకులకు మంచి ఉపాధి కల్పించాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ రాము్జి నాయక్ అన్నారు. బుధవారం ఆయన రాజపేటలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దృఢ సంకల్పంతో చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని అందరూ స్వాగతించదగిన పథకమని ఈ పథకంతో నిరుద్యోగ యువకులు నేర్చుకున్న వృత్తిని ఈ పథకం ద్వారా తమ వ్యాపారాన్ని మరింత మెరుగు పరుచుకోవడానికి ఈ పథకం వారికి సహాయపడుతుందని అన్నారు . గిరిజనులకు కుల వృత్తి లేక ఇబ్బందులుపడుతున్నారు. గిరిజనుల పట్ల దయ తలచి జిల్లాలోని ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, కుంభం అనీల్ కుమార్ రెడ్డి లు రాజ్ గోపాల్ రెడ్డి, మందుల సామెల్ లు జిల్లా అధికారులు మండల అధికారులు మండల నాయకులు అందరూ సహకరించి ఎస్టీలకు అత్యధికంగా ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు

## బీరప్ప పండుగలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**రాజాపేట మే 28 ప్రభాతవార్త**



రాజాపేట మండలం చల్లూరు గ్రామంలోని బీరప్ప స్వామి కామావతి దేవి, చౌడలమ్మ తల్లి పండగ సందర్భంగా ..ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బుధవారం పాల్గొన్నారు. బీర్ల ఐలయ్యతోపాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అందేం సంజీవరెడ్డి, మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, మండల అధ్యక్షులు నెమిల మహేందర్ గౌడ్ ఇతర నాయకులు చల్లూరు గ్రామానికి వచ్చారు. ఈ సందర్భంగా గొల్ల కురుమ కుల పెద్దలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పార్టీ జిల్లా మండల నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు సందర్భంగా బీర్లకు ఘన స్వాగతం పలుకు సన్మానం చేశారు.

## ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**ఆలేరు మే 28 ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేయాలని టిడిపి మండల అధ్యక్షులు మాల్ రెడ్డి సాంబిరెడ్డి అన్నారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆలేరు పట్టణం రైల్వే గేట్ ఆవరణంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎన్టీఆర్ ఒక ఆంధ్రప్రదేశ్ కే కాకుండా భారతదేశానికి సుపరిచితుడులా నిలిచారన్నారు. అనతి కాలంలోనే దీర్ఘకాలికంగా బడుగు బలహీన వర్గాల మేలుకు ఆయన చేసిన కృషి ఎ న ల ని ద ని కొ ని య ా డా ర ు . ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు, రాచర్ల నర్సింహులు, టీ ఎన్ ఎస్ ఫ్ రాష్ట్ర కార్యదర్శి భోగ సంతోష్, పట్టణ ప్రధాన కార్యదర్శి వడ్డేమాన్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరి గుట్ట




## పంట మార్పిడి పద్ధతులను అవలంబించాలి



**తుర్కపల్లి, మే 28 ప్రభాతవార్త**

ప్తంట మార్పిడి పద్ధతులను రైతులు అవలంబించాలని వ్యవసాయ కళాశాల రాజేంద్రనగర్ శాస్త్రవేత్త డాక్టర్ అరుణ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ శాఖ సహకారంతో నిర్వహిస్తున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని తుర్కపల్లి మండలం చిన్న లక్ష్మాపురం, కోనాపూర్ గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు కూడా తమ క్షేత్రంలో పచ్చి రొట్టె పెంపకమును వివరిస్తూ జీలుగా, జనుము,పెసర మినుములు చల్లుకోవాలని అన్నారు. తర్వాత 45 రోజులకు సాగు పెట్టి పొలంలో బాగా కలియ దుండడం వలన చాలా మురిగి భూమికి పోషకాలు లభిస్తాయని అన్నారు. రైతులు పంట మార్పిడి పద్ధతులు అవిలబించాలని అలా చేయడం వలన భూసారం పెరిగి చీడపీడలు ఉధృతి తగ్గుతుందన్నారు. నీటి యజమాన్య పద్ధతులు రసాయనిక ఎరువులు వాడటం గురించి వివరించారు. యూరియాలో డి ఏ పి వాడకాన్ని తగ్గించాలని, పెట్టుబడి ఖర్చు తగ్గించాలని అన్నారు. రైతులు విత్తనాలు ఎరువులు కొనుగోలు చేసినప్పుడు రసీదులను భద్రపరుచుకోవాలని కల్తీ విత్తనాల నుండి బయటపడవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిల, డాక్టర్ హిందూధర్ రెడ్డి ,ఏఈఓ లు పృథ్వీరాజ్, రాకేష్, రైతులు బాల నరసింహారెడ్డి, ఆగభూషి, రాజు, , తిరుపతిరెడ్డి, నర్సి రెడ్డి, శీను, జహంగీర్ ,చంద్రయ్య ,కనకయ్య పాల్గొన్నారు

## బీరప్ప ఉత్సవాల్లో శంకర్‌కు ఘన స్వాగతం

**రాజాపేట, మే 28 ప్రభాతవార్త**



రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో జరుగుతున్న బీరప్ప బ్రహ్మోత్సవాలలో మంగళవారం సాయంత్రం రాష్ట్ర సర్పంచుల ఫోరం కార్యదర్శి బీర్లశంకర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ప్రత్యేకశాలువలతో సత్కరించి కృతజ్ఞతలు చెప్పిన నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దిడిగ రమేష్, సుధాకర్, కర్ణాకర్,గ్రామ పెద్దలు పలువురు పాల్గొన్నారు.

## రాజపేట టాస్కా కమిటీ ఏర్పాటు



**రాజపేట మే 28 ప్రభాతవార్త**

రాజాపేట పట్టణ టాస్క కమిటీని బుధవారం ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా ఆడెపు శ్రీశైలం, ఉపాధ్యక్షులుగా అంకతి బాలయ్య, ప్రధాన కార్యదర్శిగా కాసోజు బ్రహ్మచారి, సంయుక్త కార్యదర్శిగా గౌటే రాములు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎర్రకోకుల సత్తయ్య, కోశాధికారిగా నంగునూరి రాజా, కార్యవర్గ సభ్యులుగా బల్ల కృష్ణ, సంధిల రామచంద్రం, పబ్బోజు రాధమ్మ, రేగు ఎల్లయ్య, చామకూర ఎల్లయ్య, పుల్లంగారి లక్ష్మీనారాయణ గౌరవ సలహాదారులుగా ఆడెపు లక్ష్మీనారాయణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

## చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యం

**మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్**

*సూర్యాపేట టౌన్, మే 28, ప్రభాతవార్త:* చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యమని రాజ్యసభ మాజీ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ లో శ్రీ కృష్ణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదివి 2025 మార్చి లో జరిగిన 10వ తరగతి పరీక్షల్లో 450 మార్కులు కంటే ఎక్కువ మార్కులు సాధించిన 127 మంది యాదవ విద్యార్థులకు 4 లక్షలు నగదు పంపిణీ చేశారు. ట్రస్టు చైర్మన్ ఊర రామూర్తి యాదవ్ అధ్యక్షనా జరిగిన కార్యక్రమం లో మాజీ ఎంపి బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ నీతి నిజాయితీ గల యాదవులు విద్య, ఆర్థికంగా, రాజకీయంగా చైతన్యం కావాలని పిలుపు నిచ్చారు. విద్యార్థులు గ్రంధాలయల్లు, టీవీ ల ద్వారా విజ్ఞాన పొందాలని కోరారు. శ్రీ కృష్ణ ట్రస్టు అభివృద్ధికి కృషి చేస్తున్నారు. కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు 10వ తరగతి తరువాత 5 ఇయర్స్ కష్టపడి, ఇష్టపడి చదవాలనారు. లగ్జరీ జీవితం కావాలంటే చదువు తో నే సాధ్యమని పేర్కొన్నారు. మట్టిలో మాణిక్యాలను తీయడానికి శ్రీ కృష్ణ సేవా ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందనారు. వట్టే జానయ్య యాదవ్



మాట్లాడితూ సూర్యాపేట జిల్లా యాదవ్ విద్యార్థులకు బడుగు బలహీన వర్గాలకు నాణ్యమైన విద్యాను అందించడమే లక్ష్యంగా పని చేయాలన్నారు. శ్రీ కృష్ణ సేవా ట్రస్టు ను మరింత బలోపేతం చేయాలన్నారు. ముందుగా నకిరేకల్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ బెల్లి యాదయ్య యాదవ్ కేరిర్ గైడన్స్ అవగహన కలిపించారు. ఈ కార్యక్రమం లో ట్రస్టు సభ్యులు మర్యాద సైదులు యాదవ్, పోలెబోయిన నర్సయ్య యాదవ్, రాము యాదవ్, గొడ్డేటి సైదులు యాదవ్, కోడి సైదులు యాదవ్, మహేష్ యాదవ్, వజ్జ వీరయ్య యాదవ్, ఊర గాయత్రి యాదవ్, సుంకర బోయిన వెంకన్న యాదవ్, తూము వెంకన్న యాదవ్, శ్రీమాన్ యాదవ్, ఎల్లగాబోయిన మధు యాదవ్, గొట్టె రామయ్య యాదవ్, వెంకటేశ్వర్లు యాదవ్, తదితరులు ఉన్నారు.

## శ్రీకృష్ణ యాదవ సేవ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆర్థిక సాయం

*తిరుమలగిరి మే 28 ప్రభాతవార్త* సూర్యాపేట జిల్లా కేంద్రంలో శ్రీకృష్ణ యాదవ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లాలోని శ్రీబీశీ హైస్కూల్లో చదువుకున్న 2025 సంవత్సరం శీశీది యాదవ విద్యార్థులకు 450 నుండి 500 మార్క్స్ పైన వచ్చిన విద్యార్థులకు ట్రస్ట్ ఆధ్వర్యంలో నగదు బహుమతి మరియు ఘనంగా సన్మానించడం జరిగింది. తిరుమలగిరి మండల కేంద్రంలోని 23 మంది యాదవ విద్యార్థులకు 75000 రూపాయల యాదవ విద్యార్థులకు అందజేయడం జరిగింది. విద్యార్థులకు భవిష్యత్తులో వారి ఉన్నత చదువు చదవకోడానికి ఆర్థిక సహాయం చేస్తామని తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్నవారు శ్రీకృష్ణ యాదవ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రామ్మూర్తి యాదవ్ గారు మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, కోదాడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్, ఉమ్మడి నల్లగొండ జిల్లా దీదిలీశీ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్, పోలబోయిన



నర్సయ్య యాదవ్, కమిటీ సభ్యులు మర్యాద సైదులు యాదవ్, యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రామ్ యాదవ్, యాదవ సంఘం జిల్లా నాయకులు బొడ్డు సైదులు యాదవ్, దయా యాదవ్, ఆర్థిక నగదు ప్రోత్సాహం పొందిన విద్యార్థులు నక్క సాత్విక, కుర్ర అశ్విని, కడవ లలిత, అర్చన, నవ్య, స్రవంతి, ఏనుగుల లిఖిత, కడవ సాత్విక, వేల్పుల శ్రావ్య, కొమ్ము మణికంఠ, తోడేటి గణేష్, నాలి గణేష్, నీలం సాయి, పాల్గొన్నారు.

## ఎరువుల కొరత సృష్టించవద్దు అధిక ధరలకు అమ్మితే చర్యలు

*ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)*



ధాన్యం బస్తాలు ఎగుమతి చేయటంలో జాప్యం చేయవద్దు అని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు జాజిరెడ్డిగూడెం మండలంలోని వెల్పుచర్ల, రామన్నగూడెం, జాజిరెడ్డిగూడెంలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆకాల వర్షాలకి వడ్లు, కాంటా వేసిన బస్తాలు తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని, ఎక్కువ మంది హమాలీలను ఏర్పాటు చేసుకొని కాంటా వేయగానే వెంటనే ధాన్యం లారీలకి లోడ్ చేయాలని తెలిపారు. లారీలను సర్దుబాటు చేస్తామని సాధ్యమైనంత తొందరగా కేంద్రాలలో ఉన్న మొత్తం ధాన్యం కొనుగోలు చేసి కొనుగోలు కేంద్రాలను ముసివేయాలని సూచించారు. రైతులతో మాట్లాడుతూ రెండు మూడు రోజులలో అన్ని కొనుగోలు కేంద్రాలలో ధాన్యం పూర్తిగా కొనుగోలు చేస్తామని తెలిపారు. ఆయా కేంద్రాలలో రికార్డులను పరిశీలించి ఎన్ని లోడ్లు తరలించారు ఇంకా ఎన్ని లోడ్లకి సరిపోను ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉందని నిర్వాహకులని అడిగి తెలుసుకున్నారు. జాజి రెడిగూడెం మండలం వేల్పుచర్ల యన్ డి సీ యం నుండి 11,200 క్వింటాలు, రామన్నగూడెం పి ఏ సీ ఎస్ నుండి 10,000 క్వింటాలు, జాజిరెడ్డిగూడెం యోగనంద లక్ష్మీ నరసింహా స్వామి యం ఎ సి ఎస్ నుండి 10,676.4 క్వింటాల ధాన్యం మిల్లులకి ఎగుమతి చేయటం జరిగిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకి సరిపోను లారీలను పంపుతామని త్వరగా ధాన్యం పూర్తి చేయాలని సూచించారు. జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో గల ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం ఎరువుల దుకాణాన్ని జిల్లా అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఎరువులు మరియు విత్తనాలు స్టాక్ రిజిస్టర్స్, స్టాక్ బోర్డులు పరిశీలించారు. ఎరువులను కృత్రిమ కొరత సృష్టించి ఎమ్మార్పీ రేటు కన్నా ఎక్కువ అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని అడిషనల్ కలెక్టర్ అన్నారు. రైతులకు సరిపడే ఎరువులు, మరియు విత్తనాలను అందుబాటులో ఉంచాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, తహసీల్దార్ యాదగిరి, మండల వ్యవసాయ అధికారి గణేష్, అధికారులు, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు

*సూర్యాపేట టౌన్, మే 28, ప్రభాతవార్త* :మాజీ ముఖ్యమంత్రి, ప్రముఖ సినీ నటుడు, విశ్వ విఖ్యాత నట సార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు 102 వ జయంతిని పురస్కరించుకొని ఎన్టీఆర్ సూర్యాపేట అభిమాన సంఘం నాయకులు నేరేళ్ల మధు గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో బుధవారం జిల్లా కేంద్రంలోని నల్లాల బావి వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం కేక్ కట్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విభిన్న పాత్రలో నటుడిగా తెలుగుజాతి వారికి సుపరిచితుడని అన్నారు. ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆయన హయాంలో అనేక సంస్కరణలు, రిజర్వేషన్లు అమలు చేసి బడుగు బలహీన వర్గాలకు ఫలాలు అందేలా భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచాడని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం హర్షనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం



పార్లమెంట్ లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేలా చట్టాన్ని చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పెద్దిరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి, గోపగాని గిరిగౌడ్, కొండగడుపుల సూరయ్య, తొప్పెల్ల శ్రీరాములు, గునగంటి మధు, కారింగుల వేణు, కొండా రాజీవ్, పోలగాని ఉపేందర్, ఎలుగూరి వెంకటేశ్వర్లు, గునగంటి వెంకటేశ్వర్లు, గునగంటి కృష్ణ, తోట శ్రీను, పొదిళ్ల హరిరామ ప్రసాద్, నేరేళ్ల జానీ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త



## వివాహ వేడుకల్లో పాల్గొన్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

*సూర్యాపేట టౌన్, మే 28, ప్రభాతవార్త:*



సూర్యాపేట పట్టణంలోని మన్నెం సదాశివరెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి జోగి రమేష్ గౌడ్ కుమారుడు అంతటి కృష్ణ గౌడ్ కుమార్తె వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాజీ శాసనమండలి చైర్మన్ స్వామి గౌడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అంజద్ అలీ మాజీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి

*తిరుమలగిరి మే 28 ప్రభాతవార్త:* తిరుమల మున్సిపాలిటీలోని పదో వార్డులో ఉన్న మురికి కాలువ సమస్యను పరిష్కరించాలని సిపిఎం నాయకులు కడెం లింగయ్య కోరారు. బుధవ్వార పదో వార్డు ప్రజలు మురికి కూపంలో మునుగుతున్నారని, పదో వార్డ్ లో ఉన్న డ్రైనేజీ సమస్యను చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిర బోయిన అంజయ్య ఇంటికాడ నుండి పాల బిందెల పూలమ్మ ఇంటి వరకు డ్రైనేజీ నిర్మాణం చేయాలని అనేక దఫాలుగా మునిసిపల్ కమిషనర్ కి ఈ వార్డు ప్రజలు వినతి పత్రం ద్వారా నిరసన ద్వారా, పత్రికా ప్రకటన ద్వారా అనేక దఫాలుగా మునిసిపల్ చెప్పిన దున్నపోతు మీద వాన పడ్డ చందంగా కూడా లేదన్నారు. డ్రైనేజీ సరిగా లేక కాలువ నుండి మురికి నీరు పోక దోమలకు ఈగలకు నిలయంగా మారి దుర్వాసన వెదజల్లుతూ ఆ ప్రాంత ప్రజలు అనారోగ్యానికి గురయ్యే పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని వార్డు ప్రజలు కోరుతున్నారని చెప్పారు. సిబ్బందిని డ్రైనేజీని శుభ్రం చేయమని పంపిస్తే అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల కాలువలను సరిగా శుభ్రం చేయడం లేదని, బ్లీచింగ్ పౌడర్ చల్లడం లేదని దోమల స్ప్రే చేయడం లేదనిచెప్పారు. ప్రజలను నల్ల బిల్లులు ఇంటి పన్నులు ముక్కు పిండి వసూలు చేస్తున్నారని, పన్నుల మీద ఉన్న సోయి మునిసిపల్ అధికారులకు వీధులు బాగు చేయాలన్న ఆలోచన కూడా లేకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాల బిందెల పూలమ్మ, చిరబోయిన అంజయ్య, పాల బిందెల నరసమ్మ, కడెం సోమయ్య, పాలబిందెల మంజుల, కడెం లక్ష్మి, పాలబిందెల ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## చేతినిండా కూలీలకు ఉపాధి కల్పించాలి

*భువనగిరి ,మే 28 ప్రభాతవార్త :*

గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలు నివారించి కూలీలకు అందుబాటులో చేతినిండా పనులు కల్పించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు .ఉపాధి హామీ పథకం , స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమాల అమలుపై పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఉపాధి హామీ పథకంలో సగటు వేతనాలు, సమయానికి వేతనాల చెల్లింపు పరిస్థితుల పై ఆమె ఆరా తీశారు.ఉపాధి హామీ పథకం క్రింద నూతనంగా నిర్మించాల్సిన గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాల పనుల గుర్తింపు ప్రక్రియ మొదలగు వాటిపై సమీక్ష నిర్వహించినారు.ఈ సమీక్షలో



జిల్లా పరిషత్ సీఈఓ శోభారాణి , జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి టి. నాగిరెడ్డి , జిల్లా పంచాయతీ అధికారి సునంద , పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## యాదాద్రి జిల్లా వార్షిక ఋణ ప్రణాళిక

*భువనగిరి ,మే 28 ప్రభాతవార్త:*

యాదాద్రి భువనగిరి జిల్లాకు సంబంధించిన 2025-26 ఆర్థిక సంవత్సరపు వార్షిక ఋణ ప్రణాళిక ను జిల్లా కలెక్టర్ హనుమంతరావు జిల్లా కలెక్టరేట్ లో జరిగిన బ్యాంకర్ల సమావేశంలో అధికారికంగా ఆవిష్కరించారు. ఈ ప్రణాళికకు రూ.6,660.15 కోట్ల అంచనాతో రూపకల్పన చేశారు.ఈ మొత్తంలో రూ.5,334.80 కోట్లు 80.10 శాతం ప్రాధాన్యత రంగాలకు కేటాయించగా, రూ.1,325.35 కోట్లు అప్రాధాన్యత రంగాలకు కేటాయించడం జరిగిందన్నారు .ప్రాధాన్యత రంగాల వారీగా కేటాయింపులు:.వ్యవసాయ రంగానికి: రూ.4,284.41 కోట్లు (మొత్తం ప్రణాళికలో 64.31శాతం),.పంట రుణాల కింద 2,39 1.28 కోట్లు, వ్యవసాయ టర్మ్ లోన్ల కింద1,599.67 కోట్లు,(సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు రూ.902.67 కోట్లు, ఇతర ప్రాధాన్యత రంగాలు: రూ.147.72 కోట్లు కేటాయించినట్లు కలెక్టర్ వివరించారు .ఈ ప్రణాళిక ముఖ్యంగా వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించడం, సూక్ష్మ పరిశ్రమల వృద్ధి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వంటి లక్ష్యాలతో రూపొందించడం జరిగిందన్నారు.2024-25 సంవత్సరానికి సంబంధించిన వార్షిక క్రెడిట్ ప్రణాళిక అమలు పై సమీక్ష నిర్వహించిన కలెక్టర్ , బ్యాంకుల పనితీరునుసమీక్షించారు. డీఆర్డిఏ , సెర్ప్



ద్వారా స్వయం సహాయ సంఘాల కు రూ.651.36 కోట్ల రుణాలు మంజూరవగా, లక్ష్యం రూ.614.31 కోట్లు ఉండడంతో 106.03 సాధన నమోదైందన్నారు.కలెక్టర్ మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకం అమలులో బ్యాంకుల సహకారం అత్యంత అవసరమని పేర్కొన్నారు.రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి బ్యాంకర్ల ద్వారా దరఖాస్తుల వెరిఫికేషన్ పూర్తయిన అనంతరం, ఎంపికైన లబ్ధిదారుల జాబితా బ్యాంకులకు వచ్చిన వెంటనే ఏలాంటి ఆలస్యం లేకుండా యూనిట్లు గ్రౌండింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు..ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ నాగిరెడ్డి, ఎస్సి కార్పొరేషన్ ఈడీ శ్యామ్ సుందర్, బీసీ వెల్ఫేర్ అధికారి యాదయ్య,జిల్లా పరిశ్రమల శాఖ జీఎం రవీందర్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శివరామకృష్ణ ,ఆర్బీఐ ఏజీఎం లక్ష్మీ శ్రావ్య,నాబార్డ్ ఏజీఎం వినయ్ కుమార్ , ప్రభుత్వ అధికారులు, బ్యాంకు అధికారులు , సంబంధిత శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పట్టా దారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలి

*భువనగిరి రూరల్ మే 28 ప్రభాతవార్త*

: భువనగిరి మండలం హన్మాపురం గ్రామంలోని సర్వేనెంబర్ 87లోని 15 ఎకరాల 12 గుంటల ప్రభుత్వ భూమిని సేద్యం చేసుకుంటున్న14 దళిత (మాదిగ) కుటుంబాలకు వెంటనే పట్టాదారు పాసు పుస్తకాలు మంజూరు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా డిమాండ్ చేశారు. పట్టాదారు పాసుబుక్కుల సాధన కమిటి ఆధ్వర్యంలో బుధవారం భువనగిరి మండల తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలియజేశారు. అనంతరం తహశీల్దార్ యన్. అంజిరెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ హన్మామాపురం గ్రామంలోని సర్వేనెంబర్ 87లోని 15 ఎకరాల 12 గుంటల భూమిని గత 60 సంవత్సరాలుగా 14 దళిత కుటుంబాలు ప్రభుత్వ భూమిని సేద్యం చేసుకొని జీవనం సాగిస్తున్నారని అన్నారు.నాటి నుండి నేటి వరకు అనేకమార్లు ప్రభుత్వ అధికారులకు, స్థానిక శాసనసభ్యులకు, మంత్రులకు పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలని, సేద్యం



చేసుకున్నట్లు రికార్డులో పేర్లు నమోదు చేయాలని దరఖాస్తులు పెట్టుకొని కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా నేటికీ పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వలేదని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని నర్సింహ డిమాండ్ చేశారు. అట్టి భూమిని కొంతమంది ఆక్రమణదారులు ఆక్రమించుకుంటున్నారని భూమిని సర్వే చేసి హద్దురాళ్ళు ఏర్పాటు చేయాలని నర్సింహ కోరారు. ఈ కార్యక్రమంలో జియంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ్మా , తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, పట్టాదారు పాసుబుక్కుల సాధన కమిటీ కన్వీనర్ మూడుగుల బాల్ రాజు, కో కన్వీనర్ మూడుగుల పరమేష్, సాగుదారులు మూడుగుల బాల్ నర్సింహ, మూడుగుల రమేష్ , మూడుగుల ఉపేందర్, బుచ్చాల కొండలు, బండారి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా స్వామి వారి నిత్య కళ్యాణ మహోత్సవం

### ఒక వంద ఎనిమిది బంగారు పుష్పాలతో, అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చ

*భువనగిరి రూరల్ మే 28 ప్రభాతవార్త*

:శ్రీ విశ్వవాసు నామ సంవత్సరం ఉత్తరాయణం జేష్ఠ మాసము శుక్ల పక్షము గ్రీష్మఋతువు విదియ బుధవారం అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి వేకువ జామున సుప్రభాత సేవ తో ప్రారంభించి శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ఠ దర్శనం అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామివారికి వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకొని వచ్చి స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో మృగశిర నక్షత్రం పురస్కరించుకొని పద్మావతి అమ్మవారికి నవ కలుశ పంచామృత అభిషేకం నిర్వహించి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ



పుష్పాలతో, అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ చేశారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా బుధవారం సుమారు 3 వేల మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.సాయంత్రం అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించిన అనంతరం స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు నయన మనోహరంగా శ్రీవారిని దర్శించి ఆనంద పరవశులైనారు.స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు సమాచారం.




## దేశ ప్రజల కోసం ఆంగ్లేయులతో పోరాడిన వ్యక్తి వీర సవర్కర్

*భువనగిరి రూరల్ మే 28 ప్రభాతవార్త :*

వీర సవర్కర్ 142వ జయంతి సందర్భంగా స్వాతంత్ర వీర సావర్కర్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని సావర్కర్ చౌరస్తా వద్ద వీర సావర్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుర్వి శ్రీనివాస్ మాట్లాడుతూ త్యాగం,పోరాటం,దేశభక్తి కలిగినటువంటి వ్యక్తి వినాయక దామోదర వీర సావర్కర్ అని పోరాటమే ఊపిరిగా దేశ ప్రజల కోసం స్వాతంత్రం కాంక్షిస్తూ ఆంగ్లేయులతో పోరాడిన వ్యక్తి, ఎన్నో సంవత్సరాలు జైలు జీవితం గడిపారని, దేశ ప్రజలు వీర సావర్కర్ ఆశయాలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వతంత్ర వీర సవర్కర్ విగ్రహ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు సాల్వీర్ శ్రీనివాస్, పోలా శ్రీనివాస్ గుప్త, మెరుగు మధు, రత్నాపురం శ్రీశైలం, నాయకులు నర్ల నర్సింగ్ రావు,రత్నాపురం బలరాం, పాదరాజు ఉమా శంకర్ రావు,నీలం రమేష్, జనగాం నరసింహ చరి,నల్లమాస వెంకటేశ్వర్లు, పోతంశెట్టి భరత్, కేమోజు మల్లికార్జున్ సతీష్, ఉడుత భాస్కర్, రాళ్లబండి కృష్ణచారి, కొల్లోజు శ్రవణ్, కొలిచేల మోలిక, కిషన్ జీ, ఎరుపుల శివ తదితరులు పాల్గొన్నారు.

## కెహెచ్ఆర్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

*ఆత్మకూరు(ఎం), మే 28 ప్రభాతవార్త:*



మండలంలోని కోరటికల్ గ్రామానికి చెందిన జోగు లక్ష్మి అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. వారి కుటుంబాన్ని గ్రామ తాజా మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ పరామర్శించి వారి కుటుంబానికి ఆలేరు మాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి, కేహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్ రెడ్డి సహాయంతో రూ.5000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నరకుడు బిందెల సైదులు, సెక్రటరీ జనరల్ శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల కార్యదర్శి సోలిపురం రాంరెడ్డి, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, కోరటికల్ పాల ఉత్పత్తి దారుల సంఘం చైర్మన్ చుంచు మల్లయ్య, తాజా మాజీ వార్డు సభ్యులు చుంచు చంద్రయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు జోగు రామ చంద్రయ్య, సీనియర్ నాయకులు జోగు స్వామి, బొంత విఘ్నేశ్, చుంచు నర్సయ్య, కుమ్మరి కుంట్ల యాదగిరి,చుంచు రాజయ్య, చుంచు లక్ష్మయ్య, ఊదరి మల్లయ్య, దుప్పెల్లి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకింగ్ సేవలపై అవగాహన:

*ఆత్మకూరు(ఎం), మే 28 ప్రభాతవార్త:*



ప్రతి ఒక్కరూ జీవిత బీమాను చేసుకోవడం వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయని, అన్ని బ్యాంకుల్లో అతి తక్కువ ప్రీమియంకే ప్రమాద బీమా పథకాలను కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ప్రశాంత్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎంజెజెబై, పిఎంఎస్బివై రెన్యువల్ కొరకు ప్రీమియం సరిపడా మొత్తాన్ని రూ.456 రూపాయలను మీ యొక్క ఖాతాలో ఈ నెల 31వ తేదీ వరకు ఉంచగలరని, లేనిచో ఇట్టి పాలసీలు చెల్లుబాటులో ఉండవని తెలిపారు.

## కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రపంచంలో మరెక్కడా లేవు



*సూర్యాపేట టౌన్, మే 28, ప్రభాతవార్త:*

ప్రజా సంక్షేమ పాలనలో కేసీఆర్ మించినోడు మరి యొకరు లేరని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో సి.ఏం.ఆర్.ఎఫ్ చెక్కులను అందజేసి మాట్లాడారు. తెలంగాణ ప్రథమ ముఖ్య మంత్రి కేసీఆర్ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రపంచంలో మరెక్కడా లేవన్నారు. అడిగినవే కాకుండా అవసరమున్న అనేక పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత కెసిఆర్ ది అన్నారు. ఇప్పటికీ కేసీఆర్ పథకాలే తప్ప ప్రజల కు కొత్తగా ఒరిగింది ఏమి లేదు అన్నారు. మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయలేక చేతులెత్తిందన్నారు. ఎన్నికల సమయంలో 6 గ్యారంటీలు, 420 హామీలు ఏమైనవో తెలియదు అన్నారు. కళ్యాణ లక్ష్మి ్మ పథకం కింద కెసిఆర్ ఇచ్చిన లక్ష తప్ప తులం బంగారం ఊసే లేదన్నారు. ఒక్కరిద్దరికే పరిమితమైన సీఎంఆర్ఎఫ్ ను అందరికీ చేరువ చేసింది కెసిఆర్ అన్నారు. రైతు భరోసా కాదు నేడు వ్యవసాయానికే భరాసా లేకుండా పోయిందన్నారు. నారుమల్లల మారిన కల్లాలను చూసి రైతులు కన్నీళ్ల పెట్టు కుంటున్నారని తెలిపారు. ఇంత జరుగుతున్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల్లో ఎలాంటి చలనం లేదన్నారు. కాంగ్రెస్ నాయకులకు మోసపోయామని ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది అన్నారు. ఈ ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ, మాజీ జెడ్పిటిసి జిడిబిక్షం, మాజీ లింగమంతు ల స్వామి దేవాలయం చైర్మన్ మద్ది శ్రీనివాస్ యాదవ్, అనిల్ రెడ్డి తదితరులు

## బాధ్యతలు స్వీకరించిన అదనపు ఎస్పి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట*



)సూర్యాపేట జిల్లా పోలీసు అడ్మిన్ అదనపు ఎస్పి గా పనిచేస్తున్న నాగేశ్వరరావు బదిలీ అయిన సంగతి తెలిసిందే. ఆయన స్థానంలో అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి అదనపు ఎస్పి అడ్మిన్ గా బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మర్యాదపూర్వకంగా ఎస్పి నీ కలిసి పుష్ప గుచ్చం అందించారు. ఎస్పీ శుభాకాంక్షలు తెలిపి ఉత్తమమైన సేవలు అందించాలని కోరారు. బదిలీపై వెళ్తున్న అదనపు ఎస్పి నాగేశ్వరావు ను ఘనంగా సన్మానించినారు. దీర్ఘకాలం జిల్లా పోలీస్ శాఖలో సేవలు అందించినందుకు ఎస్పీ నాగేశ్వరరావు ను అభినందించారు

# లబ్ధిదారులకు జూన్ 2 న మంజూరి పత్రాలు

### రాజీవ్ యువ వికాసం లబ్దారులు యూనిట్లు స్థాపించి ఆర్థిక పురోగతి సాధించాలి

### కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*




యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కింద ఎంపికైన లబ్దిదారులకు రాష్ట్ర అవతరణ దినోత్సవమైన జూన్ 2న మంజూరీ పత్రాలు (ప్రొసీడింగ్స్) అందజేయడం జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావులతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాజీవ్ యువ వికాసం పథకంపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కేటగిరీలను కలుపుకుని రాజీవ్ యువ వికాసం పథకానికి 1623764 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎంపిక చేసిన లబ్దిదారులకు జూన్ 02 వ తేదీ నుండి మంజూరీ పత్రాలు అందజేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. జూన్ మాసంలో రూ. 50 వేలు, రూ. లక్ష లోపు సబ్సిడీ రుణ కేటగిరీలలోని సుమారు 85 వేల మంది లబ్దిదారులకు మొదటగా మంజూరీలు తెలుపడం జరుగుతుందని అన్నారు. అన్ని జిల్లాలలో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా మంజూరీ ప్రత్రాల పంపిణీకి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లకు సూచించారు. మంజూరీలు తెలుపబడిన లబ్దిదారులకు జూన్ 10 నుండి 15వ తేదీ వరకు యూనిట్ల స్థాపన, నిర్వహణ, మార్కెటింగ్, తదితర అంశాలపై శిక్షణ ఉంటుందని తెలిపారు. జూన్ 16 నుండి 20 వ తేదీ వరకు సబ్సిడీ మొత్తాలను విడుదల చేస్తారని, 21 నుండి 30 వ తేదీ వరకు యూనిట్ల గ్రౌండింగ్ జరిగేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ షెడ్యూల్ ను అనుసరిస్తూ జులై మాసంలో లక్ష నుండి రెండు లక్షల రూపాయల లోపు కేటగిరీకి చెందిన సుమారు లక్ష మంది లబ్దిదారులకు, ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ మాసాలలో రెండు లక్షల నుండి 4 లక్షల కేటగిరీకి చెందిన మరో మూడు లక్షల పైచిలుకు మంది లబ్దిదారులకు మంజూరీలు తెలుపడం జరుగుతుందని వివరించారు. మంజూరు చేసిన యూనిట్ల స్థాపన అనంతరం ప్రభుత్వం వెచ్చించే నిధులు పూర్తి స్థాయిలో సద్వినియోగం కావాలని, ఒక ప్రాంతంలో ఒకే తరహా యూనిట్లు ఎక్కువ సంఖ్యలో స్థాపించినట్లైతే లబ్దిదారుల మధ్య పోటీ విపరీతంగా నెలకొనే అవకాశం ఉన్నందున వేర్వేరు యూనిట్లు నెలకొల్పేలా చూడాలన్నారు. ఇటుకల తయారీ, సెంట్రింగ్ వంటి వాటికి ముందుకు వచ్చే వారికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, , లీడ్ బ్యాంకు మేనేజర్ బాపుజి, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ శ్రీనివాస్ నాయక్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి శంకర్, మైనారిటి సంక్షేమ శాఖ అధికారి జగదీష్ రేడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రోమోర్ లో విత్తనాలను పరిశీలించిన కలెక్టర్

*. తిరుమలగిరి మే28 ప్రభాతవార్త.*



. తిరుమలగిరిలోని మన గ్రోమోర్ సెంటర్ లో విత్తనాలను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ బుధవారం పరిశీలించారు. అన్నిరకాల పత్తి, వరి ,మరియు ఫెర్టిలైజర్ కు సంబంధించిన లైసెన్సులు, సోర్స్ సర్టిఫికేట్ లు, రిజిస్టర్ లు అన్ని తనిఖీచేశారు. పత్తి, వరి విత్తనాలు నాణ్యమైన వాటిని రైతులకు విక్రయించాలని సూచించారు. నేను వెంట మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

*..నూతనకల్..మే 28 ప్రభాతవార్త.*



. నకిలీ విత్తనాలు,ఎరువులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మండల ప్రత్యేక అధికారి బాలు నాయక్ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ దుకాణదారులను హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని మన గ్రోమోర్ కేంద్రం,రామకృష్ణ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను,పత్తి విత్తనాలను పరిశీలించారు. స్టాక్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫర్టిలైజర్ దుకాణదారులు రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని సూచించారు. రైతులు దళారుల వద్ద విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దని ప్రభుత్వ గుర్తింపు ఉన్న దుకాణాలలో మాత్రమే విత్తనాలు, ఎరువులు , పురుగుమందులను కొనుగోలు చేయాలని కోరారు. వారి వెంట ఎంపీఓ శశికళ, ఎస్సై గోపాల్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి మురళి బాబు, పంచాయతీ కార్యదర్శి శర్మ ఉన్నారు.

## పిల్లల అక్రమ రవాణా ముఠా అరెస్టు

### 13 మంది ని అదుపులోకి తీసుకున్న పోలీసులు

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట*



)పిల్లల అక్రమ రవాణా ముఠా ను సూర్యపేట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బుధవారం సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ కేసు వివరాలు వెల్లడించారు. బుధవారం ఉదయం 10 గంటలకు అక్రమ దత్తతలకు సంబంధించిన విశ్వసనీయ సమాచారం మేరకు అక్రమంగా దత్తత తీసుకున్న వారిని అరెస్టు చేసి వారి ఒప్పుకోలు ఆధారంగా నిందితులు ఏ1, ఏ2 లను అరెస్టు చేశారు. అదే విధంగా అక్రమ దత్తత గురించి చర్చించడానికి శిశువుల అక్రమ రవాణా ముఠా బృందం సూర్యాపేటకు వచ్చారని, వారు ఇప్పుడు సూర్యాపేటలోని హైటెక్ బస్ స్టాండ్లో అందుబాటులో ఉన్నారని తెలిసిన వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు నిందితులు ఏ3 నుండి ఏ13 వరకు అరెస్ట చేయడం చేశారు. వారి తల్లిదండ్రులను కూడా అరెస్టు చేయనున్నట్లు తెలిపారు. 13 మంది సభ్యులు కలిగిన పిల్లల అక్రమ రవాణా ముఠాను అరెస్టు చేశారు. సూర్యాపేట, నల్గొండ జిల్లాలకు చెందిన వివిధ గ్రామాల నుండి 07 మంది మగ శిశువులు, 03 మంది ఆడ శిశువులు, టేకుమట్ల 09 బాలురు శిశువులు, సూర్యాపేట పట్టణం 02 బాలికల శిశువులు, పెన్ పహాడ్ 01 బాలుర శిశువులు, సూర్యాపేట జిల్లా ఉప్పలపహాడ్ 02 బాలుర శిశువులు, నల్గొండ జిల్లాకు చెందిన చిన్న సూరారం 01 బాలిక శిశువు ,హైదరాబాద్ 01 బాలుర శిశువులను రక్షి ంచి పిల్లలందరినీ నల్గొండలోని బాలల సంక్షేమ కేంద్రానికి అప్పగించారు. సూర్యాపేట పట్టణంలోని యాదగిరి, ఉమారాణి అనే ఒక వ్యక్తులు గుడ్ల పంపిణీ వృత్తిని చేస్తూ పిల్లలు లేని తల్లిదండ్రుల గురించి తెలుసుకొని ఆడ, మగ శిశువులను బట్టి వారి కమీషన్ 10 వేల నుండి 2 లక్షల వరకు కలిపి మొత్తం 5 నుండి 10 లక్షల వరకు బేరం కుదుర్చుకొని అక్రమంగా దత్తత తీసుకున్న పిల్లలను వారికి అందించేవారు. పైన పేర్కొన్న గ్రామాలను సందర్శించి, ఏ3 నుండి ఏ12 ల ద్వారా మధ్యవర్వీత్వం ద్వారా శిశువులను క్రింద పేర్కొన్న తల్లిదండ్రులకు పిల్లలను అక్రమంగా దత్తత ఇచ్చేవారు. ఏ13 కారు డ్రైవరు అతనికి కూడా పై విషయాలు అన్నీ తెలుసన్నారు. తదుపరి నేరస్థులను సూర్యాపేట కోర్టు ముందు హాజరు పరుచడం జరుగుతుందన్నారు. పిల్లల అక్రమ రవాణా కేసులో నిందితుల వివరాలను ఎస్పి ప్రకటించారు. నక్క యాదగిరి , నక్క ఉమారాణి, కోరు నాగేంద్ర కుమార్, రామలక్ష్మి ్మ, పావని, విజయలక్ష్మి ్మ, సత్యమని, రాజు, శోభారాణి, ఖాన్ షాహినా, ఎండి షాహినా, శ్రీనివాస్ , సునీత పిల్లలను అక్రమ రవాణా కేసులో ఉన్నట్లు గతంలో అ నిందితులపై పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదైనట్లు పేర్కొన్నారు. పిల్లలను అక్రమంగా దత్తత తీసుకోవడం నేరమని ఎస్పి తెలిపారు. పిల్లలు లేనివారు దత్తత తీసుకోవడానికి చట్ట ప్రకారము ముందుకెళ్లాలన్నారు. పిల్లలు లేని తల్లిదండ్రులు అడాప్షన్ రిసోర్స్ అథారిటీకి దరఖాస్తులు చేసుకోవాలని ఆ తర్వాత వారు విచారణ చేసి దత్తత తీసుకోవడానికి అన్ని అవకాశాలు ఉంటే తల్లిదండ్రులు చట్ట ప్రకారము దత్తత తీసుకోవచ్చని ఎస్పి తెలిపారు. సూర్యాపేట డిఎస్పీ నేతృత్వంలో నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనపర్చిన సిసియస్ సూర్యాప్టట పోలీస్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎం.శివ కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి.రాజశేఖర్, సూర్యాపేట పెన్ పహాడ్ పోలీస్ ఇన్స్పెక్టర్ పి.హరి కృష్ణ, సూర్యాపేట రూరల్ సిసియస్ ఎస్ ఐ హరి కృష్ణ, పెన్ పహాడ్ పోలీస్ ఎస్ఐ కె. గోపి కృష్ణ, చివ్వెంల ఎస్ఐ వి.మహేష్, సూర్యాపేట రూరల్ ఎస్ఐ బాలు నాయక్, సిసియస్ సిబ్బంది లను ఎస్పి నరసింహా అభినందిచారు.

## మందకృష్ణకు పద్మశ్రీ అవార్డు రావడం మాదిగ జాతికే గర్వకారణం

*చౌటుప్పల్, మే 28 ప్రభాతవార్త*

అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా నిరంతరం ఉద్యమాలను నిర్వహిస్తున్న మంద కృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించి రాష్ట్రపతి చేతుల మీదుగా స్వీకరించడం యావత్ మాదిగ జాతికే గర్వకారణమని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ అన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డును అందుకుని తొలి సారిగా వరంగల్ గడ్డపై అడుగుపెడుతున్న సందర్భంగా ఈ నెల 31వ తేదీన అధిక సంఖ్యలో మాదిగలు వరంగల్‌కు తరలి రావాలని ఆయన కోరారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట




)ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, పారిశుధ్యం పై ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలు, ప్రత్యేక అధికారులు,అదనపు కలెక్టర్ పి. రాంబాబు తో కలసి వేబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాకు గాను ఇందిరమ్మ ఇండ్లు 12,868 గాను ఫేస్ వన్ లో 4322 మంది లబ్ధిదారులకి ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం వివిధ దశలో ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఫేస్ టూ లో 8,546 లక్ష్యానికి గాను 2017 లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని, మండల స్పెషల్ అధికారులు త్వరగా ఎంపిక చేసి నివేదిక సమర్పించాలని తెలిపారు. లబ్ధిదారుల ఇళ్లను మండల అధికారులు పరిశీలిస్తూ త్వరగా పూర్తి అయ్యేలా సహకరించాలని, స్టేజీలవారీగా ట్యాబ్ ఎంట్రీ చేయాలని ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ అయితాయని తెలిపారు . ధరల నియంత్రణ కమిటీలు ఏర్పరచుకొని ఇండ్ల సామాగ్రి, మేస్త్రి, కూలీల రేట్లు పెరగకుండా ఈ కమిటీలు పర్యవేక్షి ంచాలని కలెక్టర్ తెలిపారు. రాజీవ్ యువ వికాసంలో భాగంగా జిల్లాలో 60, 085 దరఖాస్తులకుగాను 57,985 డస్క్ లెవెల్ వెరిఫికేషన్ జరిపి బ్యాంకులకు పంపడం జరిగిందని, మిగిలిన దరఖాస్తులను అధికారులు త్వరగా పరిశీలించి బ్యాంకులకు పంపాలని కలెక్టర్ తెలిపారు. భారీ వర్షాలు కురుస్తున్నందున జిల్లా కేంద్రంలోని ప్రధాన కుడళ్ళ, నివాస ప్రాంతాల వద్ద మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని, ప్రధాన కాలువలలో మీ పూడిక మరియు చెత్తాచెదారం తొలగించి శుభ్రంగా ఉంచాలని పారిశుద్ధ్య కార్మికులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ తెలిపారు. గతంలో వర్షాల వల్ల ముప్పుకు గురైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు, అధికారులు సమన్వయంతో పనిచేసి పరిశుద్ధం పట్ల శ్రద్ధ వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ పి డి వివి అప్పారావు, పిడి హౌసింగ్ ధర్మారెడ్డి ,ఇ డి ఎస్ సి కార్పొరేషన్ శ్రీనివాస్ నాయక్, డిఎండబ్ల్యూఓ జగదీశ్వర్ రెడ్డి, యల్డియమ్ బాపూజీ ,డిపిఓ యాదయ్య అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# వానకాలం నాట్లు వేసే లోపే రైతు ఖాతాలలో రైతు భరోసా వేస్తాం

## రైతులు కొత్త పంటల ఆవిష్కరణ చేయాలి ఎరువులు, పురుగుమందులను తగ్గించి సాంప్రదాయ వ్యవసాయం వైపు మొగ్గు చూపా

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

నల్గొండ( చిట్యాల) ప్రతినిధి. ప్రభాతవార్త





..మే 28బుధవారం చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రైతు వ్యవసాయ రంగంలో అన్ని ఒడిదుడుకులను ఎదుర్కొని నిలదొక్కుకున్నప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతుకు అండగా నిలుస్తుందని ,వ్యవసాయాన్ని పండగ చేయడంలో సహకరిస్తుందని తెలిపారు. ఈ సంవత్సరం 15 రోజుల ముందే తొలకరి పలకరించిందని, ఇందుకు తగ్గట్టుగా రైతులు ఎలాంటి పంటలు వేసుకోవాలో ప్రణాళిక చేసుకోవాలని కోరారు. దేశంలోనే అత్యధిక ధాన్యాన్ని పండించిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని, ధాన్యం పండించిన రైతులకు 1150 కోట్ల రూపాయలు వారి ఖాతాలలో వేయడం జరిగిందని తెలిపారు. మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో దేశవ్యాప్తంగా రైతు రుణమాఫీ కింద 70 వేలకోట్ల రూపాయలు జమ చేస్తే,తెలంగాణలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మొదటి పంటకే 2 లక్షలలోపు ఋణాలున్న రైతుల ఖాతాలలో 28 వేల కోట్లను జమ చేసినట్లు ఆయన వెల్లడించారు. రైతు భరోసా,రైతు భీమా, ఎరువులు, విత్తనాలు సకాలంలో ఇచ్చినప్పుడే రైతు సక్రమంగా వ్యవసాయం చేయగలడన్నారు. వరి పత్తితో పాటు ,మనకు అవసరమయ్యే పంటలను పండించాలని, పంటలు బాగా పండాలంటే పురుగుమందులు, యూరియా వాడకం తగ్గించాలని, సాంప్రదాయ వ్యవసాయానికి వెళ్లాలని, వ్యవసాయాన్ని పండుగ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం రైతుకు పూర్తిగా సహకరిస్తుందని చెప్పారు.రాష్ట్రంలో అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలను సమానంగా ముందుకు తీసుకెళుతున్నామని, చౌటుప్పల్ మార్కెట్ యార్డ్ లో ఉన్న 8 గ్రామాలను చిట్యాల మార్కెట్ యార్డ్ లోకి విలీనం చేయడం, నార్కెట్పల్లి సబ్ మార్కెట్ యార్డులో మిగిలిపోయిన పనులు ,గోడౌన్ మంజూరు విషయం ఆలోచిస్తామని తెలిపారు. రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా, రైతు బీమా, విద్యుత్, ఎరువులు, విత్తనాలు వంటివి సకాలంలో రైతుకు అందజేసినప్పుడు రైతు సరైన విధంగా పంటలు పండించగలుగుతాడని తెలిపారు. దేశంలోనే అత్యధికంగా వరి పండించిన రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఘనత సాధించిందని అన్నారు. రోహిణి కార్తిలోనే వర్షాలు వచ్చినందున రైతులు ముందే నాట్లు వేసుకునేందుకు సిద్ధం కావాలని, వారం, పది రోజుల్లో రైతు భరోసా వస్తుందని ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. మార్కెట్ కమిటీలకు ప్రత్యేక స్థానం ఉందని, మార్కెట్లకు ఉన్న పేరు ప్రతిష్టాలను కాప ా డా ల్సి న బాధ్యత కొత్త



వ ూ ె్క ట్ కమిటీల పై ఉందని చెప్పారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ముందుకు వెళుతున్నదని, బడుగు, బలహీన వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో యోగాపై అవగాహన కై రూపొందించిన గోడ పత్రికను మంత్రి ఆశ వర్కర్లతో కలిసి ఆవిష్కరించారు. చిట్యాల నూతన వ్యవ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నర్రా వినోద ,వైస్ చైర్మన్ గా ఐత రాజు యాదయ్య తోపాటు ,మరో పదహారు మంది సభ్యులుగా జిల్లా మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు ఛాయాదేవి ప్రమాణ స్వీకారం చేయించారు . నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా, వైస్ చైర్మన్ గా సభ్యులుగా ప్రమాణం స్వీకారం చేసిన వారికి మంత్రి,ఎంపీ, ఎమ్మెల్యేలు శుభాకాంక్షలు తెలియజేశారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి ,వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు ఛాయాదేవి, పిఏసిఎస్ చైర్మన్ మల్లేష్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ చిన్న వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు .

# ధాన్యం వేగంగా తరలించాలి

తిరుమలగిరి మే 28 ప్రభాతవార్త.



ప్రభుత్వం నిర్దేశించిన నియమాల ప్రకారమే లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం తిరుమలగిరి మండలం కోక్యతండా లో ఇందిరమ్మ ఇండ్లను, ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను 600 చదరపు అడుగులలో మాత్రమే నిర్మించుకుంటేనే 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయంకు అర్హులు అవుతారని తెలిపారు. ఇస్లావత్ యాకమ్మ, ఇస్లావత్ జగన్ లు నిర్మిస్తున్న ఇండ్లను పరిశీలించి పలు సూచనలు చేశారు.ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కోక్యాతండా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి ఇప్పటివరకు ఎన్ని లోడ్లు వెళ్లినాయి, ఇంకా ఎన్ని లారీలు అవసరం ఉంటాయని కేంద్రం నిర్వాహకులను అడిగి ప్రతి రోజు 3 లారీల లోడ్లు పంపుతున్నామని ఇప్పటి వరకు 34 లోడ్ల ధాన్యాన్ని మొత్తం 11,064 క్వింటాల ధాన్యం మిల్లులకి తరలించామని తెలిపారు.ఈరోజు నుండి అదనంగా 3 లారీలను పంపిస్తామని ప్రతి రోజు 6 లారీలు ధాన్యం లోడ్ చేసి మిల్లులకు తరలించాలని కలెక్టర్ నిర్వహకులకి ఆదేశించారు.తదుపరి తిరుమలగిరి మార్కెట్ యార్డ్ పరిశీలించి ఎక్కువ మంది హమాలీలను ఏర్పాటు చేసుకొని త్వరగా ధాన్యం దిగుమతి చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఆర్డీవో వేణుమాధవ్,సివిల్ సప్లై డి యం ప్రసాద్, ఎంపిడిఓ ప్రసాద్, ఉప తహసిల్దార్ జాన్ మహమ్మద్, ఏపీఎం మధు, వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు, ఇంచార్జి పంచాయతీ కార్యదర్శి కిరణ్, సెంటర్ ఇంచార్జి సురేందర్,అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

చౌటుప్పల్, మే 28 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలను మండల టిడిపి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మున్సిపల్ అద్యక్షులు సుంకరి జంగయ్యగౌడ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. జన్మదిన కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఆయన తెలుగు ప్రజలకు, రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. పార్టీని స్థాపించిన 9 నెలల కాలంలోనే అధికారంలోకి వచ్చి తెలుగు ప్రజలకు సేవలందించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కిందన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం, సీనియర్ నాయకులు నల్ల పర్వతాలు యాదవ్, మారగోని అశోక్, సిలివేరు రాజు, ముత్యాల పాపిరెడ్డి, తడక కోటేశ్వర్, గోగినేని కృష్ణతేజ, నూనె వెంకటేశం, బోదుల గణేష్, సింగిరెడ్డి సురేందర్‌రెడ్డి, గోసుకొండ వెంకటేశం, చెరుకు అశోక్, తోర్పునూరి శ్రీను, కంచర్ల మారయ్య, నూనె వెంకటేశం యాదవ్, పాశం రఘుపతి, ఉపేంద్రచారి, జాజుల శ్రీనివాస్, మారగోని అంజయ్య, మంగి మమేష్, ఎం.శ్రీనివాస్, మనోజ్, సాయికిరణ్ తదితరులున్నారు. అదే విధంగా టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలను బుధవారం దండుమల్కాపురంలో మాజీ 6వ వార్డు సభ్యులు దేప శ్యామ్‌సుందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. తెలుగు ప్రజల విశిష్టంతను ప్రపంచానికి చాటి చెప్పిన ఎన్టీఆర్‌కు భారత రత్న అవార్డు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పబ్బు శ్రీనివాస్‌గౌడ్, సిలివేరు భిక్షపతి, రాచర్ల భద్రయ్య, అప్పిసు లింగస్వామి, చందుపట్ల సాయి నేత తదితరులున్నారు.

# తెలుగు ప్రజల ఆత్మగౌరవం ఎన్టీఆర్

*హుజూర్‌నగర్ టౌన్,మే28,ప్రభాతవార్త:*
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగు ప్రజలు ఆరాధ్య దైవంగా కొలిచిన మహానీయుడు దివంగత నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మండవ వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. బుధవారం స్వర్గీయ నందమూరి తారక రామారావు 102 జయంతి వేడుకలను హుజూర్ నగర్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని టౌన్‌హాల్ నందు ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి,కోదాడ రోడ్డులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సినీ నటుడుగా రాణించడంతోపాటు తెలుగువారి ఆత్మగౌరవం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి రాజకీయ రంగంలోనూ నెంబర్‌వన్ గా నిలిచి యుగపురుషుడు ఎన్టీ ఆర్‌అన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేదవర్గాలకు రెండురూపాయలకే కిలోబియ్యం, మహిళల కు ఆస్తిలో సమాన హక్కుచట్టాన్ని తీసుకు రావడముతో పాటు మండల వ్యవస్థను ఏర్పాటు, జనతా వస్త్రాలు ఉచితంగా ఇచ్చి



ప్రజారంజకమైన పాలన అందించి న ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్న మహోన్నత వ్యక్తి అన్నారు.ఎన్టీఆర్ ఆశయసాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో ను అంచలంచలుగా తెలుగుదేశం పార్టీ బలోపేతం అవుతుందని ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ కన్వీనర్ కొమ్మగాని వెంకటేశ్వర్లు గౌడ్ , టీఎన్టీయూసీ రాష్ట్రప్రధాన కార్యదర్శి శీతల రోశపతి, గరిడేపల్లి మండల పార్టీ అధ్యక్షు ప్రధాన కార్యదర్శులు కీసరి నాగయ్య ముదిరాజ్,పోలగాని సురేష్‌గౌడ్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్కె మస్తాన్, టిడిపి పట్టణ నాయకు లు తమ్మిశెట్టి రాములు, పార్టీ సీనియర్ నాయకులు వల్లపు దాసు కోటయ్య గౌడ్, మైనార్టీ సెల్ నాయకులు ఎస్కె నాగులు మీర, తెలుగు యువత నాయకు లు పసుపులేటి సైదులు, టిఎన్టి యు సి నాయకులు గుండెబోయిన వెంకన్న, గూడెపు రాములు, రౌతు కొండల్, మహిళ నాయకురాళ్ల సామ్రాజ్యం అంజమ్మ,లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## సెక్యులర్,శాస్త్రీయ విధానం తో దేశ పాలన సాగాలి



*హుజూర్‌నగర్ టౌన్,మే28,ప్రభాతవార్త :*
సెక్యులర్,శాస్త్రీయ భావజాల విధానాల తో భారతదేశాన్ని నేడు ముందుకు నడిపించాల్సిన అవసరం ఎంతో ఉందని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సిపిఐ రాష్ట్ర కౌన్సి ల్ సభ్యులు యల్లావుల రాములు అన్నారు. బుధవారం సిపిఐ పార్టీ పట్టణ మహాసభ నాయకులు మామిడి వెంకయ్య, సుందరి పద్మ, జక్కుల రమేష్ ల అధ్యక్ష తన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని అన్ని వర్గాల ప్రజల కు న్యాయం చేసేలా సిపిఐ పార్టీ పోరాట ఉద్యమాలు చేస్తుంద న్నారు. 1947 కు ముందు దేశ స్వాతంత్రోద్యమం,నాటి నిజాంపాలన లో జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం లో సిపిఐ క్రియాశీలక పాత్ర పోషిం చిందన్నారు. నికార్సైన శాస్త్రీయ విధానాలతో దేశభక్తిని నాటి నుంచి నేటి వరకు కమ్యూనిస్టు లు కలిగి ఉన్న విషయం దేశ ప్రజలందరికీ తెలుసన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ సీనియర్ నాయకులు మామిడి వెంకటేశ్వర్లు, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు పుస్తెల నారాయణరెడ్డి, ధూళిపాల ధనుంజయ నాయుడు, పోకల వెంకటేశ్వర్లు, దేవరం మల్లేశ్వరి, మండవ వెంకటేశ్వర్లు, జడ శ్రీనివాస్, కొప్పోజు సూర్యనారాయణ, సోమగాని కృష్ణ, మామిడి నరసయ్య, జడ వెంకన్న, ఇందిరాల వెంకటేశ్వర్లు, చక్రాల స్టాలిన్, చెన్నగాని సైదులు, పొనుగుపాటి వాసుదేవరావు, తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి ,కృష్ణ జలాల దోపిడీని అడ్డుకోలేని బిజెపి, కాంగ్రెస్ ఎంపీలు : బిఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి

*హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త :*
కృష్ణ గోదావరి నది జలాల్లో తెలంగా ణ రాష్ట్రానికి న్యాయ బద్ధంగా రావల సిన నీటిని రాబట్ట డంలో తెలంగాణ కాంగ్రెస్, బిజెపి పార్టీల ఎంపీలు పూర్తి గా వైఫల్యం చెందారని బి ఆర్ఎస్ పార్టీ హుజూర్ నగర్ నియోజక వర్గ సమన్వయ కర్త ఒంటెద్దు నరసింహా రెడ్డి అన్నారు. బుధ వారంఇక్కడ విలేకరుల సమావేశంలో మాట్లాడు తూ కాంగ్రెస్, బీజేపీ పార్టీల తెలంగా ణ నేతలు ఢిల్లీలో నాయ కుల చేతుల్లో కీలుబొమ్మలని ఎద్దేవా చేశారు.తెలంగాణలో కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తర్వాత ప్రతి నిర్ణయం, కొత్త పథ కం అమలుకు ఢిల్లీ నుంచే ఆదేశాలు రావాల న్నారు. సీఎం రేవంత్ రెడ్డికి ఢిల్లీ కాంగ్రెస్ పార్టీ పెద్దలు అపాయింట్మెంట్ ఇవ్వక పోవడం చూసి ఆ పార్టీ నేతలే నవ్వుకుం టున్నారన్నారు. సీఎం రేవంత్ 44 సార్లు ఢిల్లీ చుట్టూ ఇప్పటి వరకు చక్కర్లు కొట్టడం చూస్తే ఆయన పరిస్థితి ఏంటో అర్థం చేసుకో వచ్చున్నారు. ఇతర పార్టీ నేతలకు ఉన్న గౌరవం సీఎం రేవంత్ కు ఢిల్లీలో లేకపోవడంప్రజలు గమ నిస్తున్నారన్నారు. సీఎం




రేవంత్ రెడ్డి పేరు ఇటీవల న్యూస్ హెరాల్డ్ మనీ లాండరింగ్ చార్జి షీట్లో ఉండటంతో ఆ కేసు నుంచి ఎలా తప్పించుకోవాలో తెలి యక ఢిల్లీలోని బిజెపి పెద్దల తో మంతనాలు సాగిస్తు న్నట్లు వార్తలు వినపడుతున్నాయన్నారు. రేవంత్ రెడ్డి అతని తమ్ముడు ఇద్దరు చేస్తున్న సెటి ల్మెం ట్ వ్యవహారం అధి ష్టానానికి తెలిసి హెచ్చ రించినా తీరు మార్చుకో క పోవడంతో ఆయన్ని పక్కన పెడతారని కాంగ్రెస్ వర్గీయుల చర్చించు కుంటున్నారన్నారు. సంవత్స రంన్నర పాటు సాగిన రేవంత్ పాలనలో ఇంతవర కు ఆరు గురు మంత్రులను కూడా నియమిం చు కోలేక పోవడం ఆయన సమర్థత ను తెలియజేస్తుంద న్నారు. రాష్ట్రంలో విద్య, హోమ్ శాఖల కు పూర్తిస్థాయిలో మంత్రులను వెంటనే ఏర్పాటు చేయాలన్నా రు. మాజీ సీఎం కెసిఆర్ చెప్పి న విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రె స్ పాలన ఢిల్లీ నేతల కనుసైగల్లో నడుస్తూ ఉందన్నారు. తెలంగాణ ఎంపీలు మంత్రులు పేరుకు తెలంగాణ బిడ్డలే కానీ ఢిల్లీకి గులాం గిరి చేయడం వారికే చెల్లిందన్నారు. మంత్రి ఉత్తమ కుమార్‌రెడ్డి కి సాగునీటి ప్రాజెక్టులపైకనీస అవగాహన లేకుండా మాట్లాడు తున్నారని విమర్శించారు. వర్షాల వల్ల ఐకెపి సెంటర్లలో వడ్లు తడిచి మొల కలు వ స్తుంటే మంత్రులు వెళ్లి పరా మర్శించి రైతుకు న్యాయం చేయడంలో విఫలమయ్యారని ఆరో పించారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ కే యల్ యన్, రెడ్డి, కొప్పుల సైదిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, పాలకీడు మండల అధ్యక్షులు అంజి రెడ్డి, జగన్ నాయక్, నగేష్ రాథోడ్, ముల్కల పల్లి రాంబాబు, చంద్ర మోళి, సుందరయ్య. తదితరులు పాల్గొన్నారు.

## నర్సిరెడ్డి మృతి పట్ల సంతాపం

*నార్కెట్పల్లి ప్రభాతవార్త మే 28*
నెమ్మాని గ్రామం మాజీ సర్పంచ్ గంటల నర్సి రెడ్డి ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందారు.



బుధవారం ఎం.పి. చామల కిరణ్ కుమార్ రెడ్డి , ఎమ్మెల్యే వేముల వీరేశం నర్సి రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి,వారికి మనోధైర్యాన్ని కలిగించారు. నర్సి రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్యుల, సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలి



*హుజూర్‌నగర్ టౌన్, మే 28, ప్రభాతవార్త:*
హుజుర్‌నగర్ పట్టణంలోని వందపడకల ఏరియా హాస్పిటల్ లో ఖాళీ గా ఉన్న డాక్టర్స్, వైద్య సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోయిళ్ళ నవీన్, పట్టణ కార్యదర్శి మీసాల వీరబాబు అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణం లో ఉన్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించి సమస్యలు పరిశీలించడం తో పాటు రోగులను, వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వందపడకల ఏరియా ఆసుపత్రిలో చాలా డాక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, 120 మందికి పైగా ఉండాల్సిన సిబ్బంది స్థానంలో 47 మంది మాత్రమే పనిచేస్తున్నారని దీనివల్ల అన్ని రకాల వైద్య సేవలు పేదలకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఆసుపత్రిలో రక్తపరీక్ష లు నిర్వహించడంలో ఎక్కువ సమయం సమస్య ను సరైన సిబ్బందిని నియమించి పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు అన్ని రకాల వైద్యులు అందుబాటు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.వర్షాకాలం లో వచ్చే సీజనల్ వ్యాధులకు అవసరమైన చికిత్సకోసం మందులు, ఇతర పరికరాలు సిద్ధంగా ఉంచాలని కోరారు. ఈ సంద ర్భంగా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సూపరిండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఆర్ ఎం ఓ డాక్టర్ రవికుమా ర్ లకు వినతి పత్రం అందించారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ కమి టీ అధ్యక్షుడు ఇందిరాల నరేష్, ఉపాధ్యక్షులు రామల అనీల్, సహాయ కార్యదర్శి గొబ్బి అబ్రహం, నాయకులు పల్లపాటి నరసింహారావు, తాటికొండ కిషోర్, నక్కినబోయిన శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో 1354 రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు

*నేరేడుచర్ల,మే 28, ప్రభాతవార్త:*
రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం కోసం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రాజీవ్ యువవికాస పథకానికి 1354 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారు, ప్రభుత్వం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంజూరు పత్రాలు ఇవ్వాలని నిర్ణయించగా అధికారులు లబ్ధిదారుల ఎంపికలు నిమగ్నమైనారు, మండలంలో 19 గ్రామపంచాయతీలలో ఎస్ సి కేటగిరిలో 521, ఎస్ టి 94, మైనార్టీ 40, క్రిస్టియన్ మైనారిటీ 4, బీసీ 657, ఈ బీసీ 38 మంది దరఖాస్తు చేసుకున్నారు, దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల సివిల్ నివేదిక కోసం ఎస్‌బిఐ దిర్శించర్ల, యూనియన్ బ్యాంక్ నేరేడుచర్ల, తెలంగాణ రాష్ట్రగ్రామీణ బ్యాంక్ నేరేడుచర్ల, కెనరా బ్యాంక్ చిల్లేపల్లి శాఖలకు పంపగా సివిల్ నివేదికలో సక్రమంగా ఉన్న దరఖాసుదారుల వివరాలను మండల పరిషత్ కార్యాలయానికి ఆయా బ్యాంక్ అధికారులు పంపగా, వీటిని ఆధారంగా చేసుకుని లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను సంబంధిత అధికారులు వేగవంతం చేశారు, ఆయా కేటగిరీలో కేటాయించిన రిజర్వేషన్ల లబ్ధిదారులు లేకపోవడంతో అవి రద్దయే అవకాశం ఉండడంతో అర్హత కలిగిన ఇతర ప్రాంతలబ్ధిదారులు నిరాశకు గురవుతున్నారు.

## నాసిరకం విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

*ప్రభాతవార్త :పాలకీడు మే 28:*
రైతులకు నాణ్య మైన విత్తనాలనే అమ్మాలని, నాసిరకం విత్త నాలను అంటగట్టి మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మండల ప్రత్యేక అధికారి శంకర్ అన్నారు. పాలకీడు లోని పలు ఫర్టిలైజర్ షాపులను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విత్తన స్టాక్ రిజిస్టర్లు, రసీదులు, ఇన్వాయిస్లను పరిశీ లించారు. రైతులు ఆధీకృత లైసెన్స్ డీలర్ల నుండి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాల న్నారు. తప్పనిసరిగా రసీదు తీసుకొని పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలని, కొనుగోలు సమయంలో లాట్ నెంబర్లు, విత్తన ప్యాకెట్ లేబుళ్లను చూసుకో వాలని రైతులకు సూచించారు. బీటీ3 పత్తి విత్తనాలకు ప్రభుత్వ అనుమతి లేదని, ఆ విత్త నాలను విక్రయించినా, సాగు చేసినా చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎవరైనా అలాంటి విత్తనాలు అమ్మితే తమకు సమాచారం అందించాలన్నారు. డీలర్లు అందరూ కూడా ఎరువుల విక్రయాలు ఈపాస్ ద్వారా మాత్రమే కొనసాగించాలని సూచించారు.

## తల్లాడ ఎస్సైగా ఎన్. వెంకట కృష్ణ బాధ్యతలు స్వీకరణ

తల్లాడ, మే 28, ప్రభాతవార్త




తల్లాడ ఎస్సైగా ఎన్. వెంకట కృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నిన్నటి వరకు ఎస్సైగా పనిచేసిన బి. కొండలరావు ఖమ్మం త్రి టౌన్‌కు బదిలీ అయిన విషయం తెలిసిందే. బుధవారం ఎస్సై కొండలరావు నుండి నూతన ఎస్సై వెంకట కృష్ణ బాధ్యతలు స్వీకరించారు. రాజకీయంగా చైతన్యవంతమైన తల్లాడ మండలంలో శాంతి భద్రతల పర్యవేక్షణపై ఎస్సై కొండలరావును వివరాలు అడిగినట్లు తెలిసింది. తల్లాడ మండలంలో ఇటీవల కాలంలో గంజాయి సేవించే వారి సంఖ్య ఉధృతంగా పెరడటంతో పాటు తల్లాడలోని నాలుగైదు ప్రదేశాల వద్ద గంజాయి సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా యువత నేరుగా గంజాయి సేవించకుండా సిగరెట్ల ద్వారా గంజాయి సేవిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రధానంగా యువత గంజాయికి అలవాటు పడి, కుటుంబాలకు దూరమౌతోండగా, మరి కొందరు అప్పుల పాలై కుటుంబాలకు దూరమౌతోన్న నేపథ్యంలో నూతన ఎస్సై గంజాయి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఇదిలా ఉండగా అధికార పార్టీలో ఏ గ్రామంలో చూసినా మూడు గ్రూప్‌లు ఉండగా, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై వారిపై ఏ విధంగా వ్యవహరిస్తారో వేచి చూడాల్సి ఉంది. మండలంలో ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్, సిపిఎం, బిజేపి పార్టీలున్నాయి.

## మంగాపురంలో మా ఇంటి మణిదీపం



తల్లాడ, మే 28, ప్రభాతవార్త

మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా మంగాపురం గ్రామంలో ఆడబిడ్డ జన్మించిన కుటుంబాన్ని తల్లిదండ్రులకు మండల ప్రత్యేకాధికారి శివ ప్రసాద్ ఆధ్వర్యంలో సిబ్బంది సన్మానించారు. ఈ సందర్భంగా స్పెషలాఫీసర్, ఎంపిడిఓ సురేష్ బాబు మాట్లాడుతూ ఆడ పిల్లలు చదివించాలని, తద్వారా ఎదిగి కుటుంబానికి ఆసరాగా నిలుస్తారని, ప్రతి ఒక్కరు ఆడ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ నవ్యశ్రీ, సెక్టార్ సూపర్‌వైజర్ సత్యవతి, రత్నకుమారి, కుమారి, రోజా, వసంత, ప్రమీల, అనూష, పరశురాం, జయమ్మ తదితరులు ఆశీర్వదించారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



తల్లాడ, మే 28, ప్రభాతవార్త

దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు జయంతి సందర్భంగా స్థానిక టిడిపి స్థూపం వద్ద టిడిపి జెండాను అవిష్కరించిన అనంతరం టిడిపి సీనియర్ నాయకులు నాసగోని సురేష్‌బాబు కేక్ కట్ చేశారు. పార్టీ జెండాను సరికొండ శ్రీనివాసరాజు ఆవిష్కరించగా ఈ సందర్భంగా నాయకులు నాసగోని సురేష్‌బాబు, శ్రీనివాసరాజు, రావూరి రవి ప్రసాద్, కొమ్మినేని రాము మాట్లాడుతూ తెలుగు జాతి ఖ్యాతి కోసం రామారావు చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారి కొత్తగుండ్ల వెంకటేశ్వరరావు, నున్నా శ్రీనివాసరావు, కొమ్మినేని నరసింహారావు, పెరిక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## న్యూలిటిల్ ఫ్లవర్‌లో ఎన్‌సిసి సైనిక శిక్షణ



వైరా,మే28,ప్రభాతవార్త:

వైరాలోని న్యూలిటిల్ ఫ్లవర్ సీనియర్ సెకండరీ స్కూల్ నందు ఈ నెల21 నుండి 30 వరకు జరుగుతున్న ఎన్‌సిసి శిక్షణ శిబిరంలో భాగంగా ఎన్‌సిఇస కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎస్.కె.భద్ర, ఏవో కల్నల్ నవీన్‌యాదవ్ ఆధ్వర్యంలో జరుగుతున్న శిక్షణలో భాగంగా 8వ రోజున యుద్ధ సమయంలో శత్రువులపై ఎలా దాడి చేయాలి. ఎలాంటి సిగ్నల్స్ ద్వారా శుత్రువులను ఎలా మట్టుపెట్టాలి వంటి విషయాలని నేర్పిసూనత ఏఏ సమయాల్లో ఏ రకమైన ఆయుధ సామాగ్రిని ఉపయోగించాలని, ఎన్‌సిసి కాడెట్స్‌కు శిక్షణ ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా వైరాలోని వైష్ణవి పాల ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించడం జరిగింది. స్వచ్ఛభారత్‌లో భాగంగా న్యూలిటిల్ ఫ్లవర్ క్యాంపస్ నుండి బస్టాండ్ వరకు ర్యాలీగా వెళుతూ క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం, యోగా తరగతులు నిర్వహించారు. అంతేకాకుండా ప్రతిరోజు రెండు గంటలు బుద్ధివికాస కార్యక్రమాలు జరుగుతాయని అందులో దేశ రక్షణ విధానాలు భారత చరిత్ర ఎన్‌సిఇస స్థాపన లక్ష్యాలు, సాంఘిక జీవన విధానం, స్వచ్ఛభారత్ వంటి ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన పెంపొందించడం జరుగుతుందని వివరించి కాడెట్‌లలో స్ఫూర్తిని నింపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పి.భూమేష్‌రావు, డైరెక్టర్ కుర్రా సుమన్, ఏఎన్‌వో థర్డ్ ఆఫీసర్ సిహెచ్.అపురూపాదేవి పాల్గొన్నారు.

## వైరాలో ఘనంగా ఎన్‌టిఆర్ జయంతి



వైరా,మే28,ప్రభాతవార్త:

పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం వ్యవస్థాపకులు అధ్యక్షుడు నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు, మాజీ వైరా నియోజకవర్గ ఇంచార్జి చెరుకూరి చలపతిరావు, సురేందర్ ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. మందలపూడి మధుసూదన్‌రావు, కాంతారావు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ప్రారంభించారు. ర్యాలీగావెళ్లి ఎన్‌టిఆర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎన్‌టిఆర్ తెలుగు ఆత్మగౌరవం పట్ల తెలుగుజాతి ప్రపంచ కుటుంబంలో సృష్టించిన మహానీయుడు, తెలుగుదేశం పార్టీ ఎన్నటికి నిలిచి ఉండేవిధంగా చేశారన్నారు.

## గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొల్పడమే ప్రజా భరోసా ఉద్దేశ్యం

చింతలపాలెం ( ప్రభాత వార్త) మే 28



:గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొల్పడమే ప్రజా భరోసా ముఖ్య ఉద్దేశమని కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి అన్నారు. చింతలపాలెం మండలం పిక్లా నాయక్ తండాలో బుధవారం ప్రజా భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐ రజిత రెడ్డి మాట్లాడుతూ పౌరులు చట్టానికి లోబడి నడుచుకోవాలని, క్షణికావేశంలో నేరాలకు పాల్పడి, జీవితాన్ని నాశనం చేసుకోవద్దని అన్నారు. చట్టాలపై ప్రతి ఒక్కరికి పోలీస్ ప్రజా భరోసా ద్వారా అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. యువత సరైన మార్గంలో నడవాలని సూచించారు. ప్రజలు అసాంఘిక కార్యక్రమాలకు సంబంధించి ఎటువంటి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతలపాలెం ఎస్సై ఎన్ సందీప్ రెడ్డి, మేళ్లచెరువు ఎస్సై పరమేష్, చింతలపాలెం ట్రైని ఎస్ అజయ్ కుమార్, పోలీసులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



నార్కెట్పల్లి ప్రభాతవార్త మే 28

పేదవారి పెన్నిధి ముఖ్యమంత్రి సహాయ నిధి అని మాజీ సర్పంచ్ నేతగాని కృష్ణయ్య అన్నారు. బుధవారం మండలంలోని చెరువుగట్టు గ్రామానికి చెందిన దండలింగారెడ్డికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 38 2000 రూపాయల చెక్కును అందజేసి ఆయన మాట్లాడారు. మన జిల్లా నాయకులైన కోమటిరెడ్డి సోదరులు మరియు స్థానిక శాసనసభ్యులు వేముల వీరేంద్ర సహకారంతో అనారోగ్యానికి చికిత్స పొందడానికి మంజూరైన చెక్కును అందజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు వారాల రమేష్, పిఎసిఎస్ డైరెక్టర్ గడుసు శశిధర్ రెడ్డి,దేవస్థానం మాజీ ధర్మకర్త రేగట్ట నరసింహారెడ్డి, యువజన నాయకుడు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నార్కెట్పల్లి ప్రభాతవార్త మే 28

మండలంలోని బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన రుద్రవరం కృష్ణయ్య గుండెపోటుతో చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మృతి చెందారు విషయం తెలుసుకున్న నార్కెట్పల్లి కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య బుధవారం ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన మృతి పట్ల సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ముందు ముందు ఎటువంటి అవసరం ఉన్న తమ అండగా ఉంటామని భరోసా కల్పించారు. నివాళులర్పించిన వారిలో గ్రామ నాయకులు స్థానిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ అయిన ఎస్సై, కానిస్టేబుల్‌కు సన్మానం



తల్లాడ, మే 28, ప్రభాతవార్త

బదిలీ అయిన తల్లాడ ఎస్సై కొండలరావు, కానిస్టేబుల్ బాలాజీకు బిజేపి నాయకులు ఆపతి వెంకట రామారావు, గాదె కృష్ణారావులు సన్మానించారు. ఈ సందర్భంగా శాంతి భద్రతల విషయంలో పోలీస్‌లు చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెరిక కిరణ్, షేక్ జమాల్, దగ్గుల వెంకటరెడ్డి, సిబ్బంది కృష్ణ, నాగబాబు పాల్గొన్నారు.

## వైరా మున్సిపాలిటీలో డ్రైనేజీల్లో సీల్ట్ తొలగింపు

వైరా,మే28,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 12,13 వార్డుల్లో డ్రైనేజీ సమస్యలపై మున్సిపాల్ కమీషనర్ చింతా వేణు ప్రత్యేక దృష్టి సారించి డ్రైనేజీలు ఉన్న సీల్ట్ తొలగించడం ప్రారంభించారు. అదేవిధంగా డ్రైన్‌లు ఆక్రమించుకున్న వాటిని కూడా తొలగించారు. ఈ సందర్భంగా కమీషనర్ చింతా వేణు మాట్లాడుతూ డ్రైన్‌లను ఎవరు ఆక్రమించవద్దని ఆక్రమించడం వలన నీరు పోకుండా నిల్వ ఉండటంతో డ్రైనేజీలు పొంగి రోడ్లపైకి ఎక్కడం జరుగుతుందని ప్రజలు దీనికి సహకరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు.